Registered No. 1118

ఆంధ్రపత్రిక

విడిచ 4 అణా.

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 12-11-41 బుధవారము MADRAS, WEDNESDAY NOVEMBER 12 1941 ★ No. 220

315136

ప్రకటన

నా తండ్రిగారైన శ్రీ తుమ్మలపల్లి కృష్ణమూర్తిగారు పది సంవత్సరముల నుమారునుంచి నాయెడల గల కారుణ్యముతో నుమారు స్థాలయొక్కయు నామిత్రుల యొక్కయు మద్దతుమీద మాకుటుంబాస్తులు అనేక బాపతులుగా కమ్మిపరచి నాకపారమగు నష్టము కలుగజేయుటకు ప్రయత్నించుచున్నారు. మా జాయింటు కుటుంబాస్తి యావత్తూ తమ స్వార్జిత మయ్యక్రమముగా నెల్లడిచేయుచున్నారు. మా తండ్రిగారి స్వార్జిత మేమిన్నిలేదు. ఆయనగారు ద్వితీయ వివాహం చేసుకొన్నది లగాయతు నాపగం వాటా నాపు పంచి యివ్వవలసినదిగా ననేకవిధముల తగాయిదా చేయుచున్నను, కాలం జరుపుతూ యితవలకు తెరపిచాయక చాలా బాధపెట్టుచున్నారు. నేనును, నా తండ్రిగారును ది 30-9 1939 సం॥రం తేదీనుంచిన్నీ వ్యష్టియైనాము. నా సగంవంతు వాటా పంపకం నిమిత్తం నేను దావా చేయుచున్నాను. గనుక మా కుటుంబమునకు రావలసిన బాకీలలో నా సగంవంతు నాపు యిచ్చి మీమీ ఆప్పపత్రముల పైన వసూళ్లుచేసి పెట్లవలసినదనిన్ని, నా సగంవంతుకు రావలసిన సొమ్ములు నా తండ్రిగారికి యివ్వవద్దనిన్ని, అటుల జరిగించిన యెడల సదరు బాకీదార్లు పగైరాలు నష్టపోవుదురనిన్ని, అవసరమగు చర్యలు జరుపబడు ననిన్ని యిదుమూలముగా హెచ్చరించడమైనది.

రేలంగి, 8-11-41. } తుమ్మలపల్లి మంగరాజు, బ్యాంకరు & ల్యాండులార్డు

మా తల్లిగారైన తుమ్మలపల్లి కృష్ణమూర్తిగారిభార్య సీతామహాలక్ష్మమ్మగారి పేర నున్న యావత్తు స్థిరాస్తిలోను ఈ మూడుపంతులువాటాస్థిరాస్తిన్ని, ఆమెగారికి రావలసినప్రోనోట్లు, తనఖాపత్రములు, డిక్రీలు కాతాలు బాకీలన్ను, మాతండ్రిగారి మేనేజిమెంటులో ఆమెగారికి రావలసిన సొమ్ములన్నవగైరా యావత్తు చరాస్తిన్ని నాకు చెందచేయుటకున్ను, మొదలగు పరతులతో 12-11-1939 సం॥రం తేదీని ఆమెగారు నా పేర నొక అగ్రిమెంటు వ్రాయించి యిచ్చి నాచే కౌంటరు అగ్రిమెంటు వ్రాయించుకున్నారు. సదరు యావదాస్తులు (స్థిరాస్తిలో మాతల్లిగారి నాల్గవవంతు ఆస్తిసహా) అగ్రిమెంటు కౌలమందే ఆమెగారివల్ల నాకు స్వాధీనము కాబడినవి. సదరు అగ్రిమెంటు ననుసరించి నేను ఆమెగారును పారీఖత్తులు వ్రాసుకునే ప్రయత్నములో నుండగా అదంతా పూర్తికాకుండా చేయు దురుద్దేశ్యముతో నాతండ్రిగారు నేను గ్రామంలో లేనిసమయములో ది 22-9-41 సం॥రం తేదీని ఆమెను రేలంగినుంచి తణుకు తీసుకొనివెళ్లి ఆమె పేరుతో సదరాస్తిని గురించి పేచీసంగతులతో నొక రిజిష్టరనోటీసు నాకు యిప్పించియున్నారు. సదరాస్తిని ఆమెచేత అన్యాక్రాంతములు చేయించుటవగయిరా గుప్పయత్నములలో నా తండ్రిగారు యున్నట్లు నాకు తెలియవచ్చినది. సదరాస్తులు అన్యాక్రాంతములు చేయుటవలన నా తల్లిగారికి యెట్టి హక్కులున్ను లేవు. ఆమెగారి పేరుతో నున్న బాకీలు యావత్తున్ను ఆమె సదరు అగ్రిమెంటు వల్ల నాకు ట్రాన్సఫరు చేసినారు గనుక యవి యన్నియు నాకే రావలసి యున్నవి. కాబట్టి ఆమెగారి వల్ల అన్యాక్రాంతములు పొందేవారున్ను, ఆమెకు బాకీలు వసూలు యిచ్చేవారున్ను సదరాస్తిని గురించి ఆమెగారితో యెట్టి వ్యవహారములు గాని జరిగించే వారున్ను నష్టపోవుదురని యిందు మూలముగా హెచ్చరించుచున్నాను.

రేలంగి, 8-11-41. } తుమ్మలపల్లి మంగరాజు, బ్యాంకరు & ల్యాండులార్డు.

మా కంపెనీతరఫున, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరుజిల్లాలకు, సైజాముదాజ్యమునకు, సోల్ ఆర్గనైజింగు ఏజెంట్లుగా "The Allied - Industries Marketing & Advertising Co, Gudlavalleru, (Kistna District)" వారిని నియమించితిమి. కాబట్టి, ఆప్రదేశములో యేపట్టణమునకైన మాప్రసిద్ధిచెందిన హిమాలయాగుళికమందులకు, హిమాలయ కొండతేనెకు సోల్ స్టాకిస్టులుగా వుండదలచువారు, సదరు మా సోల్ ఏజెంట్సుకుగాని, మాకుగాని నిబంధనలకు వ్రాయగోరెదము.

GREENFIELDS LIMITED,
Srinagar, (Kashmir.)

ఘనసార చందిని

శరీరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శరీరోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అనుపానమునకు చందిని అత్తరుసీసా రు 0-8-0

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా
నెం. (3)

శ్వాసకోశపు, రొమ్ము బాధలకు

వేసికో సిరోలిన్ రోజ్ ఇవ్వండి

స్వల్ప తాత్సారము చేసినను తీవ్ర రోగలకు లోనగును
సిరోలిన్ నిరపాయకరమైన లంగ్ టానిక్ పిన్న పెద్ద లందరికి

ఆయిల్ మిల్సు స్పెషలిస్టులు-మిల్లర్లు
సరికొత్తవి-బాగుగా చేయబడినవి-మంచి నెకండుహాండువి
అన్నిరకములగు యంత్రముల వ్యాపారస్తులు
మీకు కావలసినవాటికి మాతో సంప్రదింపుడు:
DRUGSON & CO.,
డ్రగ్సన్ అండ్ కంపెనీ,
ఇంజనీర్లు, సప్లయర్సు,
పోస్టు బాక్సు నెం. 296, మద్రాసు. పోస్టు బాక్సు నెం. 729, కలకత్తా.
హెడ్డాఫీసు, బొంబాయి.
పోస్టు బాక్సు నెం. 929,
బొంబాయి.



త్రాగి ఆనందింపుడు
టోష్ టీ
ఇండియాలో శ్రేష్ఠమైన టీ
ఎ. టోష్ అండ్ సన్సు,
కలకత్తా అండ్ రంగూన్.

"అబలా-కల్పమ్" స్త్రీలవ్యాధులకు అత్యుత్తమమైన ఔషధము

ఎటువంటి దీర్ఘమయిన ముట్టుకుట్టును: కుసుమవ్యాధులను నివారిస్తుంది. ముట్టుకుట్టు నొప్పులకు, గుహ్యాంగములో అప్పుడప్పుడు వచ్చేనొప్పులకు, నడుములలో నొప్పులకు, తలదిమ్మలకు, ఇంకా స్త్రీలు బయటవున్నప్పుడు కలిగే అన్నివ్యాధులకున్ను దివ్యౌషధము. గర్భస్రావములు కాగకుండా చేస్తుంది. కుసుమవ్యాధిని, నిస్సత్తువనూ, అతిగా బయటఉండడాన్నీ, నీళ్లాడిన తరువాత వచ్చే దౌర్బల్యాన్ని పోగొడుతుంది. వెల:—12 బౌన్సుల సీసా రు. 2—8—0.

బల్లారి యేజంటు: పుల్లపంత్ రామచంద్రయ్యగారు, జమ్మామశీదు వీధి.
మద్రాసు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్. పో. బా. 151, యెస్ప్లనేడ్, మద్రాసు.

టి. జి. మార్కు ఇంగువ
వాడిన కుటుంబము లన్నియు విందుమాదిరి ఆనందముగా భోజనములను చేయుచున్నారు. మీరుగూడ యేల చేయగూడదు? నేటినుండియే వాడుడు.

1 పౌ, ½ పౌ, ¼ పౌ, 1 శేరు, 1 పలం ప్యాకింగులలో వర్తకు లందరివద్ద దొరకును.
వల్లభదాస్ తేజ్‌పాల్,
మద్రాసు.

ఆంధ్ర బ్యాంకు
లిమిటెడ్.
ఫిక్సెడ్ డిపాజిట్లు
3 మా॥ నుండి 6 మా॥ 3%
7 మా॥ నుండి 12 మా॥ 3¼%
వడ్డీ చొప్పున తీసుకొనబడును.
ఇతరవివరములు, హెడ్ ఆఫీసుకు గాని, బ్రాంచీలకుగాని వ్రాసిన తెలుసుకొనగలరు.

కుష్టు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము.
వి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

కావ్యకవి మీరూపు ఊరూర
పెక్కండ్లనిల్పి! నాత్రోత్త శాస్త్రమచ్చు చేయింపుము మీపాటలో! 'పల్నాటి (నాటక); అశోక; రామదాసు; శరంగి (కావ్య) పాఠులలో! (పంగనామముల రామచంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)

జన్మ నిగ్రహం
స్త్రీ పురుషులు ఆమెరికా రబ్బరు తొడుగులు వాడుదు. సుఖజాడ్యములు అంటవు. గర్భంకాదు. సౌఖ్యానికిలోటులేదు. స్త్రీలకి రు. 1/8/- పురుషులకు 6 పెట్టెలు 2/-
Dr. A. S. Murthy, Chicacole.

4 తప్పలకుకూడ బహుమతి— — అతిసులభము— మా పజిలులో తప్పక పాల్గొనుడు:—

గెలవండి మొత్తము రు 1500 లు బహుమానములు

గ్యారంటీ బహుమానము మొత్తం రు 750 లు

రైటు ఆన్సరుతో గాని 1,2,3,4 తప్పలతో గాని ది 15-11-41 లోగా ముందుగా వచ్చిన కూపనుకు రు. 25 లు విలువగల బంగారపు వస్తువు బహుమతి యిచ్చెదము.

రు 600 లు రైటు ఆన్సరుకు బహుమతి. రు 150 లు మూడు తప్పలకు
రు 300 లు ఒక తప్పకు ,, రు 100 లు నాలుగు తప్పలకు
రు 200 లు రెండు తప్పలకు ,, రు 150 లు మెరిట్ బహుమానములు

2 కూపన్లకు 0-8-0 (రెండు కూపన్లకు తక్కువ అంగీకరించము) 6 కూపన్లకు 1-0-0

ముగింపు తేదీ 25-11-41 (పొరుగూరువారు ముగింపునాడుకూడా పోస్టు చేయవచ్చును) ఫలితములు ది 6-12-41

వరలక్ష్మి పజిల్ నెం 3 పాలకొల్లు

(కీ సొల్యూషన్ బోల్లవారి బ్యాంకులో డిపాజిట్ చేసితిమి)



ఆధారములు:—అడ్డము.
1. 'వరలక్ష్మి' మనకు శుభమొసగుగాత!
3. '—' చూపి ఏడ్చుపిల్లలను బుజ్జగింతురు
4. ఇతరులమీద '—' ఎన్నడూ చెప్పరాదు
5. '—' సంభవించినప్పుడే ధైర్యముగా ఉండాలి.
7. '—' న్యాయాధికారి చెప్పును.
8. రెండు.
9. ఇంటగెల్చి '—' గెలువుము.
10. దుర్మార్గులతోడి '—' ముప్పునకు కారణము
13 పక్షమునందు మూడవతిథి.
14. క్షేమము.

ఆధారములు:—నిలువు.
1. '—' యందుజాగ్రత్తచూపినమంచియే కలుగును.
2. ఏపనియైనను '—' ఉంచి చెయ్యాలి!
3. '—' లో ఊరగాయ నిల్వఉంచెదరు.
6. '—' నష్టము పొందు లాభమనెదరు.
7. వేశ్యల యొక్క '—' మాటలను విని మోసపోకుడు.
8. '—' లేని మనుజుడుండడు.
10. ఒక్కొక్కప్పుడు మనోవ్యాకులతకు '—' కారణము.
11. సాధారణంగా పనితో ఎందరలో '—' కల్గును.
12. '—' సగము బలమిచ్చును.

నిఘంటువు: శబ్దార్థచంద్రిక.

అడ్డములో స్థిరపదములు:—3. జాబిల్లి, 7. తీర్పు, 8. ఇరు, 9. రచ్చ, 13. తదియ, 14. కుశలము.
నిలువులో స్థిరపదములు:—6. పోరు, 8. ఇచ్చ.

తేదీ:— సంతకం:.....కూపనల సంఖ్య.....
విలాసము.....
పజిలు నెం. 2 రు కీ సొల్యూషను అడ్డము:—1. వరలక్ష్మి, 3. నిజము, 5. పొలము, 6. వాలి, 8. మూర్ఖుడు, 9. కత్తెర, 10. రమ, 11. కమలము, 12, చౌరుడు, 13. బాలుడు.
నిలువు:—1. వడుసు, 2. లగ్గము, 4. జగము, 5. పొలి, 6. వానరములు, 7. స్థిర, 8. మూలకము.

నిబంధనలు:—ఎన్ని కూపనులైనను తెల్ల కాగితముమీద, తుదుపులు, కొట్టివేతలు లేకుండా స్ఫుటముగా వ్రాసి పంపవచ్చును. ప్రవేశరుసుము మనియార్డరు ద్వారాగాని, క్రాస్ చేయని పోస్టల్ ఆర్డర్ ద్వారాగాని పంపవచ్చును. మనిఆర్డరు రశీదు కూపనులతో కలిపి పంపవలెను. విడికూపనులు ఉచితముగా కోరువారికి పంపించెదము. ప్రైజులిస్టు కోరువారు ముందుగా 0—0—9 బిళ్లలు పంపవలెను.

మేనేజరుచేసే సర్వతీర్పులకు నేను ఒప్పుకొంటిని అని వ్రాసి పూర్తిసంతకము, అడ్రసు, సరియైన తేదీ వ్రాసి పంపవలెను.

గమనిక:—గ్యారంటీ బహుమానము మొత్తము మార్చబడదు.
ఒక్కరే ఎన్ని బహుమతులైనను పరుసగా పొందుటకు అర్హులు.

మా పజిల్ నెం. 2 గెలుపొందిన పోటీదార్లకు ది 20—10—11 లోగా బహుమానములు పంపబడును.

పోటీదారులకు విజ్ఞప్తి:—'మేము నె 2 రు పజిలులో ఒక్కరే ఎన్ని బహుమతులైనను పొందుటకు అర్హులని' ప్రకటించి యుండలేదు.

వరలక్ష్మి పజిల్స్, (A) పాలకొల్లు.

WANTED

WANTED 30 PAID AGENTS throughout Guntur, Narasaraopet, Vinukonda, Sattanapally and Gurzala Tqs., on Rs. 30-2½-50 under our Branch Manager Mr. P. V. L. Narasimha Sastry, M. B. (Cal.) Registered Physician and Surgeon, Kottapeta, Guntur. Apply to The Indian Investment Trust Limited, Ottapalam.

కావలెను

నూలు, గుడ్డల బేళ్లనుండి తీయబడిన సెకండ్‌హాండ్ యినుపకట్ల (hoop iron) కావలెను. మిగతవివరములకు V.C.M SAMY CHETTY & SONS, 16/333, Edayar St., Coimbatore.

అద్భుతమైన 2 వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
13-11-41 గురువారం
మొదలు

కస్తూరీవారి కొత్త తెలుగు టాకీ
అపవాదు
"రాజ్యం". మిస్ పూర్ణిమ, ప్రకాశరావు, రఘురామయ్యగారు, నటించిన ఫిల్ము.

ఇందులో కీ. శే. శ్రీ సారేపల్లి శేషయ్యగారి నిర్యాణ రీలును, బ్రిటిషు మూవీటోను వారి తెలుగు యుద్ధవార్తా ఫిల్ము చూపబడును.

గులాబీ
కోల్డు క్రీం



అందమునకు, వికాసమునకు, ముఖ్యసాధనము.
ఫాన్సీ కూజాలలోను, ట్యూటులలోను దొరకును.
BENGAL CHEMICAL,
Calcutta : : Bombay
మద్రాసు ఏజంట్లు:
యస్. దేశాయి గౌండర్ అండ్ కో,
41, బందరు వీధి.

శ్రేష్ఠమైన
కాఫీ, కాఫీపొడరు, టీ & నువ్వులనూనె.
వివరములకు వ్రాయుడు:—
పతి కాఫీవర్క్సు, గుంతకల్

"ఉచితము"
ఋషీశ్వరుల మహిమ తెలుసుకొనగోరుతో మీ యిష్టమైన 5 ప్రశ్నలకు "మహాశక్తి" పూజాఫలప్రసాదములకు రు 1-4-0. సర్వసిద్ధికి తాపిత్రు పూజా ఖర్చులకు 1/-. "ఋషీశ్వరుల మహత్యం" ఉచితం.
శ్రీ మహాంకాళి ప్రసన్నమందిర్,
అమదాలవల్ల పోస్టు. B. N. Ry.

మహాసూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

అమృతాంజన్ లిమిటెడ్
వారు యుద్ధపు "గేరు కిట్రోలు" మూలమున అట్టపెట్టెలతో ప్యాకింగు చేయవలసి వచ్చినదని విన్నవించుచు మదివ్యాధ్యమగు "అమృతాంజనము" యొక్క మూలు ప్రసిద్ధ వ్యాధనములలో యేమాత్రము మార్పు చేయలేదు, కావున అసంఖ్యాకులగు అభిమానులందరు యథాప్రకారము వారి సాదరాభిమానములను చూపగలరని కోరుచున్నారు.

నోటీసులు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
E. P. No. 195 of 1941
S. C. No. 186 of 1934

వాది:—పొడిల చిన్నవెంకటపతినాయుడు.
ప్రతివాదులు:—బొమ్మరాజుగాడు వగైరాలు.

పై నెంబరులో భూములను ఏలం వేయుటకై ఏలం మర్తులను నిర్ణయించుటకుగాను వాది మనువు పెట్టియున్నందున సదరు మనువు 1-2-42 తేదికి రెండో ప్రతివాది, మాల నారిగాడి కొమారుడు మాల చంగల్రాయడు హాజరవుటకుగాను వాయిదా వేయబడియున్నది. ఆ దినము వాడు హాజరు కానియెడల ఎక్సుపార్టీగా నిర్ణయించబడు శనే విషయము తెలుసుకొనేది.

చిత్తూరు 11-11-41 } T. S. నరసింహాచారి, వాది వకీలు.

బెజవాడ సబ్ కోర్టులో
O. S. 60/1941 I. A. 1587/1941
Between
వాదులు:—నందమూరు శోభనాచలపతి వగయిరా.
And
ప్రతివాదులు:—శ్రీ రాజా శ్రీమన్నారాయణ అప్పారావు బి॥ జమీందారుగారు వగయిరా.

ఈ నెంబరులో వాదులు శ్రీగొల్లపల్లిలో వేంచేసియున్న శ్రీ రఘునాథస్వామివారితాలూకు భూములు అప్పట్లో ట్రస్టీ అగు గొల్లపల్లి రాజాగారు చేసిన న్యాయాంతములు నెల్లపనే మొదలగు సంగతులతో దాఖలుచేసిన యీదావాలో సదరు స్వామివారి worshippers అందరి తరఫున Representatives గా యీదావాను దాఖలు చేయుటకు పర్మిషన్ యిప్పించగలందులకు యీనెంబరులో వాదులు I. A. 1587/41 క్రింద పిటీషన్ దాఖలు చేసినారు. ఆ పిటీషన్‌కు ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల ది 2-12-41 వ తారీఖున ఉదయం 10 గంటలకు వైకోర్టువారికి తెలుపుకోవలయును.

బెజవాడ 11-11-41 } ఆత్మకూరి వెంకటకృష్ణమాచార్యులు వాదుల తరఫు అడ్వకేటు.

చిత్రములు కావలెను

మా ఆంధ్ర మహాసభ ప్రత్యేక సంచికలో ప్రకటించుటకు ఆంధ్ర దేశమందలి ప్రసిద్ధ పారిశ్రామిక కేంద్రములు, ప్రముఖ ఇంజనీరింగు నిర్మాణములు, ప్రకృతి దృశ్యములు, పవిత్ర దేవస్థానములు, చరిత్రాత్మక స్థలములు మున్నగు వాటి యొక్క ఛాయాచిత్రములను పంప ఆంధ్రమహాశయులను ప్రార్థించుచున్నాము.

ఛాయాచిత్రములతో బాటు వాటి చరిత్రకూడ క్లుప్తముగ వ్రాసిపంప గోరెదము.

వ్యవధి తక్కువగా నున్నందున ఈ నెల 15 వ తేదిలోగా చిత్రములు మాకార్యాలయమున చేరునట్లు పంప మనవి.

సంపాదకుడు,
ఆంధ్రపత్రిక.



శ్రీనడింపల్లి తిరువతిరాజుగారి విడుదల

గుంతకల్, నవంబరు 10:—శ్రీనడింపల్లి తిరువతిరాజు గారు గత జూన్ 23 తేదీని తమ స్వగ్రామమైన రేలంగి గ్రామములో రెండవ పర్యాయము సత్యాగ్రహము చేసి, నర్సాపురం సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు గారిచే 6 మాసములు శిక్షింపబడి "ఏ" తరగతిలో వారి శిక్షాకాలము పూర్తిచేసుకొని నేడు అల్లీపురం (జిల్లాకి) జైలునుంచి విడుదల అయిరి. యిచ్చటనుంచి వీరు బెజవాడకు బయలుదేరిరి. 12 తేదీ వుదయంనకు వారి స్వగ్రామము చేరెదరు. (ఒ. వి.)

జబ్బు నయమైనతేడుపరి ప్రతిదినము "ఓవల్‌టిన్" పుచ్చుకొని తిరిగి మీ ఆరోగ్యమును బలమును సంపాదించుకొనుడు. దాని రుచికి మీ రానందింతురు. నీరసమైన మీ శరీరమును, దాని స్వతస్సిద్ధమగు బలప్రదమైన పోషణచే బలపర్చును, మీనరములను బలపర్చును, క్రొత్తబలమును చేకూర్చి మరియు సుఖముగా మంచి నిద్ర పట్టునట్లు చేయును.

"ఓవల్‌టిన్" శ్రేష్టమైన ప్రకృతిసిద్ధమగు ఆహారము. ఆరోగ్యమునకు దానిని ప్రతిదినము సేవించుడు. ఇతర పానీయముల చూచి మోసపోకుడు.

ఓవల్‌టిన్
OVALTINE
అందము నొసగు ఆహార పానీయము

డిస్ట్రిబ్యూటర్లు: గ్రహాము బ్రేజింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్., కెయిత్ నెస్ హాల్, 310/311 లింగిచెట్టివీధి, మద్రాసు, మరియు కలకత్తా, బొంబాయి, కరాచీ, రంగూన్.

OV/26/40

రుచిగల దగ్గు మందును★ అడుగుడు

మీకు దగ్గు - లేక శ్వాసకోశ సంబంధమగు ఏ మార్పు కలిగినప్పుడు మీరు కొనుమందు విషయములో 3 విషయములు జాగ్రత్తగా ఆలోచించుడు: 1. దానిలో మత్తుపదార్థము లుండగూడదు. 2. క్రొత్తది, వాసనిమందులను తిరస్కరింపుడు. 3. మంచి రుచిగలదానికై అడుగుడు. చేంబర్‌లేన్స్ కాఫ్ రెమిడీ మత్తుపదార్థములు ఏమాత్రమును లేవు. పిల్లలకు సైతము యిది నిరపాయమైనది. ప్రపంచ మంతటను 50 సంవత్సరములుగా లక్షల కొలది డీనిని వస్తులకు, శ్వాసకోశ వ్యాధులకు వాడుచున్నారు. మంచి రుచిగల దగ్గుమందు.

చేంబర్‌లేన్స్ కాఫ్ రెమిడీ
E

గుంటూరుజిల్లా లైవనుషియేటు మెడికలు అసోసియేషను

ప్రారంభోత్సవము

డా॥ డి. వి. వెంకప్పగారి ఉపన్యాసం

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, నవంబరు 10:—

గుంటూరులోనున్న మెడికలు లైవనుషియేటు డాక్టరులు నిన్న డా॥ వాడపల్లి వెంకటేశ్వర్లరావుగారి భవనమునందు సమావేశమై, గుంటూరుజిల్లా లైవనుషియేటు సంఘమును స్థాపించిరి. ఈ సందర్భమున డా॥ వెంకప్పగారు, మద్రాసు బ్రాంచికార్యదర్శి ఈ నూతన సంఘపు ప్రారంభోపన్యాసము గావించిరి. డా॥ గోపరాజు వెంకట హనుమంతరావుగారు అధ్యక్షతవహించిరి.

డా॥ హనుమంతరావుగారు, శ్రీయుత వెంకప్పగారికి స్వాగత మిచ్చిరి. "టీ"పార్టీ అయినతరువాత, అధ్యక్షులవారు ఈ సంఘమునుస్థాపించుటకు ముఖ్యకారకులైన డా॥ వాడపల్లి వెంకటేశ్వరరావుగారిని అభినందించగా, మొత్తము ఈ గుంటూరుజిల్లాలోనున్న 30 మంది లైవనుషియేట్లను మెంబర్లుగా చేర్చవచ్చునని సెలవిచ్చిరి.

మద్రాసుబ్రాంచి కార్యదర్శియగు డా॥ వెంకప్పగారు యిట్లు చెప్పిరి.

"నేను ఈసుదినము దుఃఖపూర్ణ ప్రారంభోపన్యాసము సలుపుమని గోరినందుకు వందనములు. ఈసమయమున ఏకమత్యముతో యేకాభిప్రాయముతో పనిచేయు సంఘము గౌరవము, బలము, మనదేశమున గలదు. ఏకమత్యమే సాంఘిక బలము. ఇరిలేనిదే యేమిచేయలేము. ఉదాహరణపూర్వముగా ఈలైవనుషీటుసు సంఘము, అఖిల భారత మెడికలు సంఘముచేరి కృషిచేయుటవల్ల, గవర్నమెంటువారు ఆంధ్రవిశ్వవిద్యాలయపట్టం. బి. యస్. డిగ్రీన ఆమోదించినారు. ఈలాగునే "లైవనుషీటు" డిగ్రీలను 1947 సంవత్సరమువరకు ఆమోదించుచుమద్రాసు, సంయుక్తరాష్ట్రము, మెడికలు స్కూలు, రద్దుచేసిన తరువాత ప్రస్తుతము లైవనుషీటులను గుర్తించుట ప్రభుత్వపువారికినీధర్మము. కాని భారత ప్రభుత్వము వారు రాష్ట్రీయ ప్రభుత్వములతో ఆలోచించుచున్నారని తెలిసినది. ఈ సంప్రదింపులు అనవసరము. ప్రభుత్వమువారు గుర్తెరిగిన ఇతరరాష్ట్రములు కూడా ఈ విధానమును అవలంబించును.

ఇక యుద్ధమునకు డాక్టర్లను చేర్పించు సద్ధతులను ఈ సంఘపువారు దీర్ఘముగా ఆలోచించి ప్రభుత్వపుపద్ధతులు సరిగా లేనందున, భారతీయమెడికలు అసోసియేషన అధ్యక్షుడు బెంగాలు సలహాకమిటీ నుండి రాజీనామా యిచ్చినారు. డాక్టరు విశ్వనాథం, మద్రాసు సజ్జన జనరలుగారి ఆహ్వానము తిరస్కరించి మద్రాసు లైవనుషియేటు రెజిస్ట్రేషనుకమిటీ సభ్యత్వమునకు నామ అంగీకారము నివ్వలేదు. ఇండియన మెడికలు అసోసియేషనువారు ఈ డిక్రీవారికి గల గౌరవము స్థానము యిచ్చువరకును, ప్రభుత్వమువారు ఇండియను మెడికలుసర్వీసు నామోషను యిచ్చువరకు తగిన ప్రయత్నములు ప్రచారము జరుపబడును.

యేవిషయములో కాని మనము మెడికలు గ్రాజుయేట్లతో కలిసి పనిచేయుటకు సంసిద్ధులమనుమందరు ఒకసంసారమున చేరినవారు. మనలను విభజించుట యికమీద దుర్లభము. ఏకమత్యముతో పనిచేసిన వాటి ఫలితము శీఘ్రకాలమున పొందగలము." అని చెప్పి ముగించిరి.

డా॥ హనుమంతరావుగారు, ఈ సంఘపు తరపున డా॥ వెంకప్పగారిని తమ గంభీరోపన్యాసమునకు అభినందించుచు, ఇటువంటి సంఘమువల్ల ప్రచారము ప్రభుత్వము నకు తెలియుయిక్కట్లను తెలియజేసి, తమకు కావలసిన ఫలితములు పొందవచ్చుననియు చెప్పిరి.

తరువాత డా॥ టి. చిదానందము, ఈసంఘపు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. డా॥ వాడపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. ఇతరవిషయములు చర్చించిన తరువాత సభ ముగిసెను.

కోర్టు సాక్ష్యాలు

న్యాయశాస్త్రములో మార్పు అవసరం

బెల్లారి, నవంబరు 8:—

బెల్లారి అడ్వకేటు శ్రీ బి. భీమరావు బి. ఏ. బి. యల్. యం. యల్. సి. గారిట్లు వ్రాస్తున్నారు.

గత సోమవారంనాడు బెల్లారిజిల్లా జడ్జికి తెల్లిచెయిజోడు ప్రదానం జరిగినపుడు అభినందన వాక్యాలకు ప్రత్యుత్తరంగా జిల్లా జడ్జి ఇ. ఇ. మాక్ ఎ. సి. యస్ గారు మాట్లాడుతూ ఏదో ప్రస్తావనగా గ్రామస్థుల నోటినుండి కోర్టులలో అబద్ధాలుచెప్పింపబడుచున్నవనియు అట్టిస్థితికి చాలావరకు న్యాయవాదులు బాధ్యులని బహిరంగంగా చెప్పిరి.

ఆయన ఉపన్యాసం కాగానే వారు దెలిపిన భావాలకు నేను ఆశ్చర్యపడగా గ్రామాలలోని పక్షిస్థ ఆలా చేస్తున్నారనియూ, గ్రామీయులు సత్యమును పలికేలాగున చేయటానికి న్యాయవాదులు పూనుకోవలెననియు జడ్జిగారు కోరిరి.

మాక్‌గారు తన భావాలను బహిరంగంగా దెలిపినందుకు నాకు సంతోషమే గాని కోర్టులకు ఎక్కే సాక్షులలో అధిక సంఖ్యాకులు అబద్ధాలు చెప్తారనే భావం యూరోపియను జడ్జీలకు చాలామందికి యున్నది. మాక్‌గారు ప్రస్తావించినట్లు ఇట్టిస్థితికి బాధ్యత పూర్తి న్యాయవాదులదే కాదు. కొంతవరకు జడ్జీలమీద కూడా నున్నది.

నోటిసాక్ష్యాను కొందరు జడ్జీలు గమనించడమేలేదు. దానిని వారు చులకన జేసివేస్తున్నారు. ఆఫీసు కోర్టులందీ పని ఎక్కువగా జరుగుచున్నది. క్రింది కోర్టు వాజ్మూలాలు ఆఫీసు కోర్టుజడ్జీలు పాటించకన్యాయవాదులు దెలిసేవిషయములమీద ఆధారపడుచున్నారు. ఇది చాలావరకు ఆచారమైపోయియున్నది. రికార్డులవల్ల సాక్ష్యాలను ఋజువుపరంగతి తెలిసికోడం జరుగకపోవుచున్నది. సత్యాసత్యములను తెలిసికొనేందుకు జడ్జీలు వాజ్మూలాలను నోటి సాక్ష్యాలను, వ్రాతమూలకమగు సాక్ష్యాలను కూడా బాగా పరిశీలించి న్యాయవిచక్షణ చేయవలె నని కోరుచున్నాను. అట్లు చేసిన తరువాతనే వారు తీర్పువ్రాయడానికి మొదలుపెట్టుట మంచిది. ఈపర్యవసానంనిమిత్తం న్యాయశాస్త్రంకూడా సవరింపబడుట అవసరమని నా యభిప్రాయం.

ఆంధ్రవిద్యార్థి మహాసభ

సోవియటు రష్యాయెడల సానుభూతి

ఆంధ్రరాష్ట్ర తీర్మానము

ఇతర తీర్మానములు

బెజవాడ, నవంబరు 10:—

9 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు విషయనిర్ణయసభ ప్రారంభమైంది. విషయనిర్ణయసభకు శ్రీ వీరాస్వామిగారు అధ్యక్షత వహించారు. అంతర్జాతీయ పరిస్థితులమీద తీర్మానం అధ్యక్షులే ప్రతిపాదించిరి. అంతర్జాతీయపరిస్థితులు రోజురోజుకు విషమించుచున్న పరిస్థితులలో విద్యార్థులకు యొక్క బాధ్యత ఎక్కువ అగుచున్నదనిన్నీ, జర్మన్ నాజీపైశాచిక దురాక్రమణతో నరికట్టడానికి అకుంఠిత ధైర్యసాహసాలతో పోరాడుచున్న రెడ్ ఆర్మీనిసోవియటుప్రజల నభినందిస్తూ వారి కార్యదీక్షయెడల విద్యార్థిలోకంయొక్క సానుభూతి చూపుచూ సోవియటురష్యాకు సాయంచేయటం స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రపరచటమేనని చెపుతూ నాజీ దురాక్రమణ నరికట్టటానికి విద్యార్థుకర్తవ్యమంటూ, ప్రజాప్రభుత్వాన్ని ఏర్పరచటమే కర్తవ్యమని చెపుతూ తీర్మాని చటమైనది. ఈ తీర్మానంమీద పలువురు మాట్లాడినతరువాత ఏకగ్రీవంగా అంగీకరించబడినది అంతర్జాతీయ పరిస్థితులమీద ఒక తీర్మానాన్ని చేసింది.

9 వ తేదీ మధ్యాహ్నము కలుసుకొని జాతీయపరిస్థితులమీద తీర్మానంజేయుచు జాతీయ కాంగ్రెసు అవలంబించుచున్న విధానము విమర్శించిరి. స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రజలు సాగించవలసినదిగా తీర్మానించిరి పాకిస్థాన్ కార్యవిధానాన్ని ఖండించునొక తీర్మానంచేసిరి.

ఆంధ్రరాష్ట్రమునకై ప్రత్యేక తీర్మానం గావించబడినది.

రాజకీయ ఖైదీల సందర్భములో అవలంబించుచున్న ప్రభుత్వవిధానాన్ని ఖండించుమా వారి కోర్కెలను తీర్చమని ప్రభుత్వానికి తెలియచెప్పుతూ తీర్మానించిరి.

మతకలహాలు, మతసఖ్యత మీద తీర్మానం గావించబడినది. మరి యితర తీర్మానాలు కొన్ని గావించబడ్డాయి.

10 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కలుసుకొని ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘ కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకొన్నది.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి అంతిమ మహాసభ 10 వ తేదీ సాయంత్రం 6 గంటలకు గాంధి పార్కుదగ్గర పెండాలులో ప్రారంభమైంది. సభకు 1600 మంది విద్యార్థులు, పురజనులు హాజరయ్యారు. విషయనిర్ణయ సభలో గావించబడిన తీర్మానాలన్నీ అంగీకరించబడినవి. మీటింగు జయప్రదంగా ముగిసిన తరువాత విద్యార్థులచేత 'భూలోక నారదుడు' 'అసంపూర్ణ రామాయణం' నాటకాలు వేయబడ్డాయి. (ఒ. వి.)

ది ఆల్ యిండియా ఆర్యవైశ్యసమాజం

శ్రీ తిరుచానూరు అలమేలు మంగతాయారమ్మగార్ల పంచమి బ్రహ్మోత్సవము 14-11-41 మొదలు 23-11-41 వరకు అచ్చటికివచ్చు ఆర్యవైశ్యస్త్రీ, పురుషులు రూపవన్మందికి శ్రీమాన్ చీతిరాల సుబ్రమణ్యం శెట్టిగారి రామానుజకూటమునందు 'దియారాధన జరుపబడును అని వైశ్యసమాజ కార్యదర్శి వ్రాయుచున్నారు.

రాజకీయ ఖైదీలవిడుదల

అసెంబ్లీలో సోమవారం చర్చ

ప్రభుత్వవిధాన నిర్ణయమునకు వ్యవధి

ఆనీ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 12:—

రాజకీయ ఖైదీలవిడుదలకు సంబంధించిన తీర్మానమును జోషీగారు నేడు ప్రతిపాదిలపరాదు. రాబోవు సోమవారమువరకు ఆపుచేయవలెను. అట్లు ఆపుచేయుచో తీర్మానము విషయమై ప్రభుత్వమువారు బాగుగా విచారించి నిర్ణయమునకు వచ్చుటకు అవకాశముండును.- అని నేడు ఉదయము భారతశాసనసభలో సభానాయకుడగు ఎస్. ఎస్. ఆనీగారు ప్రకటించిరి. ఈ యేర్పాటు జోషీకి అంగీకారముగా నుండునని యూ, నేడు ఆయన తీర్మానము ప్రతిపాదింపడనియు నేను తలచుచున్నాను అని ఆనీగారనిరి.

జోషీగారి ఆమోదము

తీర్మానము చాల ముఖ్యమైనది. దానిపై చర్చ నేడే జరిగిన బాగుండెడిది. కాని తీర్మానముపై చర్చ జరుగుటమాత్రమే నా ఉద్దేశ్యము కాదు. తీర్మానము ననుసరించి చర్యగైకొనవలెనని నా ఉద్దేశ్యము. ఈకారణముచేత సోమవారమునాడు తీర్మానము ప్రతిపాదించుటకు నేను అంగీకరించుచున్నాను-అని జోషీగారు చెప్పిరి.(ఆ. ప్రె.)

* * *

(మా ప్రత్యేకవిలేఖరి)

రాష్ట్రీయ ప్రభుత్వముల సంప్రదింపులు

న్యూఢిల్లీ, నవంబరు 11—

రాజకీయ ఖైదీల విడుదల విషయమై నిర్ణయములు గావించుటకుగాను నేడు రాజప్రతినిధి కార్యవర్గ సభ జరుగుచున్నది. ఇందు విషయమై యిష్టము వచ్చినట్లు చేయుటకు ఇండియామంత్రి రాజప్రతినికి సంపూర్ణాధికారము లొసంగెనని తెలియుచున్నది. ఖైదీల నందరిని వదలుటకు రెండు మూడు రాష్ట్రీయ ప్రభుత్వములు నిర్ణయములు చెప్పినట్లు కనబడుచున్నది. ఈ కారణమువల్ల డిటెన్యూలను, కార్మిక, కర్షక సంస్థలతో సంబంధము కలవారును వెంటనే విడుదల చేయబడక పోవచ్చును. వీరిని వదలుటకు వీలులేనిచో, ఎవరి రాష్ట్రములకు వారిని పంపి, వారి విషయమై పునర్విచారణ జరుపుటకు న్యాయవిచారణసంఘమునైనను యేర్పరుపవలెనని రాజప్రతినిధి కార్యవర్గసభయందలి భారతసభ్యులు కోరుచున్నారు. లా, ఆర్డరు నిర్వహణము రాష్ట్రీయ ప్రభుత్వముల బాధ్యత యగుటచేత, వారి సలహాను ఇండియాప్రభుత్వమువారంగీకరింపక తప్పదు. ఐనను, ఎవరిరాష్ట్రములకు వారిని పంపి అట్లు పంపబడినవారి విషయమై పునర్విచారణ జరుపుటకు ఒక న్యాయవిచారణ సంఘము నేర్పరుపవలెనని క్రొత్తగా కార్యవర్గములో చేరిన సభ్యులు పట్టు బట్టుచున్నారు. సత్యాగ్రహ ఖైదీలను విడుదల చేయు విషయములో రాష్ట్రీయ ప్రభుత్వములే అభ్యంతరము చెప్పియుండలేదని తెలియుచున్నది.

బుధవారమునాడు విడుదల ఉత్తరువు

ప్రభుత్వమువారి వైఖరిని వివరించుచు హోంమెంబరు రేపు ఉపన్యాసము గావించును. వెంటనే ఖైదీలవిడుదలకై ఉత్తరువు గావింపబడును. ఈ ఉత్తరువులు క్రింది అధికారులకు చేరి, ఖైదీలు వదలివేయబడుటకు కొన్నాళ్లు ఆగ్యము కావచ్చును.

జయకరు కార్యవర్గములో నియమింపబడునా?

అసాము గవర్నరు పదవి స్వీకరించుటకు పూర్వము సర్ ఆంధ్రా క్లోగారు సెలవు మీద వెళ్లునప్పుడు ఆయన స్థానమునకు సర్ సల్తాన్ అహమ్మదుగారు మార్చబడవచ్చునని తెలియుచున్నది. ఇట్లు జరుగుచో రాజప్రతినిధి కౌన్సిలుకు మరియొక భారతీయుడు నియమింపబడును. ఇందుకై చాలా పేర్లు సూచింపబడుచున్నవి. అందులో ఎం. ఆర్. జయకరుగారిపేరు గూడ కలదు.

రాబోవు వసంతకాలమున రాజప్రతినిధి కార్యనిర్వాహకసభలో మరి రెండు ఖాళీలేర్పడును. మాక్సువెలుగారు హోంమెంబరు పనినుండి విరమింతురు. ఆరునెలల కంటె యెక్కువకాలము సర్ అక్బర్ హైదరీగారు కార్యవర్గములో సభ్యుడుగా నుండ నిష్టపడుటలేదని తెలియుచున్నది. ఒకస్థానమునకు షెడ్యూల్డు, తరగతుల ప్రతినిధి నియమింపబడును. ఈ షెడ్యూల్డు తరగతుల పక్షమున అంబేద్కారుగారికో ఎం. సి. రాజాగారికో అవకాశముండును. మూడవస్థానమునకు బెంగాలు మహమ్మదీయ ప్రముఖుని పేరు సూచింపబడుచున్నది.

మీరు తక్కువ చెల్లించి ఎక్కువ ప్రతిఫలము పొందుదురు.



ఆంధ్ర ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

లో ఇన్స్యూరు చేసినట్లయిన ప్రధాన కార్యస్థానము, మచిలీపట్నము

బ్రాంచీలు : మద్రాసు, నాగపూర్, కలకత్తా, ఎర్నాకులం, అనంతపూరు, బరంపురం.

(మద్రాసు బ్రాంచి : ఆంధ్రా యిన్స్యూరెన్సు భవనములు తంబుచెట్టివీధి, మద్రాసు.
A.N.16)

1941 వ్యాలుయేషను సం॥
ఆస్తులలోనున్న వ్యాపారము 1¾ కోట్లు.
ఆస్తుల విలువ 34 లక్షలకు మించినది.
జీవితనిధులు 31 లక్షలకు మించినవి.

బక్కచిక్కి, నీరసించి యున్నారా?

ఒక సాగరౌషధి తిరిగి మీకు మంచి ఆరోగ్యమును, శక్తి, సామర్థ్యములను ప్రసాదించును

జీవితశోభ నొసగు ఖనిజములు, వైటమిన్లుగల పదార్థములచే మీ శరీరమును పునర్నిర్మించుటయే పరమ రహస్యము. నూతనముగా కనుపెట్టబడిన ఒకానొక సాగరౌషధి తన సహజ స్వరూపములోనే ఫుడ్ ఐటిన్, ఇనుము భాస్వరము, కాల్షియము గంధకము మున్నగు ముఖ్యమైన 12 పదార్థములలో తొమ్మిదింటిని వైటమిన్ బి ని కల్గియున్నది. అదే సారము తీయబడి వైకెల్ప (Vikelp) రూపమున వెలువడినది. ఇది మీకు జీవనాధారమైన శక్తి సామర్థ్యముల ప్రసాదించును. వైకెల్ప (Vikelp) పుచ్చుకొనుట నేడే ప్రారంభింపుడు. ఎంతభేదము కనిపిస్తుందో మీరే గమనించండి. నూతనోత్తేజమును పొందగలరు. మీ శరీరములో క్రొత్తజీవితము తొణకులాడుతుంది. నరములు దారుఢ్యములగును. కండ్లు ప్రకాశితములగును. క్రొత్త వికాసము, బలములతో రాజిల్లగలరు.

ఉచితం : "నూతనశక్తి, తేజమును పొందుటెట్లు" అను 50 పేజీలు గల ఉచితమైన పుస్తకమునకు నేడే ముల్లర్ అండ్ ఫిప్స్ (ఇండియా) లిమిటెడ్ డిపార్టుమెంటు 5802 L-11; 1E, సుంకురామశెట్టివీధి, మదరాసు అడ్రసుకు వ్రాయండి. Vikelp.

పునరారోగ్యము

జమ్మిలెంకట రమణయ్యగారి లివర్ క్యూర్

బిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధుల చికిత్సలో ఆలస్యము చేయుటగాని, అలక్ష్యము చేయుటగాని, హానికరము. వ్యాధియొక్క మొదటి చిహ్నములు తెలిసిన వెంటనే 36సంలలుగా ప్రఖ్యాతి పొందిన యీఅమోఘ ఔషధమును ఉపయోగింపుడు.

ప్రతి మందుల షాపులోను దొరుకును; లేదా యీదిగువ విలాసమునకు వ్రాయుడు.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,
1/1, బ్రాడీస్ రోడ్, మైలాపూరు, మద్రాసు.
ఇంకను:- బొంబాయి, కలకత్తా, లక్నో, బెంగుళూరు, తిరుచునాపల్లి, విజయనగరము లందు కూడ ఆఫీసులు గలవు.

రూ. 50,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయునగు మా "లండన్ న్యూగోల్డు" న కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది. ఎన్నటికి మాయకుండనుండు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయబడుగలవు. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది.

మా యీ "లండన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 8 తులముల లండన్ న్యూగోల్డు, 2 జతల ఫాన్సీగాజులు, 2 జతల చెవిపోగులు, 2 చేతి ఉంగరములగల ఒక శాంపిలు సెట్టును, బొమ్మల క్యాలాగుతో, యీతగ్గింపు తీసివేయకమునుపే వ్రాసుకొనువారికి పంపుదుము. (2-146)

LONDON COMMERCIAL CO., (A. Pt. M.)
Post Box No. 165, LAHORE, (INDIA).

వాడినవారికి మంచిలాభము కలుగును



ఎద్దులు లాగుటకు
పవరుతో పనిచేయించుటకు
వీలగునట్లు
తయారుచేయబడినవి

కిర్లాస్కర్ కేన్ క్రషర్సు

ప్రతి విషయములోను నిర్దుష్టముగా తయారుచేయబడి కిర్లాస్కర్ కేన్‌క్రషర్లు మిక్కిలి యుత్కృష్టముగా పనిచేయును.

సచిత్రమగు క్యాటలాగునకు వ్రాసి తెప్పించుకొనుడు:—

KIRLOSKAR BROTHERS, LTD.,
KIRLOSKARVADI.

స్టాకిస్టులు:—మెస్సర్సు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు అండ్ బెజవాడ బ్రాంచి; మెస్సర్సు కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్, బ్రాంచీ, బెంగుళూరు. మెస్సర్సు రెడ్డిఅండ్ కంపెనీ, తాడిపత్రి. మెస్సర్సు వెంగన్న శెట్టి అండ్ బ్రదర్స్, హోస్పేట.

THE BOMBAY MUTUAL LIFE SURANCE SOCIETY, Ltd.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 70 సం॥నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్మూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
378, చైనాబజారురోడ్, మదరాసు.

క్రొత్తమదరాసు మేయరు

వి. చక్రయ్యచెట్టిగారు

యన్. గోపాలమీననుగారు డిప్యూటీ మేయరు

మేయరు యెన్నిక కన్వెన్షను విమర్శ

మదరాసు, నవంబరు 12:— అల్డరుమనుగానున్న వి. చక్రయ్యచెట్టిగారు నిన్న సాయంకాలం కార్పొరేషను

క్రొత్త మదరాసు మేయరు

వి. చక్రయ్యచెట్టిగారు- దేశీయ క్రైస్తవులు- నేడు మదరాసుకార్పొరేషను మేయరుగ ఎన్నుకొనబడిరి.

సాధారణసభయందు మేయరుగ ఏకగ్రీవంగా ఎన్నుకొనబడిరి. ఎన్. గోపాలమీననుగారు డిప్యూటీమేయరుగ ఎన్నుకొనబడిరి. డిప్యూటీమేయరుగ యూనైటెడు మునిసిపలు పార్టీవారు నిలిపిన అభ్యర్థి పి. వినాయకముదల్యారుగారికి 22 వోట్లు వచ్చి మీననుగారికి 36 వచ్చుటచే, మీననుగారు ఎన్నుకొనబడిరి. ఈ పార్టీకే కార్పొరేషను సంఘంలో అధిక సంఖ్యాబలం గలదు. గోపాలమీననుగారు పార్టీలోని సభ్యులే. అయినా పార్టీ అభ్యర్థికి ఎదురునిలిచి పోటీచే అధికసంఖ్య వోట్లుతో ఎన్నుకోబడడంవలన పార్టీకి పరాభవం అయింది.

మేయరు జానకిరామచెట్టిగారి అధ్యక్షతను సభ జరిగెను. సభకు సభ్యులందరువచ్చిరి. ప్రేక్షకులు సభనిండా యుండిరి. బయట గూడ కార్మికులు అనేకమంది గుమిగూడియుండిరి. ఆ ఆర్టు జేసుదాసుగారు వి. చక్రయ్యచెట్టిగారికి అనుకూలంగా మేయరు పదవి పోటీనుండి విరమించుకొన్నందులకు సభ్యులు వారిని అభినందించుచు ఉపన్యసించిరి. తరవాత జేసుదాసుగారే చక్రయ్యచెట్టిగారి పేరును ప్రతిపాదించిరి. ఆర్. డబ్ల్యు. తియాబాల్డుగారు బలపరుచగా, కాప్రేడు వి. చక్రయ్యచెట్టిగారు 1941-42 సం॥ నకు మేయరుగ నుండవలెనను తీర్మానం అంగీకరించబడెను.

మేయరు జానకిరాంచెట్టిగారు చక్రయ్యచెట్టిగారిని అభినందించుచు దేశీయ క్రైస్తవులలో మేయరుగ ఎన్నుకొనబడిన ప్రథములు వీరే యనియు, వీరు కార్మికోద్యమమునందు చిరకాలం కృషిచేసి రనియు, వీరి పరిపాలన జయప్రదంగా నుండగలదని ఆశించుచున్నామనియు తెలిపి, తమ మెడలోనున్న బంగారుహారం వారిమెడలో వేసిరి. దీర్ఘహర్షధ్వనులు చెలరేగ చక్రయ్యచెట్టిగారు అధ్యక్షస్థానమలంకరించిరి.

తరవాత డిప్యూటి మేయరుగా వినాయక మదల్యారుగారి పేరును డా॥ ఎన్. వెంకటస్వామి చెట్టిగారు ప్రతిపాదించగ జేసు దాసనుగారు బలపరచిరి. ఎన్. గోపాలమీననుగారి పేరును సి. తాతులింగం మదల్యారుగారు ప్రతిపాదించగ డా॥ పి. మార్తాండం పిళ్లెగారు బలపరచిరి. ఓట్లు గైకొనబడెను. జేసుదాసు, ఎ. ఆర్. వి. ఆచారిగార్లు వోట్లు లెక్కించిరి. మీననుగారికి 36, మదల్యారుగారికి 22 వోట్లు వచ్చినవి. గోపాలమీననుగారు డిప్యూటీ మేయరు స్థానమును అధిష్ఠించిరి. మేయరు, డిప్యూటీ మేయరులకు ఎక్కువగ పూలదండలు వేయబడెను.

అబ్దుల్ హమీదుఖాన్ గారు, యునైటెడు నేషనలిస్టుపార్టీ నాయకుడు మేయరు చక్రయ్యచెట్టిగారు తాను మరోనిద్దరు 1924 సం॥న కార్పొరేషనులో చేరితి మనియు, అప్పటినుండి కార్పొరేషనులో చాలా మార్పులుచేయుటకు ప్రయత్నించితి మనియు, చక్రయ్యచెట్టిగారు జాతీయవాది లనియు, కార్మికుల అభివృద్ధికి పాటుబడిరనియు తెలిపి. డిప్యూటీ మేయరుగారినికూడ అభినందించిరి.

కాంగ్రెసుపార్టీ నాయకులగు కె. వెంకటస్వామినాయుడుగారు మాట్లాడుచు, చక్రయ్యచెట్టిగారు పూర్వం కాంగ్రెసువారు లనియు, జాతీయాభివృద్ధికి చాల పాటుబడిరనియు, వీరిహయాంలో పూండి రిజర్వాయరు స్కీము పూర్తిచేయ గలరని నమ్ముచున్నాననియు తెలిపిరి.

ఎ. సి. రోజుగారు:— చక్రయ్యచెట్టిగారు పేదవారికి మిత్రులేగాని ధనికులకు విరోధి కాడనియు, కార్మికులకు తోడ్పడునే గాని యజమానులను నిరోధింపడనియు అందరు యెడల సమబుద్ధిగలవాడనియు చెప్పిరి.

డిప్యూటీ మేయరు ఎన్నికకుగూడ ఒక ఆచారం నియమించిన బాగుండునని జి. నారాయణచెట్టిగారనిరి.

చక్రయ్యచెట్టిగారు ఎన్నేండ్లక్రిందటో మేయరు కావలసిందనియు, మేయరుగారు సామాన్యజనులకు పేదవారికి తోడ్పడేటట్లు పనిచేయాలని జి. సెల్వపతిచెట్టిగారు తెలిపిరి.

గడ్డెరంగయ్యనాయుడుగారు:— చక్రయ్యచెట్టిగారు 1924 సంవత్సరములోను, తాను 1925 సంవత్సరములోను కాంగ్రెసు సభ్యులుగా కార్పొరేషనులో ప్రవేశించితి మనియు, తాను అప్పటినుండి యిప్పటివరకు, చచ్చేవరకుగూడ ఎన్ని ఓటములు సంభవించినా కాంగ్రెసు వాదిగనే యుందుననియు చెప్పిరి. మేయరుకి యింకా కొన్ని అధికారాలున్నా యనియు, అధికారాలతోనే పేదవారికెన్నో సదుపాయాలు చేయవచ్చుననియు, మేయరు డిప్యూటీ మేయరులిద్దరు తమ హయాంలో మంచి కార్యాలు చేయగలరని నమ్ముచున్నాననియు చెప్పిరి.

ఎన్. రాజగోపాలను, తాడులింగం మొదల్యారు, డా॥ యు. కృష్ణరావుగార్లు మేయరును అభినందించి, చక్రయ్యచెట్టిగారు మంచి విజ్ఞానవంతులు బాగా చదివినవారని తెలిపిరి.

ఆల్బర్టు జేసుదాసనుగారు కార్మికోద్యమమునందు చక్రయ్యచెట్టిగారు తమకు నాయకులనియు, వారికొరకు తాను పోటీ చేయకుండుట క్రైస్తవధర్మంగా తానెంచితి ననియు తాను చెట్టిగారుపోటీపడి యూరోపియనుల సహాయం కోరకుండా జరిగినందుకు సంతసించుచున్నాననియుచెప్పి చక్రయ్యచెట్టిగారికి పూలమాలవేసిరి.

మరికొందరు సభ్యులుపన్యసించిన పిమ్మట కమిషనరు పుల్లారెడ్డిగారు కార్యనిర్వాహక వర్గము తరపున క్రొత్త మేయరుని అభినందించుచు వారు మంచి ఇంగితజ్ఞానం గలవారని పేరుపడిరనియు, మంచి అనుభవజ్ఞులనియు వారి హయాంలోగిసినాక పురజనుల కృతజ్ఞతను బడయగల సత్కార్యములను చేయగలరనియు, వారికి తమ కార్యవర్గంవారు పూర్తిగ తోడ్పడెదరనియు నమ్మబలికిరి. మీననుగారు డిప్యూటీ మేయరు పదవికి ఒక ఘనత, ప్రాధాన్యత చేకూర్చగలరనిరి.

డిప్యూటీ మేయరు గోపాలమీననుగారు మేయరుకి అన్ని కార్యములలో తోడ్పడెదనని చెప్పిరి.

మేయరు జవాబు

వి. చక్రయ్యచెట్టిగారు ప్రత్యుత్తరమిచ్చుచు, యీ మహా గౌరవమును తన కొసంగినందుకు కృతజ్ఞత తెలిపి, యువకులను ఉత్సాహవంతులను సమర్థులు నగు తన మిత్రుడు జేసుదాసనుగారు పోటీనుండితొలగినందుకుగూడ వారికి అభినందనలు తెలిపిరి. మేయరు ఎన్నికకు సంబంధించిన ఆచార నియమము చాలప్రాచీనమై పోయినది. అల్పసంఖ్యావర్గాలకుగూడ మేయరు పదవి లభించాలను ఉద్దేశంతో ఈ నియమం ఎన్నడో ఏర్పాటు చేయబడింది. సామాన్యులు దీని రచించిరి గాని న్యాయవాదులు కారు. ఇందు దేశీయక్రైస్తవులు, యూరోపియనులు కలసి ఒకసంఘంగా జతచేయబడిరి. అది అన్యాయం. యూరోపియను ప్రత్యేకజాతియొక్కగుంపుగా నున్నారు. దేశీయ క్రైస్తవులు స్వతంత్రప్రాధాన్యతగల దేశీయులు, యూరోపియను యీ దేశం వారుకారు. దేశీయక్రైస్తవులనుటయే గాక నిజంగా భారతీయులు. శాసనసభలలో ఈ రెండు సంఘాలు ఒకటిగా చేర్చబడక ఎవరి ప్రాతినిధ్యం వారికి వేరుగా గలదు. మేయర్ ఎన్నికయందు మాత్రం వారొకటిగ చేర్చబడిరి. ఇప్పటి నియమం ప్రకారం తిరిగి క్రైస్తవ మేయర్ ఎన్నుకొనబడుటకు 8 సం॥ లగును. అపుడు యూరోపియన్ సభ్యుడు మేయరుగ ఎన్నుకొనబడినచో, తిరిగి దేశీయ క్రైస్తవుడు ఎన్నుకొనబడుటకు మరో 8 సం॥ అంటే 16 సం॥ వేచియుండవలెను. అభివృద్ధిచెందుచున్న దేశీయ సంఘమునకు యింత అన్యాయం జరుగరాదు.

యుద్ధం ఇండియా సరిహద్దులను చేరుచున్నది. కావున రామన్న ప్రమాణాన్ని కాంగ్రెసువారు గూడ గుర్తింపక తప్పదు. కార్పొరేషన్ రక్షణ కార్యములన్నింటికి, ఆర్థిక సౌకర్యములున్నంతవరకు తోడ్పడగలదు. కార్పొరేషను విద్యాలయములందున్న విద్యార్థులు యితర పాఠశాలలలోని వారికన్న తక్కువ తెలివితేటలు గలిగియున్నారని, తరిఫీగు చాలదనియు అభిప్రాయము ప్రబలియున్నది. ఈ స్థితి తొలగించి విద్యాభివృద్ధికి పాటుపడవలెను. నగరాన్ని యింకను సుందరంగా చేయాలంటే పిలుంపన్నుపోవచ్చునుగాని, యింకను ఎక్కువ పరిశుభ్రంగాను, ఆరోగ్యవంతంగాను చేయక తప్పదు. ఈ సంవత్సరంలో ఆ పని చేయగల్గుతే నేను ధన్యుడ నగుదును. పురజనులు పౌరత్వపు బాధ్యతలు గుర్తించునట్లు చేయవలెను. అని చక్రయ్యచెట్టిగారు తెలిపిరి.

సభ తిరిగి 14 వ తేదీన జరుగును.

దూరప్రాచ్యం : ఇండియా

శ్రీమతి కమలాదేవిగారి ఉపన్యాసం

చీనాలో ప్రజల మనోధైర్యమే జపాను సైనికశక్తి నెదిరిస్తున్నది

బ్రిటను విధిని సాంబమూర్తిగారు సూచించుట

మదరాసు, నవంబరు 12:—

"ఇండియాకు స్వాతంత్ర్యం యివ్వకపోవడంవల్లనే ఇంగ్లాండుకు యిన్నికష్టాలు కలుగుతున్నవి. ఐదేళ్లాయి చీనా జరుపుతున్న స్వాతంత్ర్యయుద్ధాన్ని యీతడు చర్చిలుగారు ప్రశంసించి సహాయంచేయాలని, చీనాకు స్వాతంత్ర్యం ఉండాలని గట్టిగ ప్రకటించుచున్నారు. ఇండియాలో ఇరువదేండ్లాయి జరుగుతున్న స్వాతంత్రోద్యమాన్ని గమనింపలేకుండా వున్నారు. భారతీయ ప్రజల సంపూర్ణస్వాతంత్ర్యం హక్కును బ్రిటిషువారు గమనించి వెంటనే స్వాతంత్ర్యంయిస్తే దూరప్రాచ్యంలోనే గాక, దూరపశ్చిమదేశాల చిక్కులుగూడ తొలగిపోతాయి.

అని స్పీకరు సాంబమూర్తిగారు నిన్నసాయంకాలం నోఖులేహాలులో జరిగిన బహిరంగసభయందు అధ్యక్షోపన్యాసమునందు తెలిపిరి. శ్రీమతి కమలాదేవిగారు దూరప్రాచ్య పరిస్థితులగూర్చి ఉపన్యసించిరి. కె. ఎస్. వెంకటరమణిగారు వై. ఎం. ఐ. ఎ. పార్లమెంటు తరపున సాంబమూర్తి కమలాదేవిగార్లకు స్వాగత మొసంగిరి.

కమలాదేవిగారు

ఇటీవలనే ప్రపంచయాత్రచేసివచ్చిన శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయగారు ఇండియాయొక్క నైసర్గికపరిస్థితుల ననుసరించియు సాంప్రదాయముల ననుసరించియు ప్రాచ్యదేశములతోనే ఎక్కువ సంబంధం గలిగియుండవలసినదనియు వాటితోనే వైజ్ఞానిక సంబంధము అనేక శతాబ్దములనుండి కలిగియున్నదనియు చెప్పిరి. ప్రాచ్యదేశాలలో ముఖ్యమయినది. జాపాను. కాని జాపాను ప్రాచ్యసాంప్రదాయములను ఆదర్శములను విడచి కొన్నేండ్లనుండి భిన్నమార్గములను అనుసరించుచున్నది.

విస్తరించాలను అభిలాష

జాపాను రష్యాతో యుద్ధంలో మున్నొకసారి గెలిచినాక ప్రాచ్యదేశాలన్నింటికి ఆదర్శవంతమగు రాజ్యంగా ఉండే అవకాశం పోగొట్టుకొని సామ్రాజ్య లృష్టతో విస్తరించే చెడుమార్గము అనుసరించింది. ఈ రాజ్యక్రమణపు పోటీలో పాశ్చాత్యదేశాలకన్న జాపాను ఆలశ్యంగా ప్రారంభించింది కనుక క్రొత్తమార్గములను అనుసరించెను. వర్తకనౌకల నెక్కువగా కట్టుకొని, పరిశ్రమలను అభివృద్ధిచేసుకొని నిదేశపుమార్కెటులను ఆక్రమింపదలచింది ఎదురుగా చీనాదేశంలో అదే సమయమున 1927-35 సంవత్సరాల మధ్య అంతఃకలహాలు, సేనానాయకులు ఒండొరులపై దండెత్తడాలు జరుగుతూ వుండడం చూచి, దానిపై దండెత్తి సులభంగా మింగేదామనుకొంది. కాని చీనాప్రజలు స్థిరసంకల్పంతో, అసమానమైన ఓర్పు త్యాగములతో జాపాన్ని ఎదిరించి, జాపానికి ఆశాభంగం కలిగించింది జాపాను ఆయుధసామగ్రికి, పరిశ్రమల అభివృద్ధికి యితరదేశాలపైనే ఆధారపడియుంటుంది. అమెరికా, బ్రిటనులు, పెద్దప్రజాప్రభుత్వములు సహాయంచేయకుండినచో చీనాపై యుద్ధం జాపాను అనుకొనలకు మించి చేయజాలకుండును. నేడు జాపాను చీనాబురదలో దిగబడిపోయింది. ముందుకు పోజాలదు. వెనుకకు మరలలేదు. చీనా నిరోధంవలన, యుద్ధంఖర్చులు పెరుగుటవలన జాపానులో ప్రజలు చాలకష్టపడుతున్నారు. జీవితప్రమాణం తగ్గిపోయింది. చీనాయొక్క అద్భుతమైన నిరోధశక్తిమాన్యే, ఆ యుద్ధసహాయంలేని ప్రజల మనోనిశ్చయం ధైర్యం యుండర, ఎంతటి సైనికశక్తియైన నిగుపయోగమని రుజువుకాగలదు. యూరోపులో యిన్ని దేశాలు యింతసులభంగా పడిపోవడానికి కారణం ఆ దేశప్రజలకు మనోధైర్యం లేకపోవడమే కారణం. అందుకే ఆయుధాలులేకున్నా, మనప్రాచ్య దేశీయులు పాశ్చాత్యదేశీయులకన్న మేలనుకోవచ్చును. నేటి యూరోపుపరిస్థితులు జపానుకి వరప్రసాదంగా లభించినవి. జపానికి సముద్రమునందలి రక్షణలేని చిన్న దేశాలు, ఇండో చీనా తాయిలాండు వంటివి జాపానువంటి బలవత్తర దేశాలకు మంచి ఆకర్షణలుగా వున్నాయి. ఫిలిప్పైనువంటి దీవులలో జాపానుకి అనుకూలాభిప్రాయం ప్రబలుచున్నది. ఆచిన్నదేశాలన్నింటికి దూరపు రాజ్యాల అధికారంకన్న చేరువ జాపాను అధికారం ఎందుకు మేలు కాదా అను అనుమానాలు కలుగుచున్నవి. జపానువంటి దేశాలలో కొండలు పిండిచేస్తాను చేటుటువంటిమహామంత్రులు వున్నారో కాదో వంటివారు మరునాడేమవుతారో తెలియదు. క్షణంలో మంత్రివర్గాలుమారుతూవుంటాయి. నాయకులు మారిపోతూ వుంటారు. దానికంతా వారి రాజకీయ విధానం ధర్మంపై నాధారపడకుండుటే కారణం. ఇండియాలో నాయకుల నాయకత్వం 20 సంవత్సరాల వరకూ మారకుండా వుండబట్టి ఇండియా యితర దేశాలకన్న స్వాతంత్ర్యం బడయుటకు ఎక్కువ అర్హతి కలిగియున్నదని నానమ్మకం. (హర్షం).

జపానుసమస్యలు

ఇపుడు అమెరికా పసిఫికు సముద్రంపై పు దృష్టిమరల్చింది గనుక జపాను పూరుకోదు. కాని తన దేశానికి అమెరికా బ్రిటనులు దిగ్బంధంచేసి సరకు రానీయకపోతే జపాను భరింపజాలదు. అందుచే జపాను అమెరికాల రాజీసంప్రదింపులు వారాలతరబడి జరుగుచున్నాయి. చివర కవి చీనాకు నష్టదాయకంగా పరిణమించినా ఆశ్చర్యం ఉండదు. తూర్పుదేశాలందు యథాస్థితి చెదరకుండా యుంచుతామని పశ్చిమ రాజ్యాలు అంటూవుంటాయి. దాని అర్థం చీనాను జపానుకి ఎరగా విడిచిపెట్టుటే. ఈ పేరుచెప్పే చీనాపై చేతులు తీసేమని జపాన్ను ఈడెనుగారు హెచ్చరించేరు. కాని ఈడెనుగారుకూడా చీనాపై చేతులు ఎందుకు తీసేరాదు? దురాశలతో కూడిన సామ్రాజ్య దేశాలు చెప్పే నీతులు వింతగా వుంటాయి. ఇండియా యిదివర కల్లా మధ్యధరా సముద్రదేశాలతో చేర్చబడి, అనటి రక్షణ విధానాలకే ఇండియా సహాయ సంపదంతా సంపబడుచుండెను. ఇపుడు ఒక్కసారిగా ఇండియా తూర్పుదేశం అయిపోయింది. పసిఫికు రంగం దేశాలతో చేర్చబడి, వాటి ఆర్థిక విధానంతో ఇండియాను ముడిపెట్టి క్రొత్త విధానం తయారు చేయుచున్నారు. ఆర్థికమైతేనేమి, రాజకీయ మయితేనేమి, వలసలయితేనేమి అన్ని సామ్రాజ్య కాంక్షతో కూడిన యేర్పాటులే. అని కమలాదేవిగారు చెప్పిన పిదప,

హాంగుకాంగు బ్రిటిషు రేవగుటచే తన కను స్టీమరులలోనుండి కదలనివ్వకుండా చేసిన నిర్బంధములు, మలయా, కొలంబో రేవులందెక్కడ దిగకుండా చేయడం, స్వతంత్ర దేశాలవారికి ఆశ్చర్యము కలిగించేవనియు, సిలుపైపైనుండే వులో దిగగానే అక్కడ స్వతంత్రదేశ పరిస్థితులు వేరుగా నున్నాయనియు, ఆయుధాలైనా లేని ఒక్క స్త్రీ బ్రిటిషు సామ్రాజ్యాన్ని తల్లక్రిందులు చేసేస్తుందా యని అనటివారు తనపైన నిర్బంధాలగూర్చి వినిఆశ్చర్యపోయిరనియు, ఆమె చెప్పెను. అదంతా అహింసా తత్వంయొక్క మహిమయని ఆమెబోధించెను. ఇండియాలో స్వాతంత్ర్యోద్యమము తప్పక క్రొత్త విధానం తెచ్చిపెట్టగలదనియు స్వాతంత్ర్య సంపాదనకు ఎల్లరు పాటుబడవలెననియు ఆమె కోరెను.

సాంబమూర్తిగారు

అధ్యక్షులు సాంబమూర్తిగారు ఉపన్యసిస్తు, ప్రస్తుతం 40 కోట్లమంది భారతీయులను పాలితులుగా స్వాతంత్ర్యం లేకుండా వుంచుటే ప్రాచ్యదేశాల ప్రస్తుత భయానికి కారణమనియు, ఇండియా స్వతంత్రంగా ఉండియుంటే జాపానుకి ప్రక్క బెదురుగా నుండేది, జాపాను తోకైనా ఆడించుటకు వీలులేకుండా ఉండేదనియు చెప్పిరి. ఇపుడైనా ఇంగ్లాండు కళ్లు తెరచి ప్రపంచ వ్యక్తులందరిలో మేటియగు మహాత్మాగాంధిగారిఆశీర్వచనములను బడయవలె ననియు కోరిరి. (దీర్ఘహర్షము) ఇండియా స్వతంత్రం త్వరలో అనుభవించగలదని తా నెపుడూ ఆశిస్తూవుంటానని యు, దేశీయులందరూ అట్టి ఆశలతోనే కృషిచేస్తే తప్పక జయించగలమనియు, చర్చిల్ త్వరలో ఇండియాయొక్క స్వాతంత్ర్యహక్కు నుగుర్తించాలి, లేకుంటే బలవంతంగా గుర్తించవలసి వస్తుందనియు చెప్పిరి.

స్వతంత్ర భారతదేశం ప్రపంచమంతకు మేలుచేయగలదు. రూజువెల్టుకి అట్లాంటికు చార్టరునందు సంతకం చేయుచున్నపుడు ఆ విషయం తెలియును. కాని చర్చిలుగారికి ఇండియాపై అధికారం వదలడం యిష్టం లేకుండెననిరి. భారతీయులకు స్వాతంత్ర్యం యిచ్చినపిదపగాని, ఇంగ్లాండు స్వాతంత్ర్యం పేరిట యుద్ధం చేస్తున్నామని చెప్పకోజాలదు.

ప్రపంచ పరిస్థితుల ననుసరించి రాజకీయ వాతావరణం అంతా మారిపోగలదని అధ్యక్షులు తెలిపిరి.

రిఫారమ్సు కమిషనరు

మదరాసు, నవంబరు 11:—

ఇండియా ప్రభుత్వం రిఫారమ్సు కమిషనరు ఎం. వి. హాప్సనుగారు నిన్నను మదరాసువచ్చి, గవర్నరుగారి అతిథిగనున్నారు. నేడు మధ్యాహ్నము ప్రభుత్వకార్యాలయమునకు వచ్చిరి. వీరిపుడు మదరాసు వచ్చినదియు, ఎవరెవరిని చూచుచున్నది రహస్యంగా ఉంచబడుచున్నది.

వెంటనే బయలుదేరుటకు

మేలైన దీపపుకాంతికి

MAKE INDIA STRONG BUY DEFENCE SAVINGS CERTIFICATES

Exide BATTERIES

MAKE INDIA STRONG BUY DEFENCE SAVINGS CERTIFICATES

కారును స్టార్టుచేయుటకు మరియు లైటుకు.

Local Agents:

THE GENERAL ELECTRIC CO., (INDIA) LTD.

MAGNET HOUSE,

Mount Road, Madras & at Bangalore, Coimbatore & Hyderabad.

Ex 647A



గొప్పగా ప్రసిద్ధిజెందిన సర్వీస్

గొప్పగా ప్రసిద్ధి జెందిన సర్వీస్ ఆర్డరు, 1886 లో ప్రారంభింపబడినది. అది బంగారముతో చేయబడిన క్రాసు బిల్ల. తెల్లగా ఎనామిలు చేయబడి, చుట్టూ బంగారుపోత పోయబడి, నీలము అంచుగల మెరైన రిబ్బనుతో మెడచుట్టు కట్టబడును. కేవల యుద్ధరంగమునగాని, అగ్నిలోగాని, ధైర్యసాహసములతో పని చేసి, అధికారులచే పేర్కొనబడిన రాయల్ నేవీ, సైన్యము, రాయల్ మరైన్సు, రాయల్ వైమానిక దళములందలి ఉద్యోగులకు యీ క్రాస్ బిల్ల బహూకరింపబడును.

DUNLOP Fort

Dunlop

డన్‌లప్ ఫోర్టు టైరు మీది బిరుదాంకితము

సుప్రసిద్ధమైన టైరు ప్రయోజనమును విశదపరచును

DK 237

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి శుక్లమును నిలిపి, పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములబిగి, రతి దారుఢ్యమును గలిగించును. సీసా 1-కి రు. 2-8-0 పోస్టేజితో.

పి. ఆర్. మెడికల్‌హాల్, రామచంద్రపురం, తూర్పుగోదావరి.

గంటల పంచాంగం

శ్రీ వృష సం॥ కార్తీక బ॥ నవమి 1941సం॥నవంబరు 13 గురువారం

సు॥ న సా 4-9 మ ప 12-36 వర్జ్యం రా 8-34 మొ 10-9 కు.

బ॥ దశమి నవంబరు 14 శుక్రవారం

సు॥ ద ప 8-14 పుబ్బ ప 12-22 వర్జ్య రా 7-25 మొ 8-59 కు.

ఆంధ్రపత్రిక

1941 సం॥ నవంబరు 12 వ తేది

బుధవారము

తెలుగు సినిమా

ఆంధ్రదేశమున సినిమా పరిశ్రమ స్థిరపడిన దనుటకు సందియము లేదు. తెలుగుచిత్రములు కళాదృష్టి లో దక్షిణదేశమందలి ఆంధ్రేతరచిత్రముల నధిగమించి, రాను రాను ఔత్తరాహికము లగు హిందీచిత్రములతో తూలదూగ జాలియుండుట గర్వింపదగిన విషయమే. ఈపరిశ్రమ ఆరంభమైన దినములలో తెలుగు చిత్రములు గడించి పెట్టినంత ధనమును ప్రస్తుతము తెలుగుచిత్రములు ఆర్జింప లేక పోవుటయం దాశ్చర్యమేమియు లేదు. సినిమా కళయే నూతన మగుటవలన తర, తమ భేదమును పాటింపక మొదటిదినములలో ప్రేక్షకులు వేలము వెత్రిగ సినిమా చిత్రములను చూచుచు వచ్చిరి. క్రమేపి, ప్రేక్షకుల యభిరుచులు మార జొచ్చినవి. సినిమా ప్రేక్షకుల విచక్షణజ్ఞాన మతిశయించినది. అందుచే, వెనుకటికంటె ప్రజ లిప్పుడు తెలుగు చిత్రములలో ఉన్నతకళాప్రామాణ్యము నాశించుచున్నారు. ఈ మెట్టెక్కలేని చిత్రములు ప్రజాదరణకు పాత్రములగుట లేదు. కొందరు పరిశ్రమదారు లీవిధముగ నష్టపడుట తాత్కాలికముగ పరిశ్రమకు కొంత చిక్కయినప్పటికిని కళాశాదృష్టితో చూచిన ఈ పరిస్థితికి ఎంతమాత్రమును విచారించవలసినదని లేదు.

ఇక, ఈ పరిశ్రమను అభివృద్ధి చేయుటకు మార్గము లెవ్వియో మొన్న ఆంధ్రవిజ్ఞాన మహోత్సవముల సందర్భమున ప్రఖ్యాత తెలుగు సినిమాపారిశ్రామికులు కొందరు చర్చించి యుండిరి. ఉత్తమ కళా విశిష్టములగు చిత్రములు సామాన్య జనాదరణకు పాత్ర మగుట లేదనియు, అందువలన తాముపెట్టిన పెట్టుబడికే మోసముకలుగుచున్నదనియు పలువురు ప్రొడ్యూసరుల నోట విన్నుచున్నాము. మరల వీరే ప్రేక్షక జనాభిరుచులు అభివృద్ధి చెందవలెననియు పల్కుచుందురు. కళాప్రావీణ్యము గల చిత్రములను తయారు చేయక, నీచజనరంజనమునకే ఎల్లప్పుడు ప్రయత్నించుచుండినదో ప్రజాభిరుచులు బాగుపడు టెట్లు? అదియును గాక, ఉత్తమ కళకు జనరంజకత్వము లేదనుకొనుట భ్రమ తప్ప నిజము కాదు కాబట్టి, శ్రీ రామగోపాల్‌గారు చెప్పినట్లు ధనాగమబుద్ధితో అసంబద్ధములను, అపభ్రంశములు నగు విషయములను చిత్రములలో ప్రవేశపెట్టుటకు ప్రొడ్యూసరులు లోబడరాదు.

సినిమాకుగాని, నాటకమునకుగాని కథయే ప్రాణము. ఫిలిములో ప్రేక్షకుల దృష్టి నాకర్షించు ఇతరమైన అంశము లెన్నియున్నను కథబాగుండనిచో నవి యన్నియు శవమునకు చేసిన శృంగారమే యగును. కావున విమర్శకులు కథావిషయమునకు ఎక్కువ ప్రాముఖ్య మిచ్చుచున్నందుకు ఫిలిం నిర్మాతలు సంతసింపవలెనేగాని గునియవలసిన కారణ మెంతమాత్రమును కనుపించదు.

మంచికథలు కావలెనన్నచో, ప్రొడ్యూసరులు మంచికథకుల నాకర్షించవలెను. ప్రస్తుతము ఒక్కొక తరకిచ్చువేతనములో నాల్గనవంతైనను కవికి ముట్టచెప్పటలేదు. అట్టి స్థితిలో ప్రొడ్యూసరులు మంచికథకుల నాకర్షించలేకపోవుట వింత కాదు. ఫిలిం నిర్మాతలకును, కథకులకును సహకార మెక్కువ కావలెనన్నను, కవులకు విలువ హెచ్చవలెనన్నను ఫిలింరచయితలందరు నొక సంఘముగ నేర్పడవలెను.

లలితకళలందు ఆంధ్రులు తమ వ్యక్తిత్వమును స్థాపించుకొనిరనుట నిస్సంశయము. సంగీతమునం దాంధ్రులు ఆదినుండి కర్ణాటకసంప్రదాయమునే అనుసరించుచుండి రనుట సుప్రసిద్ధము. పదునాల్గవ శతాబ్దమున స్థాపింపబడిన కర్ణాటక సామ్రాజ్యముతో కర్ణాటక సంగీతము దక్షిణదేశమున స్థిరముగ బాదుకొనెను. త్యాగరాజునకు పూర్వమే సంగీతలక్షణ గ్రంథములు రచించిన తెలుగువా రెందరోగలరు. పదకొండవ శతాబ్ద ప్రాంతముననే 'మానసోల్లాసమను' సంగీతగ్రంథము చాళుక్యరాజగు సోమేశ్వరునిచే రచించబడెనని ప్రతీతి. ఇక కర్ణాటక సంగీతమునకు భిక్షపెట్టియమరఖ్యాతి నార్జించుకొనిన త్యాగయ్యగా రాంధ్రులని చెప్పనక్కరలేదుకదా? జానపద సంగీత మొక ప్రత్యేక సంప్రదాయము కాదు. అన్ని రాష్ట్రములందును, అన్ని దేశములందును జానపద సంగీతము లేకపోలేదు. కావున, అనేక శతాబ్దులనుండి సంప్రదాయముగ వచ్చుచున్న కర్ణాటక సంగీతమును మాతృకగా బెట్టుకొని నాటక, సినిమారంగముల కుపకరించు ఆధునిక సంగీత విధానమును ఈ కళయందు ప్రతిభావంతులగు వారు కల్పించుట యుక్తమే. ఇంతకును, సినిమాకుపకరించు సంగీతము కేవలము శాస్త్రీయముగ నుండక పోయినను ఏ సంగీతము హృదయంగమముగ, రసానుకూలముగ, భావస్ఫోరకముగ నుండునో దానినే యనుసరింపవచ్చును.

తెలుగుదేశమున తెలుగు చిత్రములకు గల వ్యాప్తి పరిమితమగుట వలన, మన ప్రొడ్యూసరులు ప్రస్తుతము ఫిలిములకై వెచ్చించు ద్రవ్యమునకు తగిన లాభములను బడయలేకున్నారు. తెలుగు చిత్రములు కళావిషయమునహిందీచిత్రములతో తులదూగజాలినందునను, తెలుగు తారలు తమిళచిత్రములలో తమ ప్రజ్ఞావిశేషములను ప్రకటించుకొనగలుగుటచేతను ఆంధ్ర ఫిలిం నిర్మాతలు తెలుగుతోబాటు, అరవము హిందీ మొదలైన భాషలలో కూడ చిత్రములు తయారుచేసి తమ చిత్రములకు అఖిలభారతవ్యాప్తిని కలుగజేయు విషయము నాలోచింపదగును. ఇందులకు ముఖ్యముగ శ్రీ రామబ్రహ్మంగారు చెప్పినట్లు ఆంధ్రులకు ఆధునికమైన స్టుడియో యొకటి ఏర్పడుట ఆవశ్యకమే.

మేయరు ఎన్నిక

మదరాసు కార్పొరేషను మేయరుపదవికి నిన్న జరిగిన యెన్నికలలో వి. చక్కరైచెట్టిగారు యేకగ్రీవముగ నెన్నుకొనబడినందులకు అభినందింపవలసియున్నది. కార్పొరేషనునం చిరకాలముగ సభ్యులుగ నున్న వారిలో చక్కరైగారు ప్రథములు. వీరు న్యాయతః చాలకాలముక్రిందనే మేయరుపదవి నలంకరింపవలసినది. కాని, మేయరు ఎన్నికల్లగురించి యేర్పరుచుకొనిన ఆచారము వలన, వీ రింతవరకును ఆ పదవి నందజాలకపోయిరి. ఆ యాచారము ప్రకారము, ప్రతివత్సర మొక్కక్క మతమునకును సంఘమునకును సంబంధించిన సభ్యుడు మేయరుపదవి కెన్నుకొనబడవలెను. ఆ విధముగ క్రైస్తవ, ఐరోపియను, ఆంగ్లో హైందవసంఘములకు సంబంధించిన సభ్యులకు ఎనిమిది వత్సరముల కొకతూరి మేయరుపదవి లభించును ఎనిమిది వత్సరములకు పూర్వము వీరిలో యూరపియను ప్రతినిధికి మేయరుపదవి లభించెను. ఈ సారి, తమలో భారతీయ క్రైస్తవుల కీస్థానమును వదలివేయుటకు ఐరోపియనులు అంగీకరించుటచే, చక్కరయ్యచెట్టిగా రీసారియైనను మేయరుపదవి నలంకరించుటకు అవకాశము గల్గినది.

మేయరుపదవి కీవిధమున నేర్పరుచుకొనిన సాంఘిక ప్రాతినిధ్యాచారమువలన, ప్రతివత్సర మీపదవికి, అదివరకు జరిగెడి ఆందోళన, అలజడి చాలవరకు ఇపుడు తగ్గెనను విషయము నంగీకరింపక తప్పదు. కులతత్వములు విశేషముగ వ్యాపించియున్న ఆ రోజులలో నీ సంప్రదాయము, చాలమందికి విముక్తిమార్గము నేగనుపించెను. కాని,స్థిరమగు జాతీయ భావమును పెంపొందించుటకుమాత్రమిది ప్రతిపంథక మని అంగీకరింపక తప్పదు. చక్కరైచెట్టిగారివంటి వారు గూడ, కులతత్వములపై నాధారపడిన ఈ సాంప్రదాయమును సవరింపవలసిన సమయము వచ్చినదని గుర్తించుట సంతోషదాయకము. క్రైస్తవులవంటి విద్యాధిక మగుసంఘమునకు, పదహారు వత్సరముల కొకమారుదప్ప ప్రాతినిధ్యము లభింపకుండుట న్యాయము గాదని చక్కరైగారు ఖండించిరి. సంఘములబట్టియు, వాని జనాభాలను బట్టియు ప్రాతినిధ్యము నిర్ణయింపబడుచుండువరకు చక్కరైగారు దెలిపిన లోపము అనివార్యము. వర్ణమత విచక్షణ లేకుండ, అర్హతను బట్టి మేయరు పదవిని అధివసించుటకు వీలుండవలె ననిన యెడల నీ సాంఘిక ప్రాతినిధ్యసిద్ధాంతమును విడనాడవలసి యుండును దీనికి బదులు దీర్ఘకాలముగ సభ్యులుగ నున్నవారి కాపదవిని ఒసగు నాచారము నేర్పరుచుకొనుచో అందరకును మేయరుపదవి నధివసించు గౌరవము లభించుటకు వీలుండును. మేయరుపదవి, కార్యనిర్వాహణాధికారముతో గూడిన స్థానికసంస్థల అధ్యక్షపదవి వంటిది గాదు. మేయరుకు గూడ కొన్నిప్రత్యేకాధికారము లున్నను—అది చాలవరకు గౌరవచిహ్న మగుపదవి. సభాకార్యక్రమమును నిష్పాక్షికముగ నిర్వహించుటయే, మేయరు విధులలో ప్రధానమైనది అందుచే పాక్షికవిభేదములు గూడ, చిరకాలముగ సభ్యులుగ నున్నవారి కీపదవి నొసగు నాచారము నేర్పరుచుకొనుటకు, ప్రతిబంధకముగ నుండజాలవు. కనుక, భారతజాతీయైక్యతకు చీడపురుగుగనున్న కులతత్వములను, మేయరు యెన్నికల సంప్రదాయమునుండి తొలగించుటకు చక్కరైగా రీపదవియందున్న కాలమున కృషిసల్పుచో దేశమునకు గొప్ప సేవజేసినవా రగుదురు.

రాయలసీమ గ్రామోద్యోగుల మహాసభ

శ్రీ హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షత

గ్రామోద్యోగుల బాధ్యతలు, కష్టముల వివరణ

"గ్రామసేవ" పత్రికాస్థాపన నిర్ణయము

(స్వకీయవిలేఖరి)

ఆదవాని, నవంబరు 10:—

తృతీయ రాయలసీమ గ్రామోద్యోగీయుల మహాసభలు ఆదోనిలో 7, 8, 9 తేదీలందు జయప్రదముగా జరిగినవి. శ్రీ హరిసర్వోత్తమరావుగారు తమ అధ్యక్షోపన్యాసమున గ్రామోద్యోగులు తమహక్కులను స్థిరపరచుకొని బాధ్యతలను గుర్తించి సంచరించవలెనని యుద్బోధించిరి.

7 వ తేదీ శుక్రవారము ఉదయము 8 ఘంటలకు నాయకుల విడిది బంగళాయందు శ్రీ కలుదేవకుంట శివారెడ్డిగారి అధ్యక్షతను రాయలసీమ గ్రామోద్యోగీయుల కేంద్ర సంఘ విషయనిర్ణయసభ ప్రారంభమయ్యెను. చిత్తుతీర్మానముల గూర్చి చర్చ జరిగినది. మిత్రుల పరిచయములు ప్రస్తావనలు జరిగినవి.

మరల మధ్యాహ్నము మూడు ఘంటలకు శ్రీ దొడ్డఘట్ట- వెంకటరావుగారి అధ్యక్షతను గ్రామసేవపత్రికనురాయలసీమ గ్రామోద్యోగుల సంఘము తరపున స్థాపించు విషయమై బహిరంగసభ జరుపబడెను. అధ్యక్షులవారు పత్రికోద్దేశముగూర్చి- స్థాపనోద్దేశ్యము-వ్యాపకతను- గూర్చి విపులముగ నుపన్యసించిరి. అనంతరము ఆహ్వాన సంఘాధ్యక్షులు- శ్రీ శివారెడ్డిగారును - కార్యదర్శి శ్రీ ఎ. ప్రహ్లాదరావుగారును పత్రికావశ్యకతను గూర్చి ముచ్చటించిరి.

"గ్రామసేవ" అను పేర పత్రిక ఆదోనిలో స్థాపించుటకు తీర్మానించిరి.

శ్రీ అరికెర భీమరెడ్డిగారు పత్రిక కు ప్రధాన పోషకులుగా ఉండి రాయలసీమ యందంతటను విరివిగా పత్రికా ప్రచారము గావించుట మొదలగు ముఖ్య తీర్మానములు గావింపబడినవి.

సాయంకాలం- అయిదుజిల్లాల ప్రతినిధులు దాదాపు 120 మంది పరస్పర ఇష్టాగోష్ఠి విందులో పాల్గొనిరి—

మహాసభ

8 వ తేదీ ఉదయము 10 గంటలకు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారిని స్టేషను నుండి మంగళవాద్యములతో విడిది బంగళాకు మోటారుకారునందు ఊరేగింపుతో గొని వచ్చిరి.

భోజనానంతరము మధ్యాహ్నము ఒక గంటకు ప్రభాకరటాకీసునందు సభప్రారంభమయ్యెను.

శ్రీ విద్వాన్ తొగర్చేటి భాస్కరశాస్త్రిగారు దైవప్రార్థనము గావించిన పిమ్మట, శ్రీ ప్రహ్లాదరావుగారు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారిని అధ్యక్షులుగ నెన్నుకొని పుష్పమాలాలంకృతులను గావించిరి.

పిమ్మట ఈసంఘమునకు సేవజేసిన మానేపల్లి సంజీవరెడ్డిగారిని ప్రశంసించిరి.

ఆహ్వానసంఘాధ్యక్షులైన కె. శివారెడ్డిగారుపన్యసించుచు గ్రామోద్యోగుల హక్కులను వివరించి పంచాయతీబిల్లును ఖండించిరి.

శ్రీ రిమైర్డు డిప్టీకలెక్టరుగారగు హరికృష్ణనాయుడుగారు సభను ప్రారంభించుచు ఈ గ్రామోద్యోగులు ప్రభుత్వమునకు అంతటికి మూలాధారులనియు పంచాయితీ బిల్లులో గ్రామాధికారులు లేనిదే వృద్ధికాదని చెప్పిరి.

అంత కేంద్రసంఘ కార్యదర్శి శ్రీ వెంకటశేషగిరిరావుగారు వార్షిక నివేదికను సమర్పించిరి. ఈసభ తొలుత నెమగొండలో ప్రారంభమై 5 జిల్లాల ప్రచారము గలిగి ఇప్పటికి నేటికి 26 సభలును 6 ప్రత్యేక సభలును 2 మహాసభలును జరిగినవనియు, ఈసంఘమునకు 46 మంది ప్రచారకులు గలరనియు 222 రూపాయలు వసూలు అయినవనియు తగినంత మూలధనము చేకూర్చవలయు ననియు, ఈ సంఘమును ప్రభుత్వమువారు ఆమోదించిరనియు పై అధికారులు రెడ్డి, కరణాలకు బెట్టు కష్టములు చాలమట్టుకు నివారింప వలయుననియు అందు దెలుపబడెను.

సందేశములు

శ్రీ బళ్లారిజిల్లాకలెక్టరు దొరవారును, శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారును, వకీలు లింగారెడ్డిగారును, రాయసం, ఉపేంద్రరావుగారును. తాము ఈసభకు రాజాలనందులకై తంతెమూలకముగ నంపిన సందేశములు సభలో జరుపబడెను.

ఈ సభకు మిక్కిలి సేవజేసిన అరికెర భీమారెడ్డిగారిని పుష్పమాలాలంకృతులు గావించిరి.

అధ్యక్షోపన్యాసము

మహాసభాధ్యక్షులగు శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు తమ యుపన్యాస సందర్భమున నిట్లు జెప్పిరి:—

గ్రామాధికారులే గ్రామప్రతినిధులు

గ్రామమే ప్రజాప్రభుత్వమునకు మూలము. గ్రామాలు పూర్వము ఎట్లుండినవి, ఇప్పుడెట్లున్నవి, విమర్శించి హక్కులు అడుగవలెను. రాజకీయముగాని, ఆర్థికముగాని, సాంఘికముగాని విమర్శింపవలెను. పూర్వము గ్రామాలు సర్వస్వతంత్రములై సులభము మైన గ్రామజీవితాన్ని గడపుచు, అక్కడనెపంటలు పండించుకొని, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి రైతు, బ్రాహ్మణాది చతుర్వర్ణములు ఎవరి వృత్తులు వారుచేసుకొని హాయిగా ఉండేవారు. పూర్వము రాజులు, పాడుపాలు ఎందరో యేలినారు. ఒక అక్బర్ తప్ప యితర రాజులు ఎవరు మతములలోను, వృత్తులలోను జోక్యముకలిగించుకోలేదు. గ్రామాల్లో అందరు సమర్థులే. పెద్ద రైతు గొప్పవర్తకుడు, పురోహితుడు వీరే గ్రామ పెద్దలుగా ఉండేవారు. వీరందరు గ్రామాధికారులకు సహాయులై పంచాయితీ చేసేవారు.

"మేము గ్రామోద్యోగస్థులము, చిట్టాలు మా స్వారీ వ్రాస్తామంటే ఈ పనియోగం లేదు. మీరు అన్నింటికి సిద్ధంగావాలి. మీ స్థానం మీరు నిశ్చయించుకోండి. మీరు మీ ఓట్లను సరియైన పద్ధతిలో ఉపయోగించండి. అందరు కలసి మెలసి ఉండడమే ప్రజా పరిపాలన. ఉద్యోగస్థు లందరును సహోదరులే గాని అధికారమాత్రంచేత అధికులుగాదు. అందరు చేరి పరిపాలన మొనర్పవలెను. మీకు పరంపరగా వచ్చినహక్కు అనగా మీ నాయకతత్వము. ఈ గౌరవోద్యోగము వంశపరంపరగా వచ్చినది. అది నిలిచినది. మీరు గ్రామానికి పనికివచ్చే ఉపయోగపడే అంశంలో పుట్టినదానివల్ల మీకు హక్కు ఏర్పడింది. మరికొన్ని రీతులతో హక్కుపోవుచున్నది. పరీక్ష కాలేదని, వయస్సు లేదని కొన్నికొన్ని కారణములచేత హక్కుపోవుచున్నది. మీ హక్కును నిలుపుకొనుట మీ చేతిలోని పని. గ్రామాధికారుల్లో అందరికి సమానమైన హక్కుగలదు. వంశపరంపర వచ్చినది గనుక అధికారరీత్యా కోరండి. ఏరోజు ప్రజాపాలన వచ్చునో ఆరోజు గ్రామములో అందరు సమానమైన హక్కుగలిగివుంటారు. పూర్వము ఎట్లు మర్యాద కాపాడినారో ఇప్పుడును అట్లే కాపాడండి. ప్రజాసేవచేయండి. గ్రామ పంచా

(6 వ పేజీ చూడుడు)

★ వ్యాఖ్యలు-విమర్శలు ★

ఇంగ్లీషులో ఒక చక్కని సుభాషితం వాడుకలో ఉంది. "కొందరిని ఎల్లకాలం మోసంచెయ్యగలం. అందరిని కొంతకాలం మోసం చెయ్యగలం. కాని అందరిని ఎల్లకాలం మోసంచెయ్యలేము." నేడు కాకపోతే రేపైనా నిజం బయటపడుతుంది. విదియనాడు కన్పించని చంద్రుడు తదియనాడు కన్పించడా? అందుకనే మనవాళ్లు నిజం నిలుకడ మీద బయటపడక తప్పదన్నారు.

* * *

గవర్నరులు, వైస్రాయిలు మనపట్టణాలకు వస్తేముందుగానే కార్యక్రమం నిర్ణయిస్తారు. వారికి సమర్పింపబోయే సన్మాన పత్రాలు స్వాగతపత్రాలు ప్రతులుకూడా ముందుగానే దాఖలు చేసికోవాలి. వారు మనపట్టణానికి విచ్చేసే ముందు పట్టణంలో ఏయేభాగాలు, ఏయే భవనాలు, ఏయేసంస్థలు వారు చూడవలెనని కార్యక్రమంలో నిర్ణయింపబడిందో వానినన్నింటిని చక్కగా అలంకరించి గవర్నరుగారు మెచ్చుకొని ఆనందించేటట్లుగా చేసి మెహర్బానీలు పొందడం, గవర్నరుగారిచేత విశిష్టర్ల పుస్తకంలో చక్కని సర్టిఫికెట్టు వాయించుకోవడం పరిపాటి అయింది.

* * *

ప్రతివిషయంలోను ఇటువంటి కపటనాటకం పెద్ద అధికారులు వచ్చినప్పుడు చేస్తున్నారు. ఈవిషయం ఆగవర్నరులకు అధికారులు తెలియడానికి అవకాశంలేదు. ఒక ఊరికి ఒకపర్యాయము గవర్నరు వస్తే ఆ ఊరిలోని ఆస్పత్రిని గవర్నరు చూడడానికి వస్తాడని ముందుగానే తెలుస్తుందిగదా. ఆస్పత్రిలోని రోగులకందరకుచక్కని జంపఖానాలు తెప్పించి పక్కలువేయించి రోగులను ఆ రోజున చాలా శ్రద్ధగామాచి, గవర్నరుగారు వచ్చివెళ్లనతర్వాత, ఆ రోగులకు ఇచ్చిన మెత్తలు జంఖానాలు దుప్పట్లు తీసి తిరిగి భద్రంగా దాచి ఉంచడం జరిగిందనుకోండి. ఈ సంగతి గవర్నరుకు ఎట్లా తెలుస్తుంది? "ఆస్పత్రిలో రోగులకుసౌకర్యాలు బాగానే ఉన్నాయి. మ్యునిసిపాలిటీవారు ఆస్పత్రిని బాగానే నిర్వహిస్తున్నారు. అని సర్టిఫికెట్టు వ్రాసి వెళ్లిపోతాడు." ఆసర్టిఫికేట్ల మూలంగా ప్రభుత్వ ద్రవ్యసహాయాలు అనేకం పొందవచ్చు.

* * *

"రేపు స్కూళ్ళతనిఖీకెస్తాడుగనుక పిల్లలందరు మంచి చొక్కాలు, దుస్తులుతొడుక్కొనిరావాలి" అనిస్కూలు హెడ్మాష్టరు బడిలో పిల్లలకు ముందుగా నోటీసులు పంపించడం ఆచారంగా ఉండేది. పూర్వం ఇంగ్లండులో అనాథ బాలబాలికలను పోషించే దీనజన శరణాలయాలలో అనేక అక్రమాలు జరుగుతూఉండేవి. ఆ పిల్లలకు ఆ శరణాలయాధికారులు సరిగా ఆహారం పెట్టేవారుకారు. తనిఖీదార్లు వచ్చినప్పుడు మాత్రం ఆ పిల్లల బుగ్గలు రక్తపుష్టిగా గులాబిరంగుగా ఉన్నట్లు భ్రమింపజేయడానికి, బుగ్గలు నలిమి మెలియబెట్టి కందగడ్డవలె ఎర్రబారునట్లుగా చేసి ఆ పిల్లలను తనిఖీదార్లకు చూపించేవారు.

* * *

"ఇటువంటి కపటనాటకం ఇటువంటి బోగం వేషాలు ఇటువంటి మెరమెచ్చులు పూతమెరుగులు చేసి ఎందుకిట్లా నన్ను మోసం చేస్తారు?"అని సంయుక్తపరగణాల గవర్నరు ఆనస్ సర్ మారిస్ హాలిట్‌గారు సంయుక్త పరగణాలలోని హోర్డాయి తాలూకాలోని భడైనాగ్రామవాసులతో స్పష్టంగా కట్టె విరిచినట్లుగా చెప్పారు.

* * *

గ్రామోద్ధరణ పద్ధతులుకొన్ని ఆగ్రామంలోఅమలుపరచబడుచున్నందువల్ల ఆగ్రామం చూడడానికి గవర్నరువెళ్లాడు. "గ్రామవీధులలో ఊడ్చిన చెత్తచెదారంపోయుటకు కొన్ని గోతులను అక్కడక్కడ త్రవ్వివుంచారు. కాని ఆ గోతులు చెత్తతో నింపబడి లేవు. ఇవి గవర్నరును మెప్పించడానికి తవ్విన తాజాగోతులుగా ఉన్నాయి" అని గవర్నరు నిందించాడు.

"నన్ను మెప్పించడంకోసమే మీరుసేడు యీ గ్రామవీధులన్నీ తుడిచి ఉంచారు. నన్ను మెప్పిస్తే మీకు ప్రయోజనంలేదు. ఈ గ్రామోద్ధరణోద్యమం గ్రామస్థులబాగుకోసం ఉద్దేశింపబడింది. కనుక గ్రామస్థులకు ఈ ఉద్యమంవల్ల ప్రయోజనంలేకపోతే, ఈఉద్యమాన్ని మానుకుంటే ఉత్తమం, మాయాలు దినాలలో మీ గ్రామవీధులు ఎట్లాఉంటున్నాయో చూడడం కోసం నేను వచ్చాను" అని గవర్నరు చీవాట్లు పెట్టాడు.

* * *

ఈ గ్రామోద్ధరణకేంద్రంలో గవర్నమెంటుకు జవాబుదారీగా పని చేస్తున్న ప్రముఖులదే యీ కపటనాటక మంతా. ఈ చీవాట్లన్నీ వారు తినవలసిందే. సర్కారువారి ఉద్యోగులద్వారాజరుగుతున్నగ్రామోద్ధరణ ఎట్లా ఎంత జవాబుదారీగా జరుగుతున్నదో చూడడానికి ఇది యొక నిదర్శనంగా ఉంది.

సేవాగ్రామంలో మహాత్ముడున్న, ఇతర గ్రామకేంద్రములలో కాంగ్రెసు సేవకులున్న ఎంతపటుదలతో ఎంత దేశాభిమానంతో గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారో, గవర్నరుగారు చూస్తే ఇంకా చాలా సత్యం బయటపడుతుంది. దేశంలో మహాత్ముని ప్రబోధప్రభావం ఎటువంటిదో బోధపడుతుంది. ప్రజానాయకత్వానికి కాంగ్రెసు నాయకుల అర్హత ప్రజాసేవపు బోధపడుతుంది.

* * *

సంయుక్తపరగణాల గవర్నరుగారు నిర్వహించిన ధర్మసూత్రమునే భారతదేశమంతటికి వర్తింపజేస్తే మరీ మంచిది. భారతదేశ నిజపరిస్థితులను ఉన్నవి ఉన్నట్లుగా బ్రిటిష్ అధికారులు గ్రహిస్తేనే మంచిది. గ్రామోద్ధరణానికి మాత్రమేగాక భారతజాతీయోద్ధరణకు కూడా ఎవరు సమర్థంగా కృషి చేస్తున్నారో గ్రహించి వారికే ఆ జవాబుదారీని ఒప్పగిస్తే మంచిది. అందువల్ల ఇండియాకు ఇంగ్లాండుకుకూడా క్షేమం.

22 వ ఆంధ్రమహాసభ

విశాఖపట్టణము

సన్మాన సంఘకార్యదర్శి హెచ్చరిక

సన్మాన సంఘకార్యదర్శి యిట్లు ప్రకటన సందర్భమున దెల్పుచున్నారు:-

ఆంధ్రరాష్ట్రము అందరకును కావలసినదే. ఉత్తర సర్కారులవారును, రాయలసీమవారును కలసి యిందుకు ప్రయత్నింపవలదా? ఇట్టిచో రాయలసీమవారు ఉత్తర సర్కారులవారితో పాటు ప్రతినిధుల పంపుటకుమాఱు, ఎన్నివిధములు తెలుపుచున్నను ఇప్పటికిని ప్రతినిధులనెన్నుకొని వారిపేర్లు పంపక ఉపేక్షాభావముతో ఉండుట న్యాయమా? తాము మహాసభకు హెచ్చువచ్చితమకు అత్యావశ్యకములగు విషయములను గూర్చి మొదట పని జరుగవలెనని ఏల తీర్మానించునట్లు చేయరాదు.

ఆంధ్ర మహాసభ అఖిలాంధ్రులది కాని ఏదో ఒకభాగమువారిది కాదు. కాన అన్ని భాగములవారును వీలునంతమంది ప్రతినిధులను పంపి ఐకమత్యమును కార్యదీక్షయు చూపి దానికి తగిన బలముకలిగించి రాష్ట్రము సంపాదించి, ఎవరికి ఏ పని ముందుగా కావలెనో దానికి ప్రాముఖ్యమిచ్చునట్లుచేసుకొని క్రమముగా అందరును కలసి అన్నిపనులు నెఱవేర్చుకొని ఆంధ్రజాతి వికాసమునకు పాటుపడి, మంచిస్థితికివచ్చి భారతఖండము నసేకాక భూమండలమునందంతటను పేరును ప్రతిష్ఠయు తెచ్చుకొందురుగాక! సకలసుఖములలో ఓలలాడుదురుగాక! త్వరపడుడు! ప్రతినిధుల పేర్లు త్వరలో తెలుపుడు!

ఆంధ్రమహాసభా స్థాయి సంఘము-బెజవాడ

అర్జనైజింగు సెక్రిటరీ యిట్లు వ్రాయుచున్నాడు:—

స్థాయి సంఘ సభ్యుల సమావేశము 21-11-41 శుక్రవారం సాయంత్రము 8 గం విశాఖపట్టణములో పురమందిరమున జరుగును. సభ్యులెల్లరు తప్పకవచ్చేయ కోరుచున్నాను.

విషయములు

(1) 22 వ ఆంధ్రమహాసభలో ప్రవేశపెట్టవలసిన తీర్మానములను చర్చించుట, నిర్ణయించుట.

(2) మహాసభాచిత్తు నియమావళి చర్చించి మహాసభకు సిఫార్సుచేయుట.

(3) ఇతర విషయములు.

నెల్లూరులో విచిత్ర సంఘటన

(88)

బండిలో దాగుకొనియుండిన పోలీసులు లాఠీఛార్జి చేయుట

పలువురకు గాయాలు తగిలెను

నెల్లూరు, నవంబరు 12:—

నెల్లూరులో మూలపేటయందు నిన్న రాత్రి యొక విచిత్రసంఘటన జరిగెను ముస్లింప్రాంతమునుండి పద్దాతో కప్పబడిన నొకబండి డైక్సురోడువద్ద దేవాలయ ప్రదేశమునకు వచ్చెను. ఆ బండికి దీపాలు లేకపోయెను. బండిలో ఎవరైన తుంటరులు ఉంటారని అక్కడి నివాసులు సందేహించి బండితోలిన సయ్యద్ ఖాదరును ప్రశ్నింపగా ఏ సమాచారము తెలుప అతడు నిరాకరించెను. అటుపైని యీవార్తను నివాసులు డిప్యుటీ కలెక్టరుకు జెలిపి విచారణచేయ వలెనని కోరిరి. వారు కొందరు సాయుధులైన పోలీసు బంట్రోతులను పై విషయమును దర్యాప్తుచేయుటానికి పంపిరి. వారాబండివద్ద వచ్చి విచారణచేయబోగా లోనుండి పోలీసు బంట్రోతులు బారుచేసిన తుపాకులతో బయటికివచ్చి వెంటనే అక్కడ అరుగులమీద కూర్చొనియుండిన జనులను లాఠీఛార్జీ చేసి గాయపరచిరి. గాయపడ్డవారిలో 3 ఉపాధ్యాయులు, 1 సానిటరీ యిన్‌స్పెక్టర్‌కలరు.

సర్ స్టాఫర్డు క్రిప్సు

(88)

సోవియటులో బ్రిటిషు ప్రతినిధిగా విరమించునా?

లండను, నవంబరు 10:—

ఆంగ్లో రష్యామైత్రి యేర్పడుటతో తాను ఉండవలసినదని అయిపోయినదున సర్ స్టాఫర్డుక్రిప్సు, సోవియటులో బ్రిటిషు ప్రతినిధి యుద్యోగమును వదలుకొనునట్లు తెలియుచున్నది. (యు. ప్రె)

అమెరికా ఎంతకాలమైనను యుద్ధము చేయును

స్వాతంత్ర్యరక్షణార్థము యుద్ధములో దిగవలసివచ్చుచో వెనుకాడదు

రూజ్వెల్టుగారి సుస్పష్టమగు ప్రకటన

అమెరికా ఏనిమిషమునకైనను యుద్ధములో చేరవలసివచ్చునని విదేశాంగ సహాయమంత్రి హెచ్చరిక

జపానుచర్యలను అమెరికా యిక సహింపజాలదని నౌకాదళశాఖామాత్యుడు

యుద్ధవిరామ దినోత్సవ సందర్భమున ప్రసంగములు

వాషింగ్టను, నవంబర్ 11:—

"గత యుద్ధములో జర్మనులు జయించియుండినచో మా దేశముయొక్క స్వాతంత్ర్యమునకు భంగము కలిగెడిది. అట్టివిపత్తునుండి మా దేశమును రక్షించుకొను నిమిత్తమే మేమప్పుడు యుద్ధములో పాల్గొంటిమి. ఇప్పుడును అట్టి విపద్దశ మరల తటస్థించినది. స్వాతంత్ర్య సంరక్షణార్థము ఇప్పటి యుద్ధములో దిగవలసివచ్చుచో మా దేశ మెంతకాలమైనను వెనుకాడకుండ పోరు సాగించితీరును" అని అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులగు రూజ్వెల్టుగారు యుద్ధ విరామోత్సవ సందర్భమున నుపన్యసించిరి.

వాషింగ్టన్, నవంబర్ 11:—

గత యుద్ధవిరామమును స్మరించుదినమగు నేడు అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వాధ్యక్షులగు రూజ్వెల్టుగారిట్లుపన్యసించిరి:

"గత యుద్ధమును విరమించిన దినమును, యిప్పుడు మమ్మరమగా యుద్ధముసాగుచున్న సమయమున, కొనియాడుటలో అర్థమేమియని ప్రశ్నించవచ్చును. ఇట్లు ఆదినమును యిప్పుడు స్మరించుటలో నొప్పి విశేషము గలదు. గతయుద్ధములో ఎందుకు మనవారంతమంది పాల్గొని మరణించిరన్న సంగతిని ఈ యుద్ధసమయమునకే ఎక్కువబాగా గ్రహింపగలంగనుము. ఇప్పటియుద్ధము ప్రారంభముకాకమునుందు ఆ సంగతిని పరిశీలించి గ్రహించవలసిన ఆవశ్యకత అంతగా లేకపోయెను. మన సైనికులు గత యుద్ధములో పాల్గొనిన కారణము, అప్పుడు తటస్థించిన మహావిపత్తునుండి మన దేశమును తప్పించుటకే. అప్పుడు జయించకున్నచో మన దేశము స్వాతంత్ర్యము కోల్పోయెడిది. ఆ విపత్తు మరలనేడు మనను ఎదుర్కొనినది. తగ యుద్ధములో ఓడిపోయియున్నచో స్వాతంత్ర్యము కోల్పోయియుండెడి వారమని గుర్తించినవారే గత యుద్ధమువల్ల ఏమి లాభము చేకూరినదని అపహసించుచున్నారు. ఆ విషయము గుర్తించినవారిట్టి ప్రశ్నయడుగుటలేదు. మన సైనికులు గత యుద్ధములో నిష్కారణముగా ప్రాణము లర్పించలేదు.

అప్పుడుపోరినది, ఇప్పుడుపోరుచున్నది స్వాతంత్ర్యరక్షణకే

అప్పుడు మనము ఓడిపోయి స్వాతంత్ర్యమును పోగొట్టుకొని యుండినచో, అప్పుడు యుద్ధములో పాల్గొనినది యెందుకో, మన దేశములో ప్రతివానికిని తెలిసివచ్చెడిది. స్వాతంత్ర్యము ఎందుకవసరమో, స్ఫుటముగా గోచరమయ్యెడిది. స్వాతంత్ర్యమును పోగొట్టుకొన్నవారికిగాని స్వాతంత్ర్యపు రుచి బాగా తెలియదు. పరాధీనతను నిరంకుశత్వమును అనుభవించిన వారికిగాని వాటివలనకలుగు బాధలు తెలియవు. మనము గతయుద్ధములో విజయమందితిమి గనుక, ఆ యుద్ధములో ఓడియున్నచో పరాధీనత అనుభవించుచుండెడివారమన్న సంగతి మనలో కొందరికి బోధపడలేదు. ప్రస్తుతయుద్ధము ప్రారంభము కాకముందీసంగతి బోధపడకపోయినన తంటాలేకుండెను. కాని ఇప్పుడు మరల అట్టియుద్ధమే తటస్థించి అట్టి ఉపద్రవమేమనను సమీపించుచున్నప్పుడింకను ఈ సంగతి తెలిసికొనకపోవుట చాలా అపాయకరము. మన కండ్లఎదుట నేడు అనేకదేశములు శత్రువుచే జయింపబడి బానిసతనమును అనభవించుచు క్రూరదారుణ నిరంకుశపరిపాలనకు లోనై దిక్కుగానక యలయుచున్నవి. యుద్ధమువల్ల మనకుకలుగనున్న ఉపద్రవము చాలాపెద్దదనుట మనకు ఋజువు ఇంకేమి కావలెను? మన దేశమును ఇట్టియుపద్రవము నుండి తప్పించుటకే మన సైనికులు గత యుద్ధములో పోరుసలిపిరి. ఎన్ని త్యాగములకు సిద్ధపడియైనను ఎన్ని బాధలకోర్చియైనను స్వాతంత్ర్యరక్షణార్థము విజయప్రాప్తిపర్యంతము యుద్ధముచేయుట కర్తవ్యము.

స్వాతంత్ర్యము కోల్పోయినవారికే స్వాతంత్ర్యపురుచి తెలియును

స్వాతంత్ర్య రక్షణార్థము యుద్ధము చేయుట ఎందుకు అనుప్రశ్నకు సమాధానం ఇప్పుడుస్వాతంత్ర్యము కోల్పోయిన ఫ్రాన్సు పోలాండు, హాలెండు, నార్వే, గ్రీసు, యుగోస్లేవియాలకు తెలియును. ఇప్పుడు యుద్ధములో ఓడిపోయి నిరంకుశత్వమునకు గురియైన ఈదేశములవారికి గత యుద్ధములో తాము విజయమంది నిలువబెట్టుకొనగలిగిన స్వాతంత్ర్యముయొక్క రుచిబాగుగా తెలియును. వాటిస్థితిచూచిన మనకుగూడ ఇప్పుడు ఆరుచి తెలియుచున్నది. ప్రపంచములో ప్రజాస్వామికములు సంపంపండుటకును ఆత్మగౌరవముగలవారు బ్రతుకుటకును ప్రపంచములో నీలుండుటకును మనవారు గతయుద్ధములో ఆయుధధారణ మొనరించి పోరుసలిపిరి. వారితర దేశీయులతో కలసి పోరుకుండినచో యూరోపుకు నేడు ప్రాప్తమైన పరాధీనదశ నాడే సంప్రాప్తమై యుండెడిది. వారిత్యాగములవల్లనే యూరోపుకు ఈమధ్యకాలము 25 ఏండ్లపాటు ఆరుదశ తప్పినది.

అమెరికనుల కర్తవ్యము

ఇప్పుడు మనకర్తవ్యమేమి? స్వాతంత్ర్యము ననుభవించుచు ప్రజాస్వామిక సూత్రములపై తమ పరిపాలనను నడుపుకొనదలచు దేశములు నిర్భయంగా ఒక ఇరవై యేండ్ల పాటుమాత్రము కాలముగడుపగలుగుటకేనా, మనవీరులు యుద్ధరంగములో ప్రాణమర్పించినది? కాదు. ఎల్లకాలము ప్రపంచములో అట్టి నిర్భయపరిస్థితులు నెలకొనవలెననియే వారి యుద్దేశ్యము. ఇరవైయైదేండ్లకే మరల భయజనకమైన పరిస్థితు లుదయించినవే యనినచో అందుకు, బాధ్యత మనమీదనున్నది మరల ప్రపంచమును భయరహితమొనరించు బాధ్యతకూడ మనపైనే యున్నది. ఇదివరకు ప్రాణము లర్పించిన మన వీరులపట్ల మనధర్మము ఈబాధ్యతను నిర్వర్తించుటయే. అనవసరముగా మనము ప్రాణములు కోల్పోవరాదు. అవసరమైనపుడు ప్రాణములు కోల్పోవుటకు వెనుదీయరాదు. స్వాతంత్ర్యరక్షణార్థము యుద్ధములో దిగుటయే యవసరమగుచో మా అమెరికనులు ఎంతకాలమైనను యుద్ధము సాగింతురు.

స్వాతంత్ర్యమను మొలక మహావృక్షముగా శాఖోపశాఖలతో వృద్ధియగుటకుగల ఆటంకములను భేదించుటయే మన జీవితాశయము."

విదేశాంగ సహాయమంత్రి ప్రసంగం

అమెరికా సంయుక్తరాష్ట్రముల విదేశాంగసహాయమంత్రియగు సమ్నర్ వెల్సుగారిట్లు ప్రసంగించిరి:—

"ఉన్మాదియగు హిట్లరువల్లగాని, జపానువల్లగాని అమెరికా సంయుక్తరాష్ట్రము లేనిమిషమునైనను యుద్ధములో దింపబడవచ్చును. ఈ సమయమున ప్రపంచములో ఇతర దేశములతో కలసి పనిచేసినదే ప్రపంచములో శాంతిభద్రతలను మరల స్థాపింపగలుగుము. హిట్లరు శక్తిని అణచుటకు అమెరికా సంయుక్తరాష్ట్రములు తనయావచ్ఛక్తిని ధారపోయును. ప్రపంచములో బయలుదేరిన దుష్టశక్తుల కధినాయకుడైన హిట్లరు, ముస్సోలినీ బీరుహాలు ప్రసంగములో మన భద్రతకు భంగము కలిగించుటయు రాజకీయ స్వాతంత్ర్యముగాని ఆర్థికస్వాతంత్ర్యము గాని మతస్వాతంత్ర్యముగానీ దేశమునకునుండలేకుండజేయుటయు తన ఉద్దేశ్యమని స్పష్టముగా చాటినతరువాత గూడను, నాగరికతను నాశనముచేయు అతని విజృంభణమును అరికట్టు ప్రయత్నము విజయవంతమగుటకై ఎంత త్యాగమునకైనను ఎట్లు మనదేశము సిద్ధపడకుండును?

జర్మనీవలె ప్రవర్తించుచు జపానుగూడ దూరప్రాచ్యములోగల దేశములను జయించుచున్నది. కాబట్టి జపాను చర్యలనుగూడ మనము గమనింపకుండ నుండజాలము.

వివిధ దేశములకు స్వాతంత్ర్య మొసంగవలెనను సూత్రముయొక్క విజయమునకుగాను పోరాడుచున్న దేశములే ఈదశకు విజయము గాంచును. కాని ఎంతకాలము యుద్ధము సాగించవలసివచ్చునో ఎవ్వరులు చెప్పజాలరు.

వివిధ దేశములకు స్వాతంత్ర్యముప్రసాదించు చర్చిల్-రూజ్వెల్టు స్వాతంత్ర్య సూత్రములే ప్రపంచమునకు పరమగతి."

నౌకాదళ శాఖామాత్యుని ప్రసంగం

అమెరికా సంయుక్తరాష్ట్ర నౌకాదళ శాఖామాత్యులగు కర్నల్ నాక్స్‌గారు రోడ్‌దీవిలో అమెరికా సంయుక్తరాష్ట్రములు నిర్మించుచున్న నౌకాశ్రయ మువద్ద నుపన్యసించుచు యుద్ధవిరామోత్సవ సందర్భమునిట్లు చెప్పిరి:—

"దూరప్రాచ్యములో అమెరికన్‌ల హక్కులను అనేకవిధముల జపాన్ భంగపరచినది. ఇట్టి దుష్కార్యముల నిక సహింపలేము. మా దేశము మహత్తర నిశ్చయముచే నిశ్శబ్దకాలము సమీపించినది. ప్రతీకారముగాక న్యాయాచరణయే పునాదిగానుండు ప్రపంచశాంతి యేర్పడవలెననుచో అమెరికా సంయుక్తరాష్ట్రములు ప్రపంచ నాయకత్వము వహించవలెను.

జపానుతో హెచ్చరికగా ప్రవర్తించుకొనదలచి అమెరికా సంయుక్త రాష్ట్రములు అమితమగు ఓర్పుకనబరచినది. చరిత్రలో ఎన్నడు ఏ దేశమును ఇంత ఓర్పుచూపియుండలేదు. మా హక్కులను భంగపరచుచుండగా ఎట్టి చర్యయు తీసికొనకుండ చూచుచు ఊరకొంటిమి. పైగా జపానుకు అవసరమగు వస్తువులను గూడ పంపుచుంటిమి. ఆ వస్తువులు మా స్వరక్షణ కవసరమని తెలిపి జపానుకు వాటి ఎగుమతులను ఎంత కాలము క్రిందటనో నిషేధించియుండవచ్చును. కాని అట్లు చేయలేదు. సహనము కనబరచితిమి. ఇక నట్లు వీలులేదు. దూరప్రాచ్యములో శాంతి కిభంగము కలుగకూడదను ఉద్దేశ్యంతో ఎంతఓర్పుగానున్నను ఆఓర్పుకును ఒక పరిమితి లేకపోలేదు. ఆఓర్పును పిరికితనముగా ఎదటివారు పరిగణించుచున్నప్పుడును, అమెరికా సంయుక్త రాష్ట్రముల ముఖ్యమగు హక్కులకును ప్రాణప్రదమగు సిద్ధాంతములకును హాని కలుగుచున్నప్పుడును ఊరకొనుటకు వీలులేదు. అట్లాంటికు సముద్రములో జర్మనీకిని పసిఫిక్ సముద్రములో జపానుకును ప్రతికూలముగా మా దేశము వ్యవహరించుచో, అట్లుచేయుట కేవలము స్వరక్షణార్థమే."

బ్రిటిషు రష్యను సంబంధములు

భోగట్టా తెలుపుకొను ఏర్పాటు

మాస్కో, నవంబరు 11:—

కైరోలో బ్రిటిషు ప్రచారవర్గపు పెద్ద అయిన సర్ వాల్టను మాంక్టనుగారును, సోవియటుప్రచారపు పెద్దలాజవస్కీగారును కలిసి మాట్లాడుకొనిరి. ఇరువురమధ్య అన్నివిషయములలో పరిపూర్ణమైన ఏకాభిప్రాయం కుదిరిందని అధికారరీత్యా తెలుపబడినది.

భోగట్టా మార్చుకొనుట

లండను, నవంబరు 11:—

బ్రిటను, సోవియటు యూనియను తమకు తెలిసిన భోగట్టా పరస్పరం తెలుపుకొను విషయమై ఒడంబడిక కుదిరిన దని లండనుకు తెలిసినది. ఇటీవల క్యూబిషేవులో సర్ వాల్టనుమాంక్టను, లా జవస్కీకలిసి మాట్లాడుకొనిరి. తత్ఫలితంగా ఈ ఒడంబడిక కుదిరినది.

బ్రిటిషు ట్రేడ్‌యూనియను నిర్ణయం

ఇటీవల మాస్కోకు వెళ్లివచ్చిన బ్రిటిష్ ట్రేడుయూనియను ప్రతినిధుల నివేదికను చర్చించి, సోవియటు ట్రేడుయూనియను వారితో యుద్ధకృషిలో పూర్తిగా సహకరించుటకుగాను మాస్కోలో తయారయిన అష్టాంశకార్యక్రమమును బ్రిటిషు ట్రేడుయూనియను కాంగ్రెసు కొన్నిలు ప్రత్యేక సమావేశంలో ఆమోదించినది.

క్రిమియా యుద్ధం

—(1)—

నాజీపురోగమనం

ఒక్కటి నెరాయి, మారియెంటాలును పట్టుకొన్నట్లు ప్రకటన

డానెట్టుబేసినులో భీకరయుద్ధములు

బర్లిను, నవంబరు 11:—

"క్రిమియాలో జర్మను, రుమేనియను సేనలు సెబాస్టపోలువైపునకు, కెర్చివైపునకు తోసుకొని వెళ్లుచున్నవి. ఆరెండురేవులపైన జర్మను విమానములు బాంబులువేసి చాలా నష్టం కలిగించినవి. మాస్కోపైకి జర్మను విమానములువెళ్లి సైనికస్థావరములపై బాంబులువేసినవి," అని ఒక జర్మను ప్రకటన తెలిపినది.

ఒక్టిసెరాయిని జర్మనులు ఆక్రమించుట

లండను, నవంబరు 11:—

క్రిమియాలో సింఫెరపోలుకును సెబాస్టపోలుకును నడిదాడిలోనున్న ఒక్టిసెరాయి అను పట్టణమును జర్మనుసేనలు ఆక్రమించినవని రోము రేడియో తెలిపినది. ఒక్టిసెరాయి సెబాస్టపోలుకు 20 మైళ్ళ దూరమున నున్నది.

సెబాస్టపోలుపై ఒత్తిడి

సెబాస్టపోలు రేవు, పట్టణములపై ఆకాశమునుండి, మెట్ట మీదినుండి ఒత్తిడి హెచ్చు

అమెరికాకు ఫిన్లాండు జబాబు

ఫిన్లాండు ముందు తనక్షేమం చూచుకొని యుద్ధం మానును

బెర్లిను వార్తాకథనము

బెర్లిను, నవంబరు 12:—

అమెరికాకు ఫిన్లాండు ప్రత్యుత్తరమిచ్చుచు నీ క్రిందివిధముగ దెల్పినట్లు అఫిషియల్ జర్మను న్యూస్ యేజెన్సీ హెల్సింకీ విలేఖరి తెల్పుచున్నారు:—

ఫిన్లాండుకు యేలాటి ఉపద్రవము లేకుండా పోయినప్పుడు, శాశ్వతంగా యెటువంటి భయమున్నలేదనే గారంటీ యేర్పడ్డప్పుడు ఫిన్లాండు రష్యాపై యుద్ధమునుమానును. ఏదోవిధముగా కృత్రిమముగా యుద్ధచర్యల నాపి ఫిన్లాండుదేశమునకు ముప్పు తెచ్చిపెట్టుకొనదు. 1939 సరిహద్దుల కావల నున్న శత్రుస్థావరప్రదేశములపై ఫిన్లాండు యేమియును దాడిసలుప గోరుటలేదన్న మాత్రమున ఫిన్నిషుయుద్ధము ముగిసినట్లు కాదు.

బర్లిను, నవంబర్ 12:—

యునైటెడు స్టేట్సులేఖకు ఫిన్నిషు ప్రభుత్వం జవాబును మంగళవారం రాత్రి యునైటెడుస్టేట్సుమంత్రి అయిన హోల్డుకు ఫిన్నిషు విదేశాంగ మంత్రి అందించెనని హెల్సింకీనుండి అధికార జర్మనువార్తా సంఘమునకు తంతివచ్చినది.

లండను, నవంబరు 12:—

అమెరికాకు ఫిన్లాండు యిచ్చిన ప్రత్యుత్తరము హెల్సింకీలోని అమెరికా ప్రతినిధికి నన్న అందజేసినట్లు వాషింగ్టను వార్త తెలుపుచున్నది. ఆప్రత్యుత్తరమునుగురించి ఫిన్నిషు పార్లమెంటు రహస్యసమావేశములో చర్చించినట్లును, తవారుత ఒకేసారి హెల్సింకిలోను, వాషింగ్టనులోను ప్రకటింపదలపెట్టినట్లును తెలియుచున్నది.

రోమును ఎందుకు బాంబు చేయలేదు?

కామన్సులో ప్రశ్నకు చర్చిలుగారి జవాబు

లండను, నవంబరు 11:—

కామన్సభలో రోమును బ్రిటిషు విమానములు ఎందుకు బాంబు చేయలేదని అడుగగా, ముందు చెప్పిన దానికంటె ఎక్కువ చెప్పగలదేమో లేదని చర్చిలుగారు జవాబిచ్చిరి. (అట్లు బాంబుచేయుట సౌకర్యమని, సహాయకరమనితోచ్చే రోమును బాంబు చేయుటకు వెనదీయుమని మనుపు చర్చిలుగారు చెప్పియుండిరి.)

మరొకప్రశ్నకు చర్చిలుగారు జవాబిస్తూ, మాంటినీగ్రోలో ఇటాలియనుల హింసాకార్యముల గురించి ప్రత్యేకంగా ఏమీ తెలియదు. కాని అలాంటి దుర్మార్గులకు ప్రతిక్రియ తీసుకొనడం యుద్ధప్రయోజనములలో పెద్ద అంశంగా నుండగల దని ఇటీవలనే చెప్పినాను, అని చెప్పిరి.

గోర్టుప్రభువు తమ నివేదికలలో పరికరములు తక్కువగ నున్నట్లు తెలిపియుండిరి. అందుగురించి విచారణ జరుపదలచుట లేదని కామన్సభలో ఒకప్రశ్నకు చర్చిలుగారు జవాబిచ్చిరి.

క్రిమియాయుద్ధం

విమాన బలాధిక్యత

ఏడాదిలో జర్మనీకన్న మూడింతలవిమానములు

వెండల్ విల్కీగారి వివరణము

వాషింగ్టను, నవంబరు 11:—

అమెరికా సంయుక్తరాష్ట్రప్రముఖులగు మెండల్ విల్కీగారు పోలాండు ప్రజలనుద్దేశించి రేడియోలో ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

జర్మనీలోను, జర్మనీ ఆక్రమించిన యూరోపుదేశములలోను జర్మనులు తయారుచేయుచున్న మొత్తం విమానములకన్న యెక్కువ విమానములను బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములకలసి ఇప్పుడు తయారు చేయుచున్నవి. ఒక ఏడాదిలో జర్మనులకన్న మూడింతలవిమానములను తయారు చేయగలుగును.

నాశనముగాకుండ ఇంకను మిగిలియున్న జర్మను ఇటాలియను యుద్ధనావలను అట్లాంటికు సముద్రములో బ్రిటిషు అమెరికను నౌకాదళములు ముంచివేయుచున్నవి. త్వరలో ఈదేశములకు సముద్రాధిపత్యము అజేయమగువిమానబలము చేకూరుటనిశ్చయము. మీ దేశముయొక్క దాస్యమునకు క్రిక్కి పాటుపడుటకై 13 కోట్లమంది అమెరికనులు కంకణము కట్టుకొనియున్నారు. హిట్లరు నాశనమను మా దేశము తలపెట్టినది. మా అమెరికా సంయుక్తరాష్ట్రములు తన యావత్తు పారిశ్రామిక శక్తిని నినియోగించి యుద్ధ సామగ్రి తయారుచేయుకాలము త్వరతో సంప్రాప్తము కాగానే ఇంతవరకు బలిష్ఠమగు జర్మను నాజీలశక్తి పేదూది పింజవలె ఎగిరిపోవును, నేడు మీరు కష్టపడుచున్నారు. రేపు సుఖపడగలరు."

చేయబడినది.

మారియంటాలును ఆక్రమించుట

విషీ, నవంబర్ 11:—

క్రిమియాలో అతితీర్పున నున్న కెర్చివైపునకు నడచుచున్న జర్మను, రుమేనియనుసేనలు కెర్చికి 20 మైళ్ళ దూరమున నున్న మారియంటాలును ఆక్రమించినవని బుకారెస్టునుండి విషీవార్తా సంఘమునకు తంతివచ్చినది.

పడమటి క్రిమియాలో యాల్టాముండి ముందుకుసాగిన జర్మనుసేనలు సెబాస్టపోలును ముట్టడించుచున్న సేనల కలుసుకొన్నవి.

యాల్టాశిథిలమై యుండెను

విషీ, నవంబర్ 11:—

దక్షిణ క్రిమియాకోస్తాలో సెబాస్టపోలుకు 40 మైళ్ల దూరమున నున్న యాల్టాలోనికి ఆక్సనుసేనలు ప్రవేశించినప్పుడు, ఆపట్టణము శిథిలమై యుండినట్లు కనుగొనినవి, అని ట్యూరిక్ పత్రిక గజెట్ డెల్ పాపోలా యుద్ధ విలేఖరి తెలిపినాడు. "ఆపట్టణము భీభత్సముగా నుండెను. అందమైన భవనములు, ఆరోగ్యనిలయములన్ని పడగొట్టబడియుండెను. కొత్తభాగములో తగులబడిపోని భవనము ఒక్కటికూడలేదు" అని అతడు తెలిపెను.

అనలిస్టు వ్యాఖ్య

లండన్, నవంబర్ 11:—

రష్యాయుద్ధక్రమము గురించి అనలిస్టు యిట్లు వ్యాఖ్య చేయుచున్నాడు:—

ఇనాళటి జర్మన్ ప్రకటన చాలా నమ్రముగానున్నది. క్రిమియాలో సెబాస్టపోలు, కెర్చివైపులకు స్థానిక ప్రతిగమనము, మాస్కోపై బాంబుల దాడి, కలేలియాలో స్వల్ప ఫిన్నిషు విజయము కాని ప్రదేశకష్టముగా నున్నదనిన్నీ మాత్రమే తెలిపినారు. హైకమాండువారి ప్రత్యేక ప్రకటన వీటికి అవసరంలేదని భావించినారు. రష్యన్ ప్రకటన మాత్రము తీవ్రయుద్ధము జరిగినట్లు తెలిపినది.

టులాలో, టులాకు ఈశాన్యభాగమున జర్మన్‌లు టాంకులు, విమానముల సహాయంతో ముందుకు దూకయత్నించిరి. ఇదియింకా ఉత్తరమున రష్యను ఒత్తిడిని తగ్గించుటకు సాగించబడినదో, లేక తమసేనలను జర్మనులు వెనకకు తెప్పించిన్నారన్న సంగతి నికప్పిపుచ్చుటకు జరుపబడినదో స్పష్టమగుటలేదు. కాని రెండుచోట్లకూడ జర్మనుదాడులు అరికట్టబడినవి. జర్మనులకు చాలా నష్టకలిగిందట.

డాన్‌ను రక్షించుచున్న మార్షలు టిమెషెంకో సేనలు ఉద్ధృతంగా నున్నవని అనధికార రష్యనువార్తలు తెలుపుచున్నవి. ఖార్కోవు ఉత్తరమున నున్న జర్మను, హంగేరియను శ్రేణులపై అవి ఒత్తిడి కలిగించుచున్నవట. ఆ ప్రాంతములో ఆక్సిసు సైన్యములస్థితి అంత అనుకూలంగా ఉండజాలదు. గట్టి దెబ్బ తీయడానికి రష్యనులు తగిన బలమును చేకూర్చుకొనగలరు.

మాస్కోనుండివచ్చినవార్తలు సామాన్యంగా కొంచెం ఆశాపూరితంగానున్నవి. లెనిన్‌గ్రాడునుండి రాస్టావువరకు జర్మను గమనము అంత్యపరిమితికి వచ్చినట్లున్నది. ఆ అలకొంచెం తగ్గినట్లు కనబడగానే రష్యనులు దూకుటకు సిద్ధంగానున్నారు. క్రిమియాలో సెబాస్టపోలు, కెర్చి రక్షణ శ్రేణులకు జర్మనులు చేరినారు. కాని కాకససుకు సంబంధించినంతవరకు క్రిమియా నీరసస్థానము కాజాలదు. ఏలనన కాకససులోనున్నటువంటి సురక్షిత స్థానములపై శీతకాలమున అంత పెద్ద యెత్తున దండయాత్ర సాధ్యమయినదిగ సందేహింపవలసియున్నది. నల్లసముద్రంలో ఈకాలమున తీవ్రమైన నుడిగాలి, తుపానులు కొట్టుచుండును. అందువల్లనే దానికి ఆపేరు పురాతనకాలము నుండి కలిగింది. ఇక కొన్ని వారాలలో ఒడెస్సానుండి నావరాసికు వరకు నల్లసముద్రం ఉత్తరకోస్తా మంచుతో గడ్డగట్టి, మూడు నాలుగు నెలలు నౌకాపయాణానికి వీలుండదు.

ఇండియా-సింహళ సంబంధాలు

భ్రాతృభావముతో నుండవలెనని మహాత్ముని విజ్ఞప్తి

యుద్ధం ముగిసేదాకా సంపూర్ణశాసనం చేయరాదు

అవసరమైతే కార్మికుల విషయంలో చేసుకోవచ్చు

ఇండియా—సింహళ ప్రభుత్వప్రతినిధులకు జరిగిన ఇటీవ్రేవను ఒడంబడికనుగురించి గాంధిమహాత్ము డొకప్రకటన చేస్తూ యుద్ధం ముగిసిందాకా యేమీ శాసనంచేయవద్దనీ, ఒకవేళ చేసేటట్లయితే కార్మికుల విషయంలో చేయవచ్చనీ కొన్నిసూచనల జేస్తూ యీక్రిందివిధంగా ఒక ప్రకటన చేసారు.

మహాత్ముని ప్రకటన

వార్ధా, నవంబరు 11:—

"బర్మా ఇండియా దొరతనముల ఇటీవ్రేవను ఒడంబడిక స్థిరపరుపబడి పిల్లల పిడుగులాగ హఠాత్తుగా భారతీయుల తలలమీద విరుచుకుపడింది. దీనిలో చాలా దారుణమైన లోపాలు వున్నాయి. అందువల్లనే భారతీయులందరుకూడా దానినిపూర్తిగా నిరసించారు. ఇటువంటి గొప్ప లోపాలు సింహళం ఇండియా ప్రభుత్వాల వడంబడికలలోలేవు. సింహళ ప్రభుత్వంవారు కొన్నిసూచనలను ఇండియా ప్రభుత్వ ప్రతినిధులద్వారా ఇండియాదొరతనంవారికి తెలియజేశారు. వీటిని ఇండియా దొరతనంవారు పరిశీలించవలె నని కోరారు. ఈ సూచనలు గల కాగితాలను నేను వీలైనంతవరకు శ్రద్ధగానే చదివాను. బర్మా వడంబడికలో వున్న లోపాలు కొన్ని దీనిలో కూడా వున్నాయి. దీనినిగురించి తొందరపడవలసిన అవసరమేమీ లేదని సింహళంమంత్రులకు సూచిస్తున్నాను. ఇండియానుంచి కార్మికులను వారికి సప్లయి చేయడమును గురించి సులభంగానే చర్చబాటులను చేసుకోవచ్చును. గనుక యుద్ధం ముగిసేవరకు దీనిని గురించి చట్టమును చేయగూడదు. ఇప్పుడు జరుగుతూవున్న మహాదారుణమైన యుద్ధంనంటి యుద్ధం ప్రపంచంలో యిదివరకెన్నడూ కూడా జరగలేదని చరిత్రలవల్ల తెలుస్తూవుంది. ఈ యుద్ధం ముగిసిన తరువాత ప్రపంచమందంతటా అన్ని విషయాలలోను గొప్పమార్పు కలుగవలెను. ఆలాగు జరగకపోతే ప్రపంచంలో యింకా చాలా దారుణమైన దుస్థితి యేర్పడుతుంది.

జవహరలాలుగారు సింహళం వెళ్లుట

కాంగ్రెసు ప్రతినిధిగా పండిత జవహరలాలుగారు 1939 జూలైలో సింహళం వెళ్లి కాంగ్రెసువారి సద్భావమును సింహళ దేశీయులకు తెలియజేశారు. అందువల్ల సింహళ ప్రజలలోను మంత్రులలోను అనుకూలాభిప్రాయం అధికంగాయేర్పడ్డది. జవహరలాలుగారు నాటిన మంచివిత్తనం వేరూనడంవల్ల నుంచి ఫలితం కలుగుతుందని మేమందరమును ఆశించాము. 1940 నవంబరులో సింహళప్రతినిధులు ఇండియాకు వచ్చినప్పుడు వారు అలహాబాదులో జవహరలాలుగారితో మాట్లాడుటకు యేర్పాటు చేయబడెనుగాని అంతలోనే దొరతనంవారు జవహరలాలుగారిని అరెస్టు చేశారు. అప్పుడు జవహరలాలుగారు సింహళ మంత్రులకు చూపించడానికి ఒకనోటును వ్రాశారు అవసరమనితోస్తే నేను దానిని ప్రకటిస్తాను. సింహళ భారతదేశాలకు సోదరభావం స్థిరంగా యేర్పడవలెనన్న కోరికతో నేనీ విషయాలనన్నిటినియక్కడవ్రాశాను. ఇండియా సింహళ బర్మాదేశాలవారు ఒకరిపైనొకరు అవిశ్వాసమును కలిగివుండడమున్నూ ఈ మూడు దేశాలలోను యేదేశంలోనైనా వున్న తక్కిన రెండు దేశాలవారున్నూ ఆదేశంవారికి ప్రతికూలరని ఆ దేశీయులు భావించడమున్నూ యెన్నటికి కూడా జరుగగూడదు. ఈ మూడు దేశాలలోను వక దేశానికి తక్కిన దేశాలవారు విస్తారంగా రావడంవల్ల తమ దేశీయులకు నష్టం కలుగుతూ వుందని ఆ దేశీయులు భావించేయెడల యీ యిబ్బందిని న్యాయస్థానాల సహాయం అవసరంలేకుండా తమలో తామె పరిష్కరించుకో వచ్చును.

భారతీయులు సింహళంలో స్థిరపడడంవల్ల సింహళంవారికి యేవిధమైన నష్టయా కలుగలేదనే నేను నమ్ముతున్నాను. సింహళంవారి లాభంకోసం కార్మికులున్నూ వారితోపాటు వర్తకులున్న ఇతరవృత్తులవారున్ను ఇండియా నుంచి సింహళానికి వెళ్లారు.

మహాత్ముని సూచనలు

భారత కార్మికులు సింహళానికి వెళ్లడంవల్ల సింహళ ప్రజల కేవిధమైన నష్టయా కలుగలేదని సర్ ఎడ్వర్డు జాక్సనుగారి నివేదికవల్ల నేను తెలుసుకోగలిగాను. దీనిని గురించి యిప్పుడే చట్టమును చేయవలెనని సింహళంవారు కోరేయెడల సింహళంవారు చేయవలసిన కొన్నిపనులను నే నిప్పుడు సూచిస్తున్నాను. బర్మాదేశీయులకు కూడా యిదివరకు నేనీ సూచనలనే చేశాను. (1) ఇప్పటివరకు సింహళములో నున్న భారతీయుల పేర్లనన్నిటిని సింహళం దొరతనంవారు రిజిష్టరులో చేర్చవలెను. వీకంద రికి పౌరసత్వపు హక్కులన్నిటిని కూడా యియ్యవలెను. ఇదియేదో ఒక తేదీలోగా జరగడానికి ఒకతేదీని స్థిరపరచవలెనుగాని దీనిని రహస్యముగానే వుంచవలెను. ఈలాగు రిజిస్టరుచేయబడడానికి అర్హులైన భారతీయులలో కొంద రాతేదీనాటికి సింహళములో లేకపోయినవారు కోరినట్లయితే వారి పేర్లను కూడా రిజిస్టరు చెయ్యవలెను. ఇది చాలా సులభమైన పద్ధతి. దీనిని అవలంబిస్తే యిప్పుడు సింహళం మంత్రులు చేసిన తికమకలతో కూడిన సూచనల అవసరం లేకుండా పోతుంది.

ఒకదేశంవారు మరొకదేశంలో స్థిరపడడమును గురించి ఇంగ్లాండులో చేయబడిన చట్టం మిక్కిలి అర్థానన్నంగా వుంది. చట్టంలో 'స్థిరపడిన' అనే పదమే వుండగూడదు. ఈశబ్దార్థమునుగురించి జడ్జీలలో పలువురు పలువిధముగా అర్థనిర్వచనం చేశారు. మానవుల వ్యక్తి స్వాతంత్ర్యం చాలా పవిత్రమైనది. దీనిని గురించి న్యాయస్థానాలలో వాద ప్రతివాదాలు విస్తారంగా కలగడానికి చట్టాలవల్ల అవకాశం కలుగగూడదు. వీటివల్ల మానవుల గౌరవం అధికంకాదు. న్యాయస్థానంలో మనుష్యులహక్కులను స్పష్టంగా తెలుసుకోవలెను.

(2) కార్మికుల విషయంలో సింహళంవారు తమ కెంతమంది కావలెనో అంతమందిని మాత్రమే ఇండియానుంచి తీసుకొనివెళ్లడానికి వారికి హక్కు వుండవలెను. ఇందునిమిత్తం ఇండియా దొరతనంవారికిన్నీ సింహళం దొరతనంవారికిన్నీ కంట్రాక్టు జరగవలెను. దీనిలోని షరతులు చాలా స్పష్టంగా వుండవలెను. వీటిని రెండు దొరతనాలవారు ఆమోదించవలెను. దీనిలో కోటాపద్ధతి యెంతమాత్రం వుండకూడదు. ఇది గౌరవప్రదమైనదికాదు. ఇతర దేశాలవారికోరికపైనే భారతకార్మికులు మొదట ఆ దేశాలకు వెళతారు. వారు వెళ్లగానే, భారతదేశంనుంచి వర్తకులున్నూ యితర వృత్తులవారున్నూ కూడా ఆదేశాలకువెళ్ళడం వాడుకగా వుంది. సామాన్య ప్రజలకు సంబంధించినట్టి చట్టాలను చేయడంలో చాలా సులభమైనట్టివన్నీ త్వరలోనే తేలేటటువంటివన్నీ పద్ధతులలో అవలంబించవలెనని నేను అనుభవంగల శాసనసంఘ సభ్యులకు సులభంగ నచ్చ జెప్పగలను." (ఆ. ప్రె.)

* * *

అఖిల సింహళ కాంగ్రెసు సంఘసభ

పార్లమెంటరీ కమీషనును బహిష్కరించవలెననుట

కొలంబో, నవంబర్ 10:—

నిన్న నిక్కడ అఖిలసింహళ కాంగ్రెసు సంఘసభ జరిగింది. "సింహళ రాజ్యాంగ విధానమును పరిరక్షించుటకు వకపార్లమెంటరీ కమీషను సింహళ

టులావద్ద ఘోరయుద్ధం

ఓకాదాటకుండ జర్మనులు వెనుకకు నెట్టబడిరి

లెనిన్‌గ్రాడువద్ద రష్యనుల బదులుదాడి

లండను, నవంబర్ 11:—

సోవియటు మిట్టమధ్యాహ్న ప్రకటనలో యిట్లు తెలిపిరి:—

"నవంబరు 10 రాత్రి మాసేనలు అన్నిరంగములలోను శత్రువుతో పోరాడినవి."

సోవియటు నడిరాత్రిప్రకటన ఇట్లు తెలిపినది:—

"నవంబరు 11 న మాసేనలు అన్నిరంగములందును శత్రువుతో పోరాడినవి. 10 నవంబరున నాలుగు జర్మనువిమానములు నాశనమైనవి. మావి రెండు నష్టమైనవి. నవంబరు 11 న మాస్కోదగ్గర నాలుగు జర్మనువిమానములు కూల్చివేయబడినవి."

గొప్పనదీయుద్ధము

లండను, నవంబరు 11:—

మాస్కోకు దక్షిణమున ఒక గొప్ప నదీయుద్ధము జరిగినట్లు అధికారరష్యను వార్తాసంఘము తెలిపినది. ఓకా, నారానదుల సంగమందగ్గర యుద్ధం జరిగినది. ఓకానదిని దాటుటకు జర్మనులు చేసినయత్నము మరలభగ్నమై రుద్రపడెను.

జర్మనులను రూపుమాపుట

మాస్కో, నవంబరు 11:—

మాస్కోరంగమున సెర్పుకావు, అలెక్సిన్ ప్రాంతములందు ఓకానదిని దాటుటకు జర్మనులు యత్నంచేసిరి. వారిని సోవియటు సేనలు తరిమివేసినవి. సోవియటు శ్రేణులను చీల్చివేయుటకు లోపలికి చొచ్చుకొని రా ప్రయత్నించిన జర్మనులు రూపుమాపబడిరి.

టులా ప్రాంతమున జర్మనులను తిరుగగొట్టుట

టులాప్రాంతమున వెంటవెంటనే రెండుసార్లు జర్మనులు టాంకులను దూకించిరి కాని సోవియటుసేనలు వాటిని వెనకకు తరిమినవని, అని టాస్ ఏజెన్సీ యుద్ధవిశేషగతి తెలుపుచున్నాడు. ఈ ప్రాంతంలో జర్మనుదాడులు మరల ఉగ్రముగా జరుగుచున్నవి. రష్యనులు మొండిగా ప్రతిఘటించుచున్నందున టులాపై ప్రక్కనుండి వెనకనుండి కొత్తపోట్లు ప్రారంభించడానికి గాను జర్మనులు తమ బలములను కొత్తరకంగా ఏర్పాటుచేసినారు. టులాదక్షిణ శివారులలో భీకరయుద్ధం జరుగుచున్నది. సోవియటు సేనలు దిట్టముగా తమచోట్లనిలబడియున్నవి.

మాస్కోపై విమానదాడి

బర్లిను, నవంబర్ 11:—

నిన్నరాత్రి మాస్కోపై విమానదాడి జరిపినట్లు ప్రకటింపబడెను.

లెనిన్‌గ్రాడు రంగము

లండను, నవంబరు 11:—

లెనిన్‌గ్రాడు రంగమున పెద్ద యెత్తున రష్యను బదులుదాడి జరిగినది. 100 పడవల సేనానదిని దాట యత్నించినవి. కాని అసంఖ్యాకమైన ఇతర దాడులవలెనే ఈ దాడికూడ తిరుగగొట్టబడినది. రష్యనులకు అమితశ్రమం కలిగినది, అని జర్మను అధీనమున నున్న లక్సెంబర్గు రేడియో ఇరాశ (మంగళవారం) రాత్రి తెలిపినది.

లెనిన్‌గ్రాడుచుట్టూ మరికొన్ని బారులు దాడులు జరిపి, శత్రు శతఘ్నిదళములను నాశనముచేసినట్లు రష్యనులు చెప్పుచున్నారు. లెనిన్‌గ్రాడు ప్రాంతమున ముప్పదు జర్మను సేనానులు హతులైరని మాస్కో రేడియో ఇరాశ ఉదయం తెలిపినది రష్యను గోరిల్లాలు అందులో ఒకనిని చంపివేసిరి.

టిఖివిన్‌ను పట్టుకొన్నవార్త ధ్రువపడలేదు

జర్మనులు టిఖివిన్‌ను పట్టుకొన్నామని తెలిపిరి. కాని ఆ వార్త లండనులో ధ్రువపడలేదు. అధికారబృందములకు ఆఖరునవచ్చిన ఘోరగట్టాబట్టి అక్కడ జర్మనుదాడులు తిరుగగొట్టబడినవనిన్నీ, తీవ్రయుద్ధం జరుగుచునే యుండెను, అందులో ఒకదాడి జయప్రదమై యుండవచ్చుననిన్నీ తెలిసినది. ఈ విజృంభణ వాలాగ్రాదైపున సాగిపోవుటకు కావచ్చును. కాని అది 250 మైళ్ళ దూరమున నున్నదున, లెనిన్‌గ్రాడును పూర్తిగా దిగ్బంధన మొనర్చుటకు ఫిన్నిషు సేనలతో చేరుటకుగాను ఈ విజృంభణ జరిగియుండవచ్చును. జర్మనులు చెప్పినమాట నిజమైతే, వారు 20 మైళ్లు ముందుకు సాగిరని తెలియగలదు. క్రిమియా, మాస్కో రంగములగురించి లండనుకు కొత్తవార్త లేమీ రాలేదు.

విశాఖపట్నం నౌకానిర్మాణశాల

హార్బరు వ్యాపారాభివృద్ధి

స్టేట్ కౌన్సిలులో ప్రశ్నోత్తరములు

న్యూఢిల్లీ, నవంబర్ 11:—

విశాఖపట్నము నౌకానిర్మాణశాల విషయమై స్టేట్ కౌన్సిలులో ప్రశ్నోత్తరముల సమయమున విలియముగారు ఈక్రింది విషయములు తెలిపిరి:—

విశాఖపట్నములో నౌకానిర్మాణశాలకై ప్రభుత్వమువారు 2,78,000 చదరపు గజముల భూమిని సిండియాస్టీము నావిగేషను కంపెనీకి (బొంబాయి) 99 సంవత్సరములవరకు కవులు కిచ్చిరి. 1000 చదరపు గజములకు బాడుగ 70 రూపాయలు. 10 సంవత్సరముల కొకసారి 1000 చదరపు గజములకు అద్దె 15 రూపాయల చొప్పున పెంచబడును. (2) కార్మికుల నిమిత్తముగాను 146 ఎకరముల భూమిని ఎకరమునకు సంవత్సరమునకు 50 రూపాయల అద్దెచొప్పున కంపెనీవారికి కవులు కిచ్చితిమి. నౌకానిర్మాణశాలకు రైలుపేయుటకు గూడ ప్రభుత్వమువారు అంగీకరించిరి. ఇందుకు దాదాపు 8 లక్షలు పట్టును. యుద్ధమునకు ముఖ్యముగా కావలసిన యంత్రములను తెప్పించిన తరువాత నౌకానిర్మాణశాలకు కావలసిన యంత్రసామగ్రిని, ఇతర వసువులను తెప్పించుటకు ప్రభుత్వమువారు తోడ్పడుచున్నారు.

విశాఖపట్నం హార్బరు

విశాఖపట్నం హార్బరువిషయమై ప్రభుత్వమువారు బెంగాల్ - నాగపూరు రైల్వేవారితో రాయబారములు జరుపుచున్నారు. ఈ రాయబారములు ఫలప్రదమగునో హార్బరు పరిపాలనఖర్చులు తగ్గును. తద్వారా ప్రజాపన్నులభారమునూడ తగ్గును. అని మరియొక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఎస్. ఎన్. రాయ్‌గారు చెప్పిరి. ఈరేవు అభివృద్ధిలో రైల్వేవారికి ప్రమేయము లేనంతవరకు ఈ హార్బరుమీద నష్టమువచ్చుచునే యుండునని ఆయన చెప్పెను.

బ్రిటెనులో సర్ హరిసింగుగౌరుకు అవమానము

యువరాజ దత్తాసింగుగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు బాజ్‌మెనుగారు ఈ క్రింది విషయములు తెలిపిరి:—

లండనులో లైసెన్సులేని భిక్షపైవేట హోటలునందు సర్ హరిసింగుగారుండుటకు టెలిఫోనుద్వారా యేర్పాటులు గావించుకొనెను. కాని హోటలువద్దకు ఆతడు రాగానే హోటలు యజమాని ఆయనకు బస నిరాకరించెను. తాను బ్రిటిషు పౌరుడని సర్ హరిసింగుగౌరుగా రెంతచెప్పినను హోటెలు యజమాని వినలేదు. ఇందువిషయమై జోక్యము కలిగించుకొనుటకు బ్రిటిషు ప్రభుత్వమువారికి అధికారము లేకున్నను 1941 సం॥ జూలైమాసములో కామన్సులో హోటెలు యజమానిచర్య తీవ్రముగా నిరసింపబడెను. బ్రిటిషు ప్రభుత్వమువారు వెలిబుచ్చిన అభిప్రాయముసే ఇండియా ప్రభుత్వము వారు ప్రకటించుచున్నారు.

కే. శే. సర్ గంగానాథజా

అలహాబాదు విశ్వవిద్యాలయోపాధ్యక్షుడుగా నుండినట్టియు మొదటి కౌన్సిల్ ఆఫ్ స్టేటులో సభ్యుడుగా నుండునట్టి సర్ గంగానాథజాగారి మరణమునకు స్టేట్ కౌన్సిలు సభవారు సంతాపము తెలిపిరి. సర్వశ్రీ గారు ప్రతిపాదనపై కే. శే. గంగానాథజాగారి కుటుంబమునకు సంతాపసందేశ మంపసభవారు అంగీకరించిరి. (ఆ. ప్రె)

* * *

భారతదేశ జనాభా

పెరిగినమాట వాస్తవమే కాని విపరీతముగా పెరుగలేదు

భారతదేశ జనాభా బాగా పెరిగినమాట వాస్తవమే. కాని విపరీతముగా పెరిగెనని చెప్పుటకు వీలులేదు. 1942 సం॥ మార్చిలో లెక్కలు ప్రకటింపబడినప్పుడు వాస్తవస్థితి తెలియగలదు. జనాభాలెక్కలు తయారు చేయుటకు 21 లక్షల 20 వేల రూపాయలు ఖర్చయినవి, అని స్టేట్ కౌన్సిలులో ప్రశ్నోత్తర సమయమున కౌన్సిల్ స్మిత్తుగారు చెప్పిరి

* * * *

బర్మాకు భారతసేనలు

భారతదేశమునుండి కొంతసేన బర్మాకు పంపబడెను. కాని, వివరములు తెలుప వీలులేదు. ఈసేన కనుఖర్చు భారతదేశము భరింపదు. అని రాజా యువరాజ దత్తాగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు విలియమ్సుగారు చెప్పిరి. ఇందు విషయమై మరేమియు ఆయన చెప్ప దలపలేదు.

భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణం జరగాలి

శ్రీగా. హరిసర్వోత్తమరావుగారి ఉపన్యాసం

ఆంధ్రవిజ్ఞాన మహోత్సవం

మదరాసు, నవంబరు 12:—

చెన్నపురి ఆంధ్రవిద్యార్థుల విజ్ఞానమహోత్సవంలో అయిదవరోజు సేవాదినోత్సవం శ్రీ గా. హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ హరిసర్వోత్తమరావుగారు 'ఆంధ్రులు పెట్టుబడిపెట్టి, పట్టుదలతో సంస్థలను నిలుపుకొనే యోగ్యతలేదనే అపవాదు ఉన్నది. దీనికి ప్రజలను గాని నాయకులను గాని నిందించి లాభములేదు. పారతంత్ర్యమే ఇందులకు కారణము. అందుకు పారతంత్ర్యమును తొలగించవలెను. అహంకారమును సంపుకొని పరిపూర్ణంగ ఆత్మార్పణ చేస్తేనేగాని దానిని సాధించలేము. మీభావి భాగ్యోదయమునకు సంఘసేవయే పునాది. దానికి గాంధీజీయే నిదర్శనము. ఖద్దరు ఉద్యమము దానికొకఅంగము. చేతిపరిశ్రమలు పెంపొందించాలి. పెద్దలు ఎంతకాలమో నాయకత్వమును నడుపజాలరు. మీపైనాయే ఆధారపడియున్నది. అందుకు తగిన యోగ్యతను అర్హతను మీరు సంపాదించుకొనవలెను.

భాషాభివృద్ధికే మనకు ఆంధ్రరాష్ట్రము కావలెను. దానికి మూలాధారముభాష. ప్రజలకు నిజమైన సేవ చేయవలెనంటే ప్రజల భాషలోనే పరిపాలన జరుగవలెను. లేనిచో పరిపాలనయంతయూ, బూటకమే యగును. అందులకు భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణం జరగాలి. అప్పుడే భాష అభివృద్ధి చెందుతుంది. విజ్ఞానం వికసిస్తుంది. పరిశ్రమల పెంపొందుతవి. ప్రజలకు కూడు గుడ్డ లభిస్తుంది. ఏదో స్వల్పమైన ఉద్యోగాలకమనం రాష్ట్రాందోళనను చెయ్యటంగాని, చేస్తున్నామనటంగాని యుక్తంగాదు.

శ్రీ బి. ఎస్. మూర్తిగారు, విద్యార్థులు తీరికకాలమందు పతితజనోద్ధరణకు తోడ్పడవలెననియు, సహనము, ఆత్మనిగ్రహము కలిగియుండవలెననియు విద్యార్థుల భావిరాజకీయసంరంభానికి ప్రస్తుత సేవా తత్పరతయే పునాది అనీ, వైమనస్యాలు కూడనని, ఏకీభావంతో పనిచేసినపుడే స్వరాజ్యం స్వరాష్ట్రం వస్తాయన్నారు.

శ్రీ నరసింహాదేవర సుందరరామశాస్త్రిగారు వ్యవసాయపరిశ్రమాభివృద్ధిని అందులు నిర్లక్ష్యము చేయకూడదనీ, ఆ మార్గాన్వేషించినపుడే ప్రజలకు నిజమైన ఆర్థిక సేవ గావించినవారవుతారని చెప్పారు. దానికి తోడు పరిశ్రమల అభివృద్ధికి కృషి చెయ్యడం అవసరమని, పంటలు పరిశ్రమలు అభివృద్ధి చెంది ప్రజలకు కూడుగుడ్డ కలిగేటట్టు చూడాలన్నారు.

శ్రీ జి. ద్వారకాబాయిగారు తెలుగువారు సంగీతానికి చేసిన కృషిని వివరించారు.

శ్రీ కొత్త సచ్చదానందమూర్తిగారు ఆధ్యాత్మిక బలప్రాధాన్యాన్ని గూర్చి మాట్లాడారు.

శ్రీ ఆడవిబాపి రాజుగారు జానపద గీతాలు వినిపించారు.

పెక్నలాజికల్ స్కూలు విద్యార్థులు 'ఫోటో' అనే నాటికను, పచ్చయప్ప కళాశాల విద్యార్థులు కాళిదాసు నాటకమునుండి కొన్ని రంగాలను ప్రదర్శించారు.

శ్రీ ద్వారకాచాయిగారు ఫిడేలు వాయిద్యాన్ని శ్రీ జి. ఎస్. పార్థసారథిగారు వీణాగానాన్ని వినిపించారు.

శ్రీ తోట లక్ష్మయ్యనాయుడుగారి అభివందనాలతో సభ ముగిసింది.

అమెరికా ఉక్కు పరిశ్రమ

రూజ్వెల్టుగారి ప్రత్యేకవిజ్ఞప్తి

వాషింగ్టన్, నవంబరు 11:—

అమెరికా సంయుక్త రాష్ట్రములలో ఉక్కు తయారుచేయు కంపెనీలు ప్రజాస్వామిక దేశములను గెలిపించుటకై స్వల్పభేదము పాటించకుండ పనిచేయవలెననియు కార్మికులతో తగాదా పెట్టుకొనగూడదనియు రూజ్వెల్టుగారు ప్రత్యేకముగా విజ్ఞప్తి పరిరి.

రష్యాకు $1\frac{1}{2}$ కోటి డాలర్ల యంత్రసామగ్రి

అమెరికా పంపగలదు

వాషింగ్టను, నవంబరు 11:—

రష్యాకు పంపు నిమిత్తం $1\frac{1}{2}$ కోటి డాలర్ల విలువగల వివిధయంత్ర సామగ్రిని తయారుచేయుటకు ప్రారంభించవలెననీ, అమెరికా సంయుక్త రాష్ట్రములలో 30 పారిశ్రామిక కంపెనీలకు ఆ దేశపు ఆయుధోత్పత్తి అధికారవర్గమువారు తీర్తురువు చేసెను.

చర్చిల్ ప్రసంగం

జపాను సౌమ్యవైఖరి (?)

బ్రిటిషురాయబారి జపానువిదేశాంగమంత్రితో సంభాషించుట

చైనా సంతసము

టోకియో, నవంబరు 11:—

దూర ప్రాచ్యములో శాంతికి భంగము కలుగకూడదను ఆదుర్దాయే చర్చిలుగారి ఉపన్యాసములో కనుపించుచున్నదని జపాను ప్రభుత్వప్రముఖుల అభిప్రాయము.

అమెరికా సంయుక్తరాష్ట్రములను కొద్దికోరికలడిగి జపానుతో ఆ దేశంతో ఏవిధముగానైనను ఒడంబడికచేసికొనవలెనని చర్చిలుగారు హెచ్చరించిరనియు, లేకున్న బ్రిటనుకూడ అమెరికా సంయుక్తరాష్ట్రములతో కలసి యుద్ధముచేయునని బెదరించిరనియు జపానులోని అధికారేతరులు కొందరు చెప్పుచున్నారు.

బ్రిటను దూరప్రాచ్యములో తనకుగల సామ్రాజ్యమును సంరక్షించుకొనుటకై అమెరికా సంయుక్తరాష్ట్రములను గూడ యుద్ధములో దిపుటకు యత్నించుచున్నదనియు చర్చిలుగారి ఉపన్యాసములోని పారుషవాక్యములు కర్థమిదియేయని నియు నిచీనిచీనిన్నాం అను జపానీయపత్రిక అభిప్రాయపడుచున్నది. మొత్తం మీద చర్చిలు ప్రసంగమును గురించి జపానుదేశములో అందరి విమర్శలు ఒకేధోరణిలో లేవని చెప్పవచ్చును.

జపానులోని బ్రిటిషు రాయబారి యగు సర్ రాబర్టు క్రెయిగ్‌గారు జపాను విదేశాంగమంత్రిని సందర్శించి మాట్లాడిరి. చర్చిలుగారు ప్రసంగములో వ్యక్తముచేసిన బ్రిటను వైఖరిని గురించి యే పీరు ముచ్చటించియుందురు.

చైనా సంతసము

చుంకింగు, నవంబరు 11:—

చర్చిలుగారి ఉపన్యాసమును చైనీయులు పత్రికలు చాలా పెద్దశ్రేష్ఠకలతో ప్రకటించినవి. జపానుతో తాను తగాదా పెట్టుకొనాదనుచైఖరిని బ్రిటను మార్చుకొన్నదనియు జర్మనీతో వలెనే జపానుతోను ఆంతులేనివరకు పోట్లాడి తీరుననియు సంతసము తెలుపుచున్నవి.

ఇండో-చైనామీదుగా బర్మా-చైనా రోడు పై జపాను దాడిచేయలేననియు, ఎప్పుడు బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములు యుద్ధము ప్రకటించుననియు చైనీయప్రముఖుల ఊహ. చైనాలో గల బ్రిటిషు అమెరికను ప్రభుత్వ ప్రతినిధులు ఆకస్మికముగా బర్మా-చైనారోడు ప్రాంతమునకు పోవుటను బట్టి వీరిట్లూహించుచున్నారు.

అమెరికాహర్షము

వాషింగ్టను, నవంబరు 11:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల పత్రికలు చర్చిలు ప్రసంగమును మెచ్చుకొనుచున్నవి. అమెరికా సంయుక్త రాష్ట్రములతో రాయబారములు సాగించుటకు పోవుచున్న జపాను ప్రతినిధి కురుసూగారు బ్రిటను అమెరికాసంయుక్త రాష్ట్రముల ఏకమత్యమును గమనించవలెనని వాషింగ్టను పోస్టు హెరాల్డుట్రిబ్యూను అను అమెరికను పత్రికలు హెచ్చరించెను. రాయబారముల సమయమున జపాను అపరిమితముగ కోరిన కోరికలు కోరకుండ చర్చిలుగారిహెచ్చరిక జపానును నిరుత్సాహపరచునని అమెరికా సం॥ రా॥ ప్రముఖులు రేడియోద్వారా అభిప్రాయము వెల్లడించిరి.

లండనులైమ్సు హెచ్చరిక

లండను, నవంబరు 11:—

జర్మనీమాట విని బ్రిటను అమెరికాలతో యుద్ధముపెట్టుకొనుటయో లేక సౌమ్యవైఖరి అవలంబించుటయో జపాను ఈశ్వరలో నిశ్చయించుకొనవలసి యుండునని యు మొదటిరీతిగా నిశ్చయము చేసికొనుట జపానుకు వినాశకరమనియు లండను టైమ్సుపత్రిక జపానును హెచ్చరించినది.

మలయాఅభిప్రాయము

సింగపూరు, నవంబరు 11:—

బ్రిటనుకు అమెరికా సంయుక్తరాష్ట్రములకు మధ్య అపోహలు కలిగించుటకు జపాను పన్నినతంత్రము విఫలమైనందుకు బ్రిటిషు మలయాలో చాలా సంతసముగా నున్నది. బ్రిటిషు నౌకాదళము తోపాటు దూర ప్రాచ్యమునకు ఎక్కువ బ్రిటిషు విమానములను గూడ పంపవలెనని ఇచ్చటి ప్రముఖులు హెచ్చరించుచున్నారు.

మలయాను జపాను ముట్టడించుచో బ్రిటను ఒంటరిగా 6 నెలలలో ముట్టడిని భేదించగలదని దూరప్రాచ్య బ్రిటిషు సర్వసేనాని చెప్పెను. అమెరికాసంయుక్తరాష్ట్రములు కలియుచో అంతకాలము పట్టదని వీరు చెప్పిరి.

ఇండియా అభిప్రాయము

బొంబాయి, నవంబరు 11:—

జర్మనుసేనల నెదుర్కొనుటకు తగిన సేన ఇండియాలో తయారుగా నున్నదని చర్చిలుగారు ప్రకటించుచో భారతీయులకు ధైర్యముగా నుండునని హిందూస్థాన్ టైమ్సు వ్రాసెను.

బ్రిటను రష్యా అమెరికాసంయుక్త రాష్ట్రముల కలయిక తప్పక ఫలప్రదమని టైమ్సు ఆఫ్ ఇండియా పత్రికయు, జపాను-అమెరికాసంయుక్త రాష్ట్రముల మధ్య జరుగుచున్న రాయబారములలో చైనా క్షేమమును విడనాడగూడదని బొంబాయి క్రానికల్ పత్రికయు వ్రాసెను.

రాయలసీమ మహాసభ

(4 వ పేజీ తరువాయి)

యితీ ఆక్టు - జిల్లాబోర్డుకండి తొలగిస్తూన్నది. గ్రామాధికారులకు జిల్లా బోర్డులసంబంధం వద్దనినా యభిప్రాయము. మీరు పంచాయితీ ఆక్టు మార్పును గూర్చి పోరాడవద్దు "మాకు గూడ హక్కు గలిగించండి" అని మాత్రం కోరుట భావ్యము. ప్రజాప్రభుత్వము వస్తే ఈ పంచాయితీలు బాగుగ ఏర్పడును. మీకును పంచాయితీకిని ఏమి సంబంధము? మీ హక్కు మీ నడవడినిబట్టి స్థిరపరచుకొనవలసినదే. మీ సద్గుణములు మిమ్ములందరికి దెచ్చును, దయ శాంతి పరోపకారము ఈ గుణములు మీకుండవలెను. నా కుటుంబమునకు నా వంశమునకు శాశ్వతకీర్తి కలుగవలెనని మీరు పని చేయవలెను. ప్రజాసేవయే మీ ముఖ్యమైన పని. సేనే మరి మత్రిగావస్తే (ఖండితముగ రాను) మీకు అధికారం ఉండవలసిన దనె చెప్పుదును. గాంధి మొదలగువారు చేయు సేవగూడ ప్రజాసేవ యేగదా? అట్లే మీరును చేసినయెడల మీ హక్కులు వచ్చును.

మీ సంగతిసందర్భాలు

మీ ఉద్యోగములలోని కష్టములు జమబంది వగైరా అనేకఖర్చులు ఉన్నవి. చిన్న జీతములతో జీవనంచేయడం కష్టమె. అలవెన్సులు బత్తాలు మీకు లేకపోవుట చాల కష్టము. మీకు జీతాలు జాస్తిచేయవలెను. మీకు గ్రామచట్టాలు ఆక్టులు అన్ని బాగా తెలిసిఉండవలెను.

ముగింపుమాటలు

రెడ్డి, కరణము, మీరు అన్యోన్యముసోదరబుద్ధితో ఉండవలెను. మీరు ఒకటిగా వుంటే అధికారిమాట మీ గ్రామాల్లో చెల్లదు. అంతేగాక గ్రామానికి చాలమేలు చేయగల్గుదురు. గ్రామానికి చెరుపుచేయవద్దంటి. విద్యను సంపాదించండి. మీ గ్రామాలలోపల ప్రజలనందరిని ఆక్షరాస్యులనుగా జేయండి. సర్కారునుండి వచ్చుకాగితాలు ఒకమూలలో పారవేయక- దస్త్రాలలోకట్టక జనులుఅందరు చదువునట్లు చేయండి, చర్చించండి. ఉద్యోగస్థుల జీతాలన్ని మన గ్రామరైతులు ఇస్తూన్నారు. జాతి మతభేదాలు గాని స్త్రీపురుషభేదాలుగాన్నీ లేకుండ అందరు అక్షరాస్యులు గావలెను. ఆపుడు ఎవరికి వారు చదువుకొందురు. సకలజనరిపి మంచి తీర్మానాలు చేయండి. అదియే నా సంతోషము." అని అధ్యక్షులు చెప్పి ముగించిరి.

సాధారణసమావేశం

తర్వాత రాత్రి 7 గంటలకు ఆదోని తాలూకా గ్రామోద్యోగుల సాధారణసమావేశము శ్రీ కలుదేవకుంట శివారెడ్డిగారి అధ్యక్షతను జరిగి, కొన్ని తీర్మానములు తీర్మానించిరి.

భోజనానంతరము రాత్రి 9 గంటలకు బళ్లారిజిల్లా సంఘపు తాత్కాలిక కార్యనిర్వాహకవర్గము సమావేశము గావింపబడి, బళ్లారిజిల్లా గ్రామోద్యోగులసంఘ తాత్కాలిక కార్యనిర్వాహకవర్గపు వెన్నికలు శ్రీ మానేపల్లి సంజీవరెడ్డిగారు కేంద్ర సంఘ అధ్యక్షులుగా ఎన్నకోబడి, అరికెర భీమరెడ్డి అధ్యక్షులుగాను బళ్లారి కిరణం రామారావుగారిని, ఉపాధ్యక్షులుగాను, కార్యదర్శి ఎ. హనుమంతరావుగారును, సహాయ కార్యదర్శి పరూరు సంజీవరావుగారును మరి తదితర సభ్యులు సభ్యులు ఎన్నుకోబడిరి. కార్యదర్శిగారి వందన సమర్పణములతో సభ సమాప్తి గావింపబడెను.

ఆహ్వాన సంఘాధ్యక్షులు ఆదోని మహాసభ కార్యదర్శిగారును, శ్రీ దక్షిణామూర్తి శ్రీ నారాయణరావు, శ్రీ ఈశ్వరగౌడు, కలుదేవకుంట శివారెడ్డిగార్లు మహోన్నతమైన సన్మానము గావించినందులకు తమ అభినందనములు దెల్పిరి.

9 వ తేది ఉదయము నాయకులందరికి ఫోటో తీయబడెను. ఆంధ్రపత్రిక - ఆంధ్రప్రభ - హిందూ - ఎక్స్‌ప్రెస్ విలేఖరులకు సన్మానము జరిగెను. విందుకూడ జరిగెను. ఆంధ్ర-ఆంగ్ల దైనిక పత్రికాసంపాదకులకును విలేఖరులకును ఆహ్వానసంఘంవారు తమ సాదర అభిమానము జూపి గౌరవించిరి.

రాబోవు మహాసభ చిత్తూరుజిల్లా తిరుపతిలో జరుపబోవునట్లు సూచించుచు తీర్మానించిరి.

కార్యనిర్వాహకవర్గ సమావేశము

కార్యనిర్వాహకవర్గ సమావేశము డిసెంబరు 2 వ వారములో నంద్యాల్లో కేంద్ర సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము జరుపునట్లు తీర్మానించిరి.

సెంట్రల్ అసెంబ్లీ బై - ఎలక్షను

(o)

వోటర్లకు పటేలుగారి విజ్ఞప్తి

కాంగ్రెసు అభ్యర్థినే బలపరచవలెను

వార్ధా, నవంబరు 11.—

భారతఅసెంబ్లీలో ఆనీగారి స్థానానికి కాంగ్రెసువారు వామనరావు జోషిగారిని అభ్యర్థిగా నిలిపారు. విదర్భ వోటరులందరూ జోషిగారికే వోట్లు నివ్వవలెనని కోరుతూ భారత కాంగ్రెసు పార్లమెంటరీక మిటీ అధ్యక్షుడు సర్దారు వల్లభాయి పటేలు భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఆచార్య జె. బి. కృపాలనీగార్లు యీలాగు వక్రకటనచేశారు.

"ఎం.ఎస్. అనీగారుగారు భారత అసెంబ్లీ సభ్యతకు రాజీనామానిచ్చి రాజప్రతినిధికార్య సంఘ సభ్యతను స్వీకరించినందున అనీగారు జాతీయ రాజకీయరంగమునుంచినిర్గమించారు. భారతీయుల అనుమతిలేకుండా ఇండియాను బ్రిటనుదొరతనంవారు యుద్ధంలోకి దింపారు దీనిని విదర్భ వోటరులు ఆమోదిస్తారా? భారత స్వపరిపాలనమునుగురించి యిండియా మంత్రి చేస్తూవున్న ప్రకటనలను, అట్లాంటిక్ చార్టరుకు బ్రిటను ప్రధానమంత్రి చర్చిలుగారు చేసిన వ్యాఖ్యానమును విదర్భవోటర్లు ఆమోదిస్తారా? భారతీయుల అనుమతిని పొందకుండా ఇండియాను యుద్ధంలో దింపినందుకు కాంగ్రెసువారు తమ అసమ్మతిని తెలుపుతున్నారు. భారతదేశానికి తగిన రాజ్యాంగ విధానమును సిద్ధపరచడానికిన్నీ భారతదేశంలో స్వపరిపాలనమును యేర్పరచడానికిన్నీ భారతీయులకు హక్కువుందని కాంగ్రెసువారు స్పష్టంగా తెలుపుతున్నారు. గనుక ఈవిదర్భ వోటరులలో ఈ రెండువిషయాలలోను కాంగ్రెసువారికి తోడ్పడగోరేవా రందరు భారత అసెంబ్లీకి కాంగ్రెసువారు అభ్యర్థిగా నిలిపిన వామనరావు జోషీగారికే వోట్లు నియ్యవలెనని మేము కోరుతున్నాము.

వీరవామనరావు

వామనరావు జోషీగారు గొప్పజాతీయవాది. ఇతడు అనేకసంవత్సరాలనుంచి దేశసేవ చేస్తున్నాడు. ఇతడు భారతమాత వృద్ధసేవకుడు. ఇతని జాతీయసేవయొక్క స్వర్ణోత్సవమును యీ మధ్యనే విదర్భరాష్ట్రమందంతటా కాంగ్రెసువారు మహావైభవముగా జరిపారు. భారతస్వరాజ్యంకోసం యితడు చాలా దీక్షగా పనిచేస్తున్నాడన్న సంగతి మీ కందరికి బాగా తెలిసేవుండు. ఈ రాష్ట్రము వారు జోషీగారికి యిచ్చిన వీరవామనరావు బిరుదము సర్వవిధములా సార్థకమైనదే గనక యీ రాష్ట్రంలో వోటరులందరూ యీ వీరునకే వోట్లనిస్తారని మేము నమ్ముతున్నాము. ఇందువల్ల వీరు దేశగౌరవమును నిలవబెట్టినవా రవుతారు. వోటుచేసే అధికారం కలవారు ప్రజలకు ట్రస్టీలవంటివారు. గనక వారు తమ వోట్లను ప్రజలకు లాభం కలిగేలాగే వుపయోగించవలెను. కాంగ్రెసుకు చేరిన స్త్రీలూ పురుషులూ యేభయియేళ్ళ నుండి అధికమైన స్వార్థత్యాగంతో దేశసేవ చేస్తూ చాలా కష్టాలకు పాలైనారు."

(ఆ. ప్రె)

ఉత్కళంలో మిశ్రమ మంత్రివర్గం

పల్లాకిమిడి మహారాజు, మిశ్రాగార్లు ఢిల్లీ వెళ్లుట

కటకు, నవంబరు 11:—

పల్లాకిమిడి మహారాజుగారున్నూ, గోదావరీమిశ్రాగారున్నూ యీనాళఢిల్లీ వెళ్లారు. 17 వ తేదీని మళ్లీ యిక్కడికి వస్తారు ఈ నెల 20 వ తేదీని గవర్నరు పూరీకివెళతాడు. ఈలోగా వీరిద్దరు మళ్లీ గవర్నరుతో మాట్లాడుతారు. (ఆ. ప్రె.)

శ్రీ బి. జి. ఖేర్

వాల్తాగంటి, నవంబరు 12:—

బొంబాయి ముఖ్యప్రధాని శ్రీ బి. జి. ఖేరుగారు నేడిక్కడికివచ్చిరి. ఈ సాయంత్రం గాంధిమహాత్ముని చూచెదరు సంస్థాన ప్రజాసంఘకార్యదర్శి బల్వంతరాయిగారు గూడ వచ్చిరి డా. పట్టాభిగారు యీ సాయంత్రం యిక్కడికి వచ్చెదరు. (ఆ. ప్రె.)

అనంతపూరు జిల్లాబోర్డు

ఆర్. కోటీశ్వరరావు నాయుడుగారు పెన్షనులు అసిస్టెంటుగ నియమింపబడిరి

మదరాసు, నవంబరు 12:—

అనంతపురం జిల్లాబోర్డు రద్దుచేయబడినందున, జిల్లాకలెక్టరు స్పెషలు ఆఫీసరుగ నియమింపబడిరి. వారికి తోడ్పడుటకు పెన్షనులు అసిస్టెంటుగ ఆర్. కోటీశ్వరరావు నాయుడుగారు నియమింపబడిరి.

బొగ్గుగనుల కార్మికులకోరికలు

మధ్యవర్తిసంఘముయొక్క నిర్ణయము

వాషింగ్టను, నవంబరు 11:—

అమెరికా సంయుక్త రాష్ట్రములలో ఉక్కు కంపెనీల సొంతమైన బొగ్గుగనుల కార్మికులు కోరిన కోరికలను విచారించి మధ్యవర్తిసంఘముఒకనిర్ణయమునకువచ్చెను. ఇతర బొగ్గుగనులకార్మికుల కిచ్చుచున్నంత జీతము ఈబొగ్గుగనులకార్మికులకు గూడ నొసగవలెనని ఈసంఘము నిశ్చయించెను. కాని కార్మికయూనియనులో చేరనివారికి ఈ బొగ్గుగనులలో పనియిచ్చుగూడదను కోరికను మాత్రము ప్రస్తుతము అంగీకరించలేదు.

జర్మను లేప్రాంతాలలోను ముందుకు పోలేదు

లండను, నవంబర్ 12:—

నిన్నరాత్రి జర్మను రేరంగములందును యెక్కడను యేమాత్రమును ముందుకు పోలేకపోయిరని సోవియటు ప్రచురణశాఖాధికారియం, లాజోవిస్కీగారు కూటబీషేవులో ప్రకటించిరి.

అత్యుత్తమమైన

వజ్రములకు

నవనాగరక ఆభరణములకు

నమ్మకమైన స్థలము.

'బావలాల్'

"రామకోటి" బిల్డింగ్

రత్న బజారు

పార్కుటౌన్, మదరాసు.

మా షాపు ఆదివారములలో మధ్యాహ్నము 1 గంటవరకు తెరచియుండును.

ఆరోగ్యమైన బిడ్డ

ఆరోగ్యమైన బిడ్డకు ప్రేగులు శుభ్రముగా నుండవలెను. సక్రమవిరేచనమునకు అనుదినము బాబాబాటర్ వాడుడు.

Ba-Ba Water

బిడ్డలకు సంజీవి

అన్నిచోట్ల అమ్మబడును.

ది బాబా వాటర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

హైదరాబాద

లండను మార్కెట్టు

(యా. ప్రె. కేబిల్)

లండను, నవంబరు 11

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు చాలావరకు స్థిరంగానుండెను. గిల్టు-ఎడ్జ్‌లు పూర్తిగా నిలకడతో నుండెను. రైలుపట్టాలు నలబిసుగా నుండెను. పారిశ్రామిక షేరులు అభివృద్ధి గాంచెను. హాలీస్ట్రీలు మూయబడెను.

విదేశ ధరలు

(యూటరు ప్రత్యేకవర్గము)

లండను వెండి బంగారు

లండను, నవంబరు 11:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23 1/2	23 1/2
బొన్సు బార్ బంగారు పౌ	8 8-0	8-8

లండను మారకము

లండను, నవంబరు 11:—

	కడపటిధర	నేటిధర
తంతెమీద		
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
టు	4.03½	4 03½
,, మాడ్రిడ్	40.50	40.50
,, మాంట్రియల్	4 48 4 47	4 48 4 47
,, బరకు	17.30/17.40	17.30/17.40
,, బొంబాయి(కొ)	1/5 31 32	1/5-3 32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

లండను స్టాక్ మారకము

లండను, నవంబరు 11:—

	కడపటిధర	నేటిధర
యూపాయిపత్రములు	3½% పౌ 69½	69½
కాన్సోల్సు	2½% 82 1/4	82-1/4
కన్వర్షనులోను	3½% 106-1/2	106-1/2
యుద్ధపత్రములు	3½ 104-5/8	104-5/8
ఫండింగులోను	4% 114-1/2	114-1/2
విక్టరీబాండ్లు	4% పౌ 113⅞	113 7/8
చార్టర్డుబ్యాంకు ఇం॥ & సి.	9-1/4	9-1/4
ఈస్టరను బ్యాంకు	పౌ 5/-	5-
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు	79½	79/-
నేషనల్ బ్యాంకుఆఫ్ఇండియా	86/-	86/

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, నవంబరు 11:—

స్టాక్ ఎక్స్ఛేంజి ధరలు స్థిరంగానుండి అన్నిటిలో వ్యాపారం ఎక్కువగా జరిగెను. దూది, బొగ్గులు, తేయాకులు ముఖ్యపారిశ్రామిక వాటాల వెలలు కూడా పెరిగెను. ఇంజనీరింగు వాటాలు గవర్నమెంటు సెక్యూరిటీలు మార్పులేకుండెను.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, నవంబరు 11

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగుపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రూ. అ. పై
బ్రోచ్(కొత్త ఎప్రిల్ మే 1942)	241 12
ఉమ్రా (డిసంబరు-జనవరి)	206 0 0
,, (మార్చి-1942)	196 0-0
బెంగాల్ (డిసంబరు-జనవరి)	147-8-0
,, (మార్చి-1942)	151-0-0
,, ,, అత్యధికధర	242 12 0
,, ,, అత్యల్పధర	238-12 0

దూది ధర మందముగా ప్రారంభమై మరింత తగ్గెను. తరువాత కొంత అభివృద్ధి గాంచి మళ్లీ తగ్గి ముగింపు వేళకు కొంతనిలకడ జెందెను.

బొంబాయి పంటలు

బొంబాయి, నవంబరు 11:—

గోధుమలు	(మే)	రూ 6-13 3
అవిశెగింజలు	(మే)	రూ 8-15 3
వేరుసెనగలు	(ఫిబ్ర)	రూ 45-9-6

(అ. ప్రె.)

కొలంబో రబ్బరు

కొలంబో, నవంబరు 11:—

నేడు రబ్బరువెల చాప 56

క్రేప్ 57½ సెంట్లు.

నిన్నటి ముగింపువెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ. 34/25

కొబ్బెరనూనె తెల్లది (యఫ్. ఓ. బి. టన్ను 1-కి) రూ. 325/00 (నామకం)

(అ. ప్రె.)

మదరాసు మార్కెటు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, నవంబరు 12:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట) రు. అ. పై.

64/2 నిప్పాన్ చలవరకం	17-10-0
64/2 కనుగ చలవరకం	17-8-0
84/2 నిప్పాన్ చలవరకం	19-8-0
84/2 ఫూజి 19/- 84/2 నిప్పాన్ గ్రే	

జపాను బూడిదవర్ణం ప్రత్తినూలు

(10 పౌనులకట్ట) పెగోడా స్టాకులేదు

,, ఫూజి స్టాకులేదు 60 కాస్టల్

జపాను రెయాన్ నూలు (సింగిల్సు)

(10 పౌనుల కట్ట) 150 (ఏ)

ఫూజి 80-10-0 (150 నెం. 1) జోతి 80-4-0

800 (ఏ) ఫూజి 120 (ఎ) ఫూజిస్టాకు లేదు

జపాను రెయాన్ నూలు (డబుల్సు)

(10 పౌనులకట్ట) 2/150 స్టార్

ఎలిఫెంటు 88 8-0 2/150 హోట్ ఎలిఫెంటు 88-8-0 2/150 సోవో 2/120 నెమలి 41/- 2/120 సోవో 39-0-0

మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు

40 నెం. (5 పౌకట్ట)	7-7-0
40 నెం (5పౌనులు) బూడిదరంగు	10-13-0
80 నెం (5 పౌనులు)	

(కోయంబత్తూరు మిల్లునూలు)

40 నెం (10 పౌ) రంగనిలాన్	14-13-0
40 నెం (10 పౌ) కామధేను	14- 4-0
40 నెం (10 పౌ) కోయంబత్తూరు ఉడమాల పేట యితర రకాలు	14-15-0
60 నెం. వయనీరు (5 పౌనులు)	10-14-0
కొత్తారి (5 పౌనులు)	10-13-0
60 నెం. యితర మిల్లులు (5 పౌనులు)	10-4-0
,, ,,	10-8-0

ఇత్తడి రాగిరేకుల ధరలు

మదరాసు, నవంబరు 12:—

ఎల్లో మెటల్ షీట్స్ ఎ. సి. సి.	20 × 40
,, ,, (బారువ)	430-0-0
రాగిరేకులు 20 × 40 (బారువ)	425 0-0
,, ,,	430-0-0

పదునుచేసినతోళ్లు చర్మములు

పదునుచేసిన ఆవుతోలు పైభాగము బెంగ్లూర్సు

,, (5-5½) రు 0-15-3 టు 1-0-6

కిలో (6-6½) ,, అ 0-14-0 టు 0-15 0

కిలో (8-8½) అ 0-13-3 టు 0-14-0

పదునుచేసిన ఆవుతోలు విజయనగరం

కిలో (6-6½) అ 0-14-0 టు 0-14 9

,, (10-12) అ 0 10 6 టు 0 10 9

పదునుచేసిన గేదెదూడతోలు

1½ 2 పౌ 0-14 6 టు 0-15-9

పదునుచేసిన ఆవుదూడతోలు

1½ 1¼ పౌ రు 1-7-6 టు 1 9 6

చెన్నపురి ధరలు

చెన్నపురి, నవంబరు 12:—

ఇండియాప్రభుత్వ ఋణపత్రములు

3½% 1948-52 97/14/0 3% 1941 100/-, 3% 1951-54 97-14 0 3% డిఫన్సు ఋణము 1946 102-0-0 3% 1963-65 95 0-0 3½% జి. పి. 96-0-0 3½% 1947-50 98-3-0 4% 1943 103/14 4% 1960-70 110-12-0, 4½% 1955-60 114-12-0 5% 1945-55 111/3.

వేరుసెనగలు

చెన్నపురి, నవంబరు 12

(531 పౌ॥ బా॥ 1-కి ఎన్స్ కోస్తాగిడ్డంగులు)

మెషిక్‌పప్పు ఆఫీసురకం	32-8-0
స్థానిక రకం	
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	64/- 65/-
ఎక్స్‌పెల్లర్	70-0-0 71 0-0
టెంకాయనూనె కాండి పెనాంగ్ 500 పౌ గలది వెల	కొలంబో 75-8-0
ఆముదము (మిల్ డిలివరి) ఎక్స్‌పెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	1-వ రకం 79-0 0.

చక్కెర ధరలు

ప్యారీ	30-0-9
కాన్పూరు	28-14-9 29 2-9
ఉయ్యూరు	29-0-9
సామర్లకోట	29-0-9

వెండి బంగారు ధరలు

చెన్నపురి, నవంబరు 12:—

సవరను 1-కి (టోకుధర)	29-7-9
సవరను 1-కి (చిల్లరధర)	29-8-0
మింటుబార్ గోల్డు తు॥1-కి (రెడి)	43-7-0
,, ,, (వా)	43-8-0
గోల్డుమూసా తులము 1-కి	43-3-0
సీమవెండి తులము 100-కి (రెడి)	63-14-0
వెండి ,, (వా)	63 0-0
కాండి తులము 1-కి	0-10-6

మదరాసు రేడియో

(14-11-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం 211 మరియు 41-2 మీటర్లు) ఉదయం 7-30 గం. తెలుగు వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. వర్తమాన విషయాలు - లేదా సంగీతం. 8-0 గం. గ్రామఫోను రికార్డులు 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ పి. యన్. నరసింగరావు (గాత్రం) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ పి. యన్. నరసింగరావు (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. స్త్రీలకై ప్రసారం. 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. హైస్కూళ్లకై ప్రసారం. 2-15 గం. ఎనామెల్ వర్కున్ వివరణ. 2-30 గం. ఆంగ్లమున వాటిక. 2-40 గం. భజన రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై విద్యావిషయిక ప్రసారం. (తెలుగు) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డు. 5-0 గం. శ్రీ తురయూరు యం. రాజగోపాలశర్మ (గాత్రం) 5-45 గం ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి గానం. 6-0 ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ టి. యస్. శేషాద్రిఅయ్యంగారు (గాత్రం) 6 35 గం. శ్రీమతి టి బృందా వీణ) 7-0 గం. తమిళమున ప్రపంచ వార్తల విమర్శ. 7-10 గం శ్రీ పి. కోదండపాణి (గాత్రం) 7-25 గం. వాణిజ్యవార్తలు. 7 30 గం. తెలుగులో వార్తలు. 7-35 గం తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ తురయూరు యం. రాజగోపాలశర్మ (గాత్రం) 8-30 గం. ప్రపంచవిషయాలు (బి. బి. సి. ప్రసారం) 8-45 గం. "సుభద్రార్జున" తమిళ నాటకం. 9-0 గం. ఏ. ఐ. ఆర్. విద్వాసుడు (మురళి) 9-15 గం. స్థానికవార్తలు ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి. ప్రసారం) 10-0 గం. ఢిల్లీలో వలె. హిందూస్థానీ సంగీతం. 10-30 గం. ముగింపు.

(60 98 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్ల లో వలె. 5-45 గం. విరామం.

87-34 మీటర్లు.) 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె. 6.5 గం గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) 6 35 గం. కన్నడమున వార్తలు. 6-45 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 7-45 గం. జంత్రసమ్మేళనం. 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. శ్రీమతి టి. బృందా (వీణ) 10-0 గం. యూరోపియను సంగీతపురికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1 వ ప్రసారం (396 మీటర్లు.) ఉదయం: 7 30 గం. గ్రామఫోను రికార్డులు. 7-40 గం తమిళమున వార్తలు. 7-50 గం. కొరానుపఠనం. 8-0 గం. గ్రామఫోను రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. గ్రామఫోను రికార్డులు. 9-0 గం ముగింపు.

2-వ ప్రసారం మధ్యాహ్నం: 1-0 గం. ఫిలింపాటలరికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ హెచ్. యస్ మాధవాచార్ (గోటువాద్యం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. విద్యావిషయికప్రసారం. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం 5-0 గం. శ్రీ సేలం జి. దేశికన్ (గాత్రం) 5-45 గం. ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి. 6-0 గం ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6-31 గం. శ్రీ పి. యన్. ఆంగప్పపిళ్లై (నాగస్వరం) 7-0 గం. వర్తమాన విశేషాలు, 7-15 గం. మహాకావ్యాలనుండి పఠనం. 7-30 గం. ప్రకటనలు, తమిళ నాటిక 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం శ్రీ పి. యన్. అంగప్పపిళ్లై (నాగస్వరం) 8-30 గం. ప్రపంచవిషయాలు (బి. బి. సి. ప్రసారం) 8-45 గం. శ్రీ సేలం జి. దేశికన్ (గాత్రం) 9 20 గం. ఆంగ్లమున వార్తలు 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తలవిమర్శ. (బి. బి. సి. ప్రసారం) 10-0 గం. ముగింపు.

గౌరవరాజధాని మేజిస్ట్రేటుగా ఆంధ్రస్త్రీ నియమింపబడుట

మదరాసు, నవంబర్ 11:—

డా॥ పి. వరదరాజులు నాయుడుగారు మా భార్య శ్రీమతి రె. సరస్వతి రావు లిద్దరినీ కే. యల్. కే. రావు సతి మదరాసు నగరమున రెండేండ్లవరకు గౌరవ రాజధాని మేజిస్ట్రేటుగా నియమింప బడిరి.

యల్-ఐ-యం సంఘ సభ

మదరాసు నవంబర్ 10:—

11 వ యల్. ఐ. యం. మహాసభరాబోవు క్రిస్మసు వారంలో జరపటానికి సంఘ కార్యవర్గం నిన్న సాయంత్రం సభలో నిశ్చయించినది.

మద్రాసు హైకోర్టు:

మధుర మీనాక్షి దేవాలయ ప్రవేశ తగాదా

సబ్‌జడ్జి ఆర్డరుపైవచ్చిన రివిజనుపిటిషన్లు కొట్టివేసిరి

(ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ బర్న్ గారలు)

చెన్నపురి, నవంబరు 11:—

మధుర మీనాక్షి ఆలయమునందు హరిజనులు ప్రవేశించిన సందర్భమున వచ్చిన దావాలో మధుర సబార్డినేట్ జడ్జి ఉత్తర్వుపై ప్రతివాదులతరపున దాఖలుచేయబడిన సివిల్ రివిజను పిటిషన్లు, వాదుల ప్రతి ఆక్షేపణల సందర్భమున న్యాయమూర్తులు నేడు ఉత్తర్వులనిచ్చిరి.

1939 వ సం॥రము జూలై 8 వ తేదీన కొందరు హరిజనులు మధుర మీనాక్షి దేవాలయమును ప్రవేశించిన మీదట కొందరు ఆరాధకులు దేవాలయము మహాసంప్రోక్షణ ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు జరిపించవలసినదిగను, ఇకముందు హరిజనులు ఆలయమునందు ప్రవేశించకుండగను కోర్టువారు ఉత్తర్వులనివ్వ మధుర సబార్డినేట్ జడ్జి కోర్టులో దావా తెచ్చిరి అది విచారణలోనుండగ మద్రాసు హరిజన దేవాలయ ప్రవేశచట్టము అమలులోనికి వచ్చెను. అందుమూలమున ప్రతివాదులు దావాకు అవకాశములేదనివాదించగా అసలు చట్టమే చెల్లదని వాదులు తెలిపిరి. సబ్‌జడ్జి సదరుచట్టం శాస్త్రీయమైనది, రాష్ట్రశాసన సభవారి అధికారములోనిదనియు దేవుడు దేవాలయములోని ప్రార్థన పద్ధతులను, ఆచార విధానములను, అర్చనక్రమమును ప్రతి వాదులు వ్రాతమూలకముగ తెలుపుకొనవలెనని ఉత్తర్వుచేసిరి.

దానిపై ప్రతివాదులు హైకోర్టున సివిల్ రివిజను పిటిషన్లను, వాదులు ఆక్షేపణలను దాఖలుచేసిరి.

శ్రీ ఎన్. రాజగోపాల అయ్యంగారు ప్రతివాదుల తరపున వాదించుచు దేవాలయ ప్రవేశచట్టం (1939) నల్లదావా రద్దయిపోవుటలేదా అనునది ప్రస్తుతసమస్య అనిరి.

విచారణ జరుగుచున్నపుడు పిటిషనర్లు చర్చను పెంచుటగాదా అని ప్రధానన్యాయమూర్తి అడిగిరి.

చట్టముసందర్భమున ఇది చర్చను పెంచునని న్యాయవాది ఒప్పుకొనిరి.

న్యా॥ బర్న్ గారు వ్రాతపూర్వకమైన వాఙ్మూలమును దాఖలుచేయ ఇష్టములేనిచో క్రిందికోర్టువారు తీర్పుపై అవసరమయిన అప్పీలు చేసుకొనవచ్చునని సరి

ప్రధానన్యాయమూర్తి ప్రతివాదులు ఇప్పుడు హైకోర్టుకువచ్చుట సరిగాదనియు అట్లు చేయుట కోర్టుకముందే ఏడిచినట్లున్నదనియు చెప్పిరి.

న్యాయమూర్తుల ఉత్తర్వు

న్యాయమూర్తులు రివిజను పిటిషనును కొట్టివేయుచు సదరు పిటిషన్లు దాఖలు చేయబడుట విచారకరమనియు దానిమూలమున క్రిందికోర్టులో జరుగుచున్న ప్రధానమైన కేసువిచారణ 18 నూసములు ఆలస్యమైనదనిరి. ప్రతివాదులు వ్రాతమూలకముగ వాఙ్మూలమును దాఖలుచేయ నిర్బంధము లేదనిరి.

క్రిందికోర్టువారి ఉత్తర్వు అక్రమమని గాని, అశాస్త్రీయమని చెప్పుటకు గాని వీలులేదనిగ క్రిమినల్ ప్రొసీజరుకోడ్ 115 వ సెక్షన ప్రకారం సబ్‌జడ్జి నిర్ణయ మిచ్చినపుడు అప్పీలుకు అవకాశములేనిచో ప్రతివాదులు హైకోర్టుకు రావచ్చును. ఈ సందర్భమున సబ్ జడ్జి నిర్ణయముపై అప్పీలుకు ప్రతివాదులకు సావకాశమున్నది. హైకోర్టువారు కలుగజేసుకొనకుండినంతమాత్రమున అన్యాయము జరిగిపోవునను భయము లేదు. అని అభిప్రాయపడిరి. వాదుల ఆక్షేపణలను గూడా కొట్టివేసిరి.

శ్రీ ఎన్. రాజగోపాల అయ్యంగార్ పిటిషనర్ తరపునను, అల్లాడి కృష్ణస్వామయ్యగారు ప్రభుత్వముతరపునను, శ్రీ టి. ఎల్. వెంకట్రామయ్యరు రెస్పాండెంట్ల తరపునను వాదించిరి.

* * *

భారతరక్షణ నిబంధనలక్రింద కేసు

(న్యా॥ హార్విల్ గారు)

చెన్నపురి, నవంబరు 11:—

రెండవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుచే లోగడ విద్వేషకరపత్రములు కలిగియున్నందులకు భారతరక్షణ నిబంధనల క్రింద 15 మాసములు శిక్షింపబడిన శ్రీ కె. సత్యనారాయణగారి తరపున దాఖలు చేయబడిన రివిజను పిటిషనును న్యాయమూర్తి నేడు అడ్మిటు చేసుకొనిరి.

శ్రీ ఎస్. సూర్యప్రకాశంగారు అప్పెలెంటు తరపు అపియరు అయిరి.

రక్షణీయమగు పెయింటింగు

నేటి వ్యాపారములో ముఖ్యసాధనము

ఫ్యాక్టరీలోను, వర్కుషాపులోను రక్షణీయమైన పెయింటును వాడుటవలన చాల ప్రయోజనముగా నుండునని పారిశ్రామిక సంస్థలు గమనించియున్నవి. దాని అలంకార శోభనే గాక, బహిరంగముగా నున్న వాటికి పెయింటు రక్షణ యొసగి, భవనముల మనుగడ యెక్కువచేసి చాలకాలము వరకు మరమ్మతులు లేకుండా చేయును. అందుచేతనే జె. అండ్ యన్. సర్టిఫైడ్ కంట్రాక్టరు తరచుగా పెద్దపెద్ద పరిశ్రమలలో పెయింటు పనుల నిర్వహించును. అతడు యెల్లప్పుడు తన జె. అండ్ యన్. పెయింట్లతో మితవ్యయమున తన యజమానునకు తృప్తికలుగజేయును.

నిర్దుష్టముగాను, చౌకగాను పనిచేయుటకు

యీ గుర్తే హామీగా నుండును . . .

'సర్టిఫైడ్ కంట్రాక్టరు స్కీము'

25 సం॥లు పైగానుండి ఇండియాలో, శ్రేష్ఠమైన పెయింటుల వ్యాపారము చేయుచున్నందున జాన్‌సన్ అండ్ నికాల్‌సన్ వారు, పెయింటరుల తారతమ్యమును బాగుగా గుర్తింపగలిగి యున్నారు. సి. సి. యస్. ఒక కో-ఆపరేటివ్ స్కీము. అందుమూలమున శ్రేష్ఠమైన పెయింటింగు, అలంకరణముల వ్యాపారసంస్థలు పైన మీరు చూచిన గుర్తును చూపుదురు.

అది మీకు ఎట్లు లాభించును

మీరు ఈ గుర్తును ఒక పెయింటి సు షాపు బయట చూచినప్పుడు, అది ప్రసిద్ధిజెందిన షాపనియు, వారి పనులు పోడిమిగాను, నిర్దుష్టముగాను నుండుననియు తెలియును. ఏవిధమయిన పెయింటు పనియైన పెద్దదైనను చిన్నదైనను, సాధ్యమగునంత బాగుగా చేయుదురు.

CERTIFIED
PAINTING CONTRACTOR

వివరములకు:— యం. అరుణాచలం, 172, లాయడ్సురోడ్డు, రాయపేట-మద్రాసు.
యన్. టి. పటేల్, 124, పూనమల్లి హైరోడ్డు, కీల్‌పాక్-మద్రాసు.
కె. కమలాకన్నన్, 14, తిరుమలైపిళ్లయివీధి, శ్రీనివాసపురం, రాయపేట-మద్రాసు.
ఎ. సుబ్రహ్మణ్యం, బళ్లారి, మహమ్మద్ రహ్మతుల్లా - కడప.

QUALITY PAINT PRODUCTS
జెఎన్‌సన్ అండ్ నికాల్‌సన్ (ఇండియా) లిమిటెడ్.
J N. 1840

వెండ్రుకలు మృదువుగా నుంచుకొనుటకు-



60 P

ప్రశ్నపత్రముల వెల్లడిచేసిన కేసు

మీర్ మహమ్మదు అను గుమాస్తా 1940 అక్టోబరులో, మద్రాసుప్రభుత్వమువారు నడుపుచున్న ఇంజనీరింగ్, పరీక్షల ప్రశ్నపత్రముల నెట్లో వెల్లడిచేసెనని ఐ. పి. సి 165 సెక్షనుక్రింద నేరము మోపబడెగా ప్రధాన ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు ఆరునెలలు శిక్ష విధించిన సందర్భమున దాఖలు చేయబడిన రివిజను పిటిషనును న్యాయమూర్తి నేడు అడ్మిటు చేసుకొనిరి.

* * *

సెషన్సు:

ద్రోహనేరము

(న్యా॥ కుప్పిరామన్)

మదరాసు, నవంబరు 8:—

చేతాయన్ రహ్మాన్ అను వాడు 19-12-40 వ తేదీన దొంగపేరు చెప్పి రూ 40/- మనియార్డరును జనరల్ పోస్టాఫీసు బంట్రోతునుండి తీసుకొనయత్నించెనని మోపబడిన నేరమునకు ముద్దాయి నిర్దోషి అని జ్యూరీ అభిప్రాయపడినదానితో న్యాయమూర్తి అంగీకరించుచు ముద్దాయిని విడచిపుచ్చిరి.

* * *

ఫెడరల్‌కోర్టు అప్పీలునకు అనుమతి

మద్రాసు అమ్మకాలచట్టం మొదటిఅమ్మకాలసందర్భమున హైకోర్టువారిచ్చిన తీర్పుపై ఫెడరల్‌కోర్టుకు గవర్నమెంటు తరపున అప్పీలు చేసుకొనుటకు ప్రధాన న్యాయమూర్తి న్యా॥ బర్న్ గారలు అనుమతించిరి.

సత్యము! నమ్మండి!! గెల్వండి!!!



యీ కంపెనీ గవర్నమెంటులో రిజిస్టర్డు అయినది. రిజిష్టరు నెం. 374.

★ పోటీ నెం. 16 ★

మా సీలు అన్సరుతో ప్రతిసంఖ్య సరిగా సరిపోవు అన్సర్లు పంపినవారికి రూ. 26000 లున్నూ, మా సీలు అన్సరులోని 2 వరుసలతో మీరు పంపెడి అన్సర్లలో అవే రెండు వరుసలు సరిగా పంపినవారికి రూ. 9000 లున్నూ, మా సీలు అన్సరులోని 1 వరుసతో మీరు పంపెడి అన్సర్లలో అదే వరుస సరిగా పంపినవారికి రూ. 3500 లున్నూ, పొచ్చు అన్సర్లు పంపినవారికి రూ. 1500 లున్నూ యివ్వబడును.

54

ప్రవేశరుసుము 2 చతురములకు రు. 1/-

ప్రతి 16 చతురములు రు. 6/- లకు పంపుకోవచ్చును.

ముగింపుదినము: 19-11-41 ఫలితములు: 28-11-41

ఈ చతురములో 6 మొదలు 21 వరకుగల సంఖ్యలు వాడి అడ్డము, నిలువు, మూలగాను వేసి కూడినచో 54 మొత్తం రావలెను. ప్రతి చతురములోను ఒక సంఖ్య ఒకసారి మాత్రమే వేయవలెను.

నిబంధనలు:— పైన తెల్పిన రేటుప్రకారం యెన్ని చతురములైన తెల్లకాగితము మీద వేసి పంపవచ్చును. ప్రవేశరుసుము మనియార్డరు ద్వారా గాని పోస్టల్ ఆర్డరు ద్వారా గాని పంపవలెను. మనియార్డరు కట్టినయెడల మనియార్డరు రశీదు చతురములతో పంపవలెను. బహుమతులు పంచిపెట్టు మొత్తములు మాకు వచ్చే సొమ్ముపై ఆధారపడియుండును. ఫలితముల కొరకు చతురములతో అణా కాని కవరు పంపవలెను. ముగింపు రోజున కూడా మీ గ్రామములో సొమ్ము మనియార్డరుచేసి చతురములు పంపుకోవచ్చును. మద్రాసులో వున్నవారు స్వయముగా మా ఆఫీసుకు వచ్చి కట్టి రశీదు పొందవచ్చును.

ఈ పోటీకి సంబంధించిన అన్నివిషయములలోను మేనేజరు నిర్ధారణే కడపటిది. అదే న్యాయరీత్యా బద్ధమైనది. ఇది ప్రవేశమునకు ముఖ్యమైన మరతు.

సీలు అన్సరు నెం. 15 మరా:—సొమ్ము పంపకుండా చతురములు పంపిన

1 వరుస	17	18	7	8	యెడల అవి కేన్సల్ చేయబడును.
2 వరుస	5	6	19	20	వుత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
3 వరుస	16	11	14	9	అన్సర్లు మనియార్డర్లు యీ క్రింది విలాసమునకు
4 వరుస	12	15	10	13	పంపవలెను.

THE INDIAN DISTRIBUTING CO, (A P)
9 Francis Joseph St., G. T. MADRAS

దొంగనాణెముల పరికరములు కలిగినందులకు శిక్షలు

దొంగనాణెములు ముద్రణ పరికరములను గత ఏప్రిల్ 24 వ తేదీన తేనాంపేటలో శోధించినపుడు పోతిరెడ్ అను వాడు కలిగియుండెనని నేరము మోపబడెగా జ్యూరీ ముద్దాయి దోషిఅని నిర్ణయించిన దానితో న్యాయమూర్తి ఏకీభవించుచు ఆయిదేండ్లు శిక్ష విధించిరి.

* * *

క్రొత్త అడ్వకేట్లు

శ్రీ జి. శ్రీరామద్వారకేశ్వరరావుగారు మద్రాసు హైకోర్టు అడ్వొకేటుగ నేర్పుకొనబడిరి.

క్రొత్తజడ్జి అధికారం స్వీకరించుట

నవంబర్ 10:—

రా॥ బా॥ ఎన్. సి. కుప్పుస్వామి అయ్యర్ గారు మద్రాసు హైకోర్టు జడ్జిగ నేడు ప్రమాణము గైకొనిరి. న్యా॥ నూకెట్ గారితో ఫస్టు అప్పీళ్లను విచారిస్తున్నారు.

నీలగిరి విమానదాడిరక్షణ

నీలగిరి జిల్లాలోగూడ విమానదాడి రక్షణ యేర్పాటులు చేయుటకు మదరాసు ప్రభుత్వమును నిశ్చయించిరి. పెర్సనాలిటీను ఐ. ఎస్. గారు యీ సందర్భమున మదరాసులో ఎ. ఆర్. పి. పనులను నేర్చుకొనుచున్నారు.

శ్రేష్ఠ ఆమ్లా పోమేడ్
వనమూలికలతో తయారయినది
ఒకసారి పరీక్షించుడు

ఆంధ్రపత్రిక

శ్రీ రత్నవిలాస రసాయనం
బలము, యౌవనము, తేజస్సు నిచ్చును
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

కేంద్రశాసనసభ

మదరాసు పోర్టుట్రస్టు బిల్లు ఆమోదింపబడెను

అన్ని సవరణలు నిరాకరింపబడుట

అదనపు లాభాలపన్ను చట్టం సవరణబిల్లు చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 11:—

కేంద్రశాసనసభా సమావేశం ఈ ఉదయం సాగింపబడెను. ఈ సమావేశమున మొదటిపర్యాయముగా నేడు త్రొత్త వైస్రాయి కౌన్సిలు సభ్యులు మదరాసు పోర్టుట్రస్టు సవరణబిల్లుకు కాంగ్రెసు జాతీయవాది శ్రీ జమ్నాదాసు మెహతాగారు చెప్పిన సవరణకు ఓటుతీసుకొనగా వ్యతిరేకంగా ఓటు వేసిరి. శ్రీ యం. యస్. ఆనే, సర్ హోమియోడి, సర్ నుల్తాను అహ్మద్‌గార్లు వ్యతిరేకులవైపు ఓటుయిచ్చిరి. శ్రీ యస్. ఆర్. సర్కారుగారు హాజరుకాలేదు.

మదరాసు పోర్టుట్రస్టుబిల్లు

మదరాసు పోర్టుట్రస్టులో మదరాసు ప్రేస్సు అసోసియేషనుకుండే ప్రాతినిధ్యం తొలగజేసి ఆస్థానము మదరాసుబట్టల వ్యాపారస్థుల సంఘానికి యివ్వాలని శ్రీ మెహతాగారి సవరణ కోరినది. భారతీయులవలె సమానహోదా కలిగియుండెడు తమకు ఆక్షేపణలేదని చెప్పకొనే యూరోపియనుల-పద్ధాన్ని యీ సవరణ పరీక్షించుచున్నదని శ్రీ మెహతాగారు చెప్పిరి. పోర్టుట్రస్టులో ప్రాతినిధ్యం కలిగియుండేందుకు మదరాసు ప్రేస్సుఅసోసియేషనుకు నిజమైన హక్కు లేదనిరి.

మదరాసునగరమున 8 మంది వర్తకులు ఒకసంఘముగా నేర్పడి, వారు యూరోపియను లగుటవల్ల వారికి ప్రాతినిధ్య మొసగబడెను. అయితే దీర్ఘకాలమునుండి మదరాసు పోర్టుట్రస్టులో స్థానముండిన మదరాసుబట్టల వర్తకులసంఘానికి ప్రాతినిధ్యము లేకచేయబడెను.

మదరాసుప్రేస్సు అసోసియేషనుతరపున అధ్యక్షుడు భారతీయుడు మదరాసు పోర్టుట్రస్టుకు ఎన్నుకోబడిన ప్రస్తావనగూర్చి శ్రీ మెహతాగారు అభిప్రాయం తెలుపుతూ యూరోపియనులనే ఎన్నుకోబడే భారతీయుడు నల్లముఖంకలిగిన యూరోపియనుడే యగుననియు అతడెన్నుటకి భారతీయుడు కాజాలడనియు తెలిపిరి. అతడు తన్నెన్నుకొన్న యూరోపియనుల ఆజ్ఞప్రకారమే నడుచుకొనునని రి.

సర్దారు శాంతసింగుగారు సవరణను బలపరుస్తూ యుద్ధంవల్ల గడ్డలవ్యాపారం క్షీణించిన కారణమున మదరాసు బట్టలవర్తకులకు ప్రాతినిధ్యమిపుడు ఉండదు అనవసరమనే నాదనను ఖండించిరి. బట్టల వ్యాపారస్థులసంఘానికి ప్రాతినిధ్యం లేకజేయడం యుద్ధకాలమునకుమాత్రమేనా లేక యుద్ధం ముగిసినతోడనే మా సంఘానికి ప్రాతినిధ్య మివ్వబడునా యని వారు ప్రశ్నించిరి. గడ్డలవ్యాపారం క్షీణించినమాదిరి మదరాసు ప్రేస్సు సంఘసభ్యులు నిర్వహించి మోటారుసామానులవ్యాపారం క్షీణించియుండలేదా యనికూడా వారడిగిరి.

"జాతిభేదంలేదా"

సర్ ఫ్రెడరిక్ జేక్సుగారు సవరణను ప్రతిఘటిస్తూ మదరాసు ప్రేస్సు అసోసియేషనుకు సభ్యులు చేర్చుకొనే విషయంలో జాతిభేదం పాటింపబడుటలేదనియు, యిపుడు సంఘసభ్యులుగానుండే 45 మందిలో 10 మంది భారతీయులై యున్నారనియు పోర్టుట్రస్టుకు భారతీయుని ఎన్నుకోడానికి యేవిధమైన ప్రతిబంధకము లేదని చెప్పిరి. యూరోపియను సంఘానికి ప్రతినిధి అయ్యే భారతీయుడు పేరునకు భారతీయుడై యుండుటకాని శ్రీ మెహతాగారు సూచించుట శోచనీయము. అలాగ ఆభిప్రాయపడుచుండే యెడల జాయింటు నియోజకవర్గాలు ఉండాలని శ్రీ మెహతాగారే తెలిపిన కోర్కెకు యేమి విలువ యుండును. పోర్టుట్రస్టు నుండా జరిగే వ్యాపారానికి సంబంధించు సంస్థలకు ప్రాతినిధ్యం యుండాలనే సూత్రమే ముఖ్యంగా పాటింపబడుచున్నదనియు, మదరాసులో యూరోపియను వాణిజ్య సంఘం దక్షిణ ఇండియా వాణిజ్యసంఘం అత్యంత సామరస్యం కలిగియుంటున్నదనియు సర్ జేక్సుగారు తెలిపిరి.

సర్ అబ్దుల్ క్యూంగారు కూడా సవరణను ప్రతిఘటించిరి. సవరణమీద ఓటు తీసుకొనగా 43-9 ఓట్లతో నిరాకరింపబడెను.

అంతకుముందే శ్రీ జమ్నాదాసు మెహతాగారు దెచ్చిన మరికొన్ని సవరణలు కూడా ఓట్లు లెక్కింపబడకయే నిరాకరింపబడెను.

సెలెక్టుకమిటీలో ఆమోదింపబడ్డరీతిని బిల్లు యేలాటి సవరణలేకుండా ఆమోదింపబడెను.

అదనపు లాభాలపన్ను చట్టసవరణ

సెలెక్టు కమిటీచే నివేదింపబడ్డరీతిని అదనపులాభాల పన్ను చట్టమును సవరించే సర్ జే. రైస్మాన్‌గారి బిల్లును తర్వాత అసెంబ్లీ ఆలోచనకు తీసుకొనెను.

బిల్లు క్లాజులగూర్చి చర్చసాగినపుడు శ్రీ జోగియా గారు యీక్రింది సవరణను ప్రతిపాదించిరి. ఒక వర్తకానికి పెట్టుబడిధనము బ్యాంకులనుండి అప్పుగా తీసుకొన్నవేళాక యితరవిధాల సమకూర్చబడిన సొమ్ముకూడ పెట్టుబడిగానే భావించాలనియు యీ సవరణ 1941 సం॥ మార్చి మాసానంతరంగాక చట్టం అమలులోవచ్చిన తేదీనుండి వర్తింపజేయాలనియు, కోరిరి.

హుసేన్ భాయిలాల్జీ, సర్ కోవాజీ జహాంగీరు సర్ నారాయణచందావర్కరు ప్రభృతులు సవరణను బలపరిరి.

చాప్మాన్, మార్టినుర్‌గారు సవరణను ప్రతిఘటించిరి.

ఆర్థికసహాయపు ఆక్షేపణ

సర్ రైస్మాన్‌గారు సవరణకు వ్యతిరేకంగా మాట్లాడుతూ యిట్లనిరి. ఋణముగా బడసిన పలువిధాల పెట్టుబడులను వర్తకాలపెట్టుబడులుగా భావించాలనే సవరణను గడచిన కాలమునకు కూడా వర్తింపజేయాలనే కోరిక సరియైనదని నాకు దోచలేదు. ఇట్లు ప్రభుత్వంవారు అంగీకరించే ప్రతిసవరణను గడచిన కాలమునకు కూడా వర్తింపజేయాలని కోరడం సమంజసంకాదు.

ఓట్లు తీసుకోకనే సవరణ నిరాకరింపబడెను.

అదనపులాభాల పన్నును తప్పించుకొనేందుకై కొన్నిచోటాలు జరిగినవని అపెలెటు ట్రిబ్యునలు యిచ్చే తీర్పులకుండ హైకోర్టుకు అపీలుచేసే హక్కు యుండాలని సర్ జహాంగీరుగారు కోరిరి.

ఈ సవరణ 34-16 ఓట్లతో నిరాకరింపబడెను. బిల్లుయొక్క మిగతచర్చ రేపటికి వాయిదా వేయబడెను.

అసెంబ్లీలో ప్రశ్నలు

హజ్ యాత్రికులు రవాణాచేయటానికి సింధియా కంపెనీతో కంట్రాక్టుమీద ఒప్పందమైన సంగతిగూర్చి నొక ప్రశ్నకు ప్రత్యుత్తరముగా సర్ ఏ. రామస్వామి మొదల్యారుగారు యిట్లు తెలిపిరి. యాత్రికులు రవాణాకై సింధియాకంపెనీ రెండుస్టీమర్లను తమవశమొనర్చాలని కోరెను. దేశరక్షణ అవసరములను ఆలోచించి వీలైతే స్టీమర్లు యివ్వడానికి యత్నించుననియు, నిర్ధారణయైన వాగ్దానం చేయటానికి సాధ్యపడదనియు తెలుపబడెను తరువాత ఒక స్టీమరును యివ్వ వీలున్నట్లు కంపెనీకి తెలుపబడెను. ఒక నిర్ణీతతేదీలోగా మరొక స్టీమరుకూడా యివ్వగల ఈ వాగ్దానమును కంపెనీ కోరెను. అట్టి వాగ్దానం యివ్వటానికి సాధ్యంకాదనియు, వేరే ఏర్పాట్లు చేసుకోబడునని ప్రభుత్వం కంపెనీకి తెలిపెను. సాధ్యాసాధ్యమునుబట్టి స్టీమరు సప్లయికి ఒప్పుకొనునట్లు కంపెనీ తరువాత ప్రభుత్వమునకు వ్రాసెను. అప్పటికే ప్రభుత్వం వేరే ఏర్పాట్లు చేసినందువల్ల తమ నిర్ణయం మార్చుకోడానికి వీలేద్య ప్రభుత్వం తెలిపెను. (అ. ప్రె.)

స్టేటుకౌన్సిలు

అం॥ జా॥ కార్మికసభలో భారత ప్రాతినిధ్యవిమర్శ

రెల్వేల కొనుగోలు తీర్మానం

న్యూఢిల్లీ, నవంబరు 11:—

బెంగాల్ అండ్ నార్తు వెస్టరన్ రైల్వే, రొహిల్‌కండ్ అండ్ జమోన్ రైల్వేల కాంట్రాక్టు 1941 సం॥ డిసెంబరు 31 తేదీతో నంతమునపుడు ఈ రెండురైల్వేలను ప్రభుత్వమువారుకొని స్వయముగా నిర్వహింపవలెనని స్టేట్ కౌన్సిలులో నేడు పండిత హృదయనాథ కుంజ్రూగారు ప్రతిపాదించిన తీర్మానము ఆమోదింపబడెను. తీర్మానమును ప్రతిపాదించుచు కుంజ్రూగారిట్లు చెప్పిరి:-

ఇప్పుడు లండనులో కావలసినంత బంగారుకలదు. దానితో ఈరెండు రైళ్లుమాత్రమే గాక కంపెనీ పరిపాలనక్రింద నున్న యితరరైళ్ళన్నిటినికూడ ప్రభుత్వమువారు కొనవలసి యున్నది రోహిల్‌కండ్ జమోను రైల్వేలో సగభాగము, బెంగాల్ నార్తువెస్టు రైల్వేలో ఐదింట రెండుభాగములు యిదివరకే ప్రభుత్వమువారిక్రింద నుండెను. క్రమక్రమముగా రైల్వేల నన్నిటిని కొని తామే నిర్వహింతుమని చాలరోజులనుండియు ప్రభుత్వమువారు చెప్పుచుండిరి. బెంగాల్ అండ్ నార్తు వెస్టు రైల్వే విషయమై భారత శాసనసభలో 1931 సం॥న ఒక తీర్మానము గావింపబడియుండెను. 1937 సం॥లో మరియొకసారి చర్చ జరిగియుండెను. తమవద్ద ద్రవ్యము లేకపోవుటచేత, తాము సదరు రైల్వేను కొనదలపలేదని రెండు సమయములలోను ప్రభుత్వమువారు చెప్పియుండిరి. ఆలస్యముగా కొన్నచో తక్కువధరకు రైల్వేలు తమకు లభించునని రెండు సమయములలోను ప్రభుత్వమువారు చెప్పిరి. ఇప్పుడు రైల్వేను కొన్నట్టయితే యెంత ద్రవ్యము ఆదాయమగును? ఇప్పుడు ఆర్థికస్థితి అనుకూలముగా నుండుటచేత ప్రభుత్వమువారు రైల్వేలను కొనవలెను. ఇప్పుడు కొననిచో 40 ఏండ్లవరకు కొన వీలుండదు.

శ్రీనారాయణ మెహతాసమర్థనము

శ్రీనారాయణ మెహతాగారు తీర్మానము సమర్థించుచు, సం॥రా॥ శాసనసభ, బీహారు, ఒరిస్సాశాసనసభ రైల్వేలుకొనవలెనని తీర్మానించియుండెనని చెప్పెను.

లాకపోకల శాఖ కార్యదర్శి ప్రత్యుత్తరము

రాకపోకలశాఖాకార్యదర్శి యస్. యన్. రాయ్‌గారు చర్చకు ప్రత్యుత్తరమొసంగుచు యిట్లు చెప్పిరి:—

ఈ సమస్య నంతటిని ప్రభుత్వమువారు జాగ్రత్తగా విచారించుచున్నారు. ప్రతిపాదకుడు తెలిపిన విషయములన్నియు ప్రభుత్వమువారికి తెలిసియే యున్నవి. బెంగాల్ నార్తువెస్టరన్ రైల్వేను కొనదలచునో ప్రభుత్వమువారు 15 కోట్లు చెల్లింపవలసియుండురు. ఆర్. కె. రైల్వేకుయింకా యూడు కోట్లు చెల్లింపబడవలసి యుండును. తీర్మానమును వోటుపెట్టునో ప్రభుత్వమువారు తటస్థముగా నుందురు.

పి. ఎన్. సప్రూగారు

1927 సం॥రమునకంటె యిప్పుడు కొనగోలు ధర పెరిగినది. 40 సం॥ల యనంతరము స్థితియెటుండునో తెలియదు. కంపెనీ వారి పరిపాలన ప్రజలకు చాల అసంతృప్తి కలిగించెను. ప్రభుత్వమువారు రైల్వేలను పుచ్చుకొనునో ప్రజలకు చాల సౌకర్యముగా నుండును, అని చెప్పుచు శ్రీ. పి. ఎన్. సప్రూగారు తీర్మానమును బలపరిచిరి.

సర్ డేవిడ్ దేవదాసు

ఇప్పుడు వైకము తక్కువ వడ్డీకి దొరుకుచున్నది. కనుక ద్రవ్యములేదని ప్రభుత్వమువారు చెప్పవీలులేదు. యుద్ధ సమయమున రయిల్వేలకు చాల లాభము వచ్చుచున్నది. ఇప్పుడే రైల్వేలను కొనునో ప్రజలకు చాల లాభము కలుగునని చెప్పుచు సర్ డేవిడ్ దేవదాసుగారు తీర్మానమును బలపరిచిరి.

శాంతిదాసు అస్కురన్‌గారు గూడ తీర్మానమును సమర్థించుచు, రైల్వేలకు లాభము హెచ్చెననియు, వెంటనేకొన్నచో ఈలాభములు ప్రభుత్వమునకు వచ్చుననియు చెప్పెను.

పండిత కుంజ్రూగారు

1982 సం॥లో కొన్నచో ద్రవ్యమేమియు చెల్లింపకుండనే రైల్వేలు వచ్చునని ఎస్. ఎస్. రాయిగారు చెప్పినదానికి బదులుచెప్పుచు, సంవత్సరమునకు బి. ఎన్. రైల్వే ఒక్కదానికిమాత్రము కోటి రూపాయిలు లాభము వచ్చుచుండెననియు, 40 సంవత్సరములకు లెక్కజూచినచో యెంతవచ్చునో ఆలోచింపుడనియు పండితకుంజ్రూగారు ప్రత్యుత్తరమొసంగుచు చెప్పిరి.

ప్రభుత్వమువారు ఆలోచించుచున్న ఆర్థికసమస్యలేవి.? ఈరైళ్లను వెంటనే కొనవలసియున్నది. ఆలస్యము పనికిరాదు. కంపెనీ పరిపాలన ప్రజలకు చాల అసంతృప్తి కలిగించుచున్నది అని పండిత కుంజ్రూగారు చెప్పిరి.

తీర్మానము సభివారిచే నామోదింపబడెను.

శిల్పశాస్త్రజ్ఞుల రిజస్ట్రేషను

శిల్పశాస్త్రమునందు తగినయోగ్యతలు కలవారిని రిజిస్టరుచేసి, శిల్పకారవృత్తికి తగిన కట్టుగిట్టము లేర్పరుచుటకై ఒక కమిటీ నేర్పరుపవలెనని ఎమ్. ఎన్. డలాల్‌గారొక తీర్మానమును ప్రతిపాదించిరి.

ఈకమిటీలో అధికారులు, అనధికారులు, శిల్పకారవృత్తియే జీవనముగా పెట్టుకొన్నవారు, భవననిర్మాణజ్ఞులు, పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ప్రతినిధులుండవలెనని ఆయన కోరెను. ఆడిటర్లు, న్యాయవాదులు, వైద్యుల రిజస్ట్రేషనుకు కలయే రాపాటు శిల్పకారులకుగూడ నుండవలెనని తీర్మానము కోరెను.

తీర్మానమును సర్దార్ బహద్దూర్ సజ్దర్ సోభాసింగుగారు సమర్థించిరి.

ప్రభుత్వప్రత్యుత్తరము

ప్రతిపాదనము తమకు సమ్మతమేగాని యుద్ధసమయమున అనేక యితరవిషయములు విచారింపవలసియుండుటచే ప్రస్తుతము ఈవిషయము ఆలోచింపవీలులేదనియు సాధ్యమైనంత త్వరలో ఈవిషయమును ప్రభుత్వమువారు చేపట్టెదరనియు కార్మిక శాఖ సభ్యుడు సర్ ఫిరోజ్ ఖాన్ నూనుగారు చెప్పిరి.

ఈ వాగ్దానమును పురస్కరించుకొని ప్రతిపాదకుడు తనతీర్మానము నుపసంహరించుకొనెను.

అంతర్జాతీయ కార్మికసభలు కార్మిక ప్రాతినిధ్యము

ఇటీవల అమెరికా సం॥రా॥లలో జరిగిన అంతర్జాతీయకార్మికసభకు భారతదేశమునందలి యజమానులుగాని, కార్మికులుగాని తమ ప్రతినిధులను పంపవీలులేకపోయెను. ప్రభుత్వ ప్రతినిధులందరు అధికారులుగానే యుండిరి. ఇందుకు అసమ్మతి తెలుపుటకుగాను స్టేటుకౌన్సిలుసభలో పి. ఎన్. సప్రూగారొక తీర్మానము ప్రతిపాదించిరి. ఇకముందు తప్పకుండ సభకు కార్మికుల ప్రతినిధులును, యజమానుల ప్రతినిధులును పంపబడవలెనని తీర్మానము కోరెను.

సప్రూ ప్రసంగము

తీర్మానమును ప్రతిపాదించుచు పి. ఎన్. సప్రూగారిట్లు చెప్పిరి:—

25 ఏండ్లనుండియు అంతర్జాతీయ కార్మికసభకు కార్మికులు ప్రతినిధులు పంపుచుండిరి. కాని ఈసంవత్సరము యిందుకు అవకాశ మొసంగబడలేదు. అన్నిటికంటె బలీయమగు కార్మికసంస్థయొక్క ప్రతినిధి నొకనిని అంతర్జాతీయ కార్మికసభకు పంపుటకు 1918 సం॥ రపు సంధి 389 ఆర్టికలు ద్వారా ప్రభుత్వమువారు ఒప్పుకొనియుండిరి. తమ ప్రతినిధినెన్నుకొనవలసినదని ఈ సంవత్సరమునూడ అ. భా. ట్రేడ్ యూనియను కాంగ్రెసువారు కోరబడిరి. కాని సదరు ట్రేడ్‌యూనియను కాంగ్రెస్ వారు ఎన్నుకొనినప్రతినిధి ప్రభుత్వమువారికి సమ్మతము కాకపోవుట చేత అధికారులను మాత్రమే అమెరికా పంప ప్రభుత్వమువారు నిశ్చయించిరి. "దేశమునందలి కార్మికసంస్థలలో విభేదములుండుటచే, కార్మికుల నిజమైన ప్రతినిధి యెవరో మాకు తెలియలేదు. అందుకోసము మేము కార్మికప్రతినిధిని పంపలేదు" అని ప్రభుత్వమువారనుచుండిరి. కాని యిప్పుడు కార్మికసంస్థలలో చీలికయే లేదు. ఇదివరకుండిన నుండవచ్చును ఆ విభేదములు 1939 సంవత్సరంలో తొలగించుకొనబడెను. ఒకవేళ నిజముగా చీలికయే యుండినను, అన్నిటికంటె బలీయమగు కార్మికసంస్థనుండి ప్రతినిధిని పంపుటకు ప్రభుత్వమువారుగుర్తించియుండిన వాగ్దానమును చెల్లింపవలసి యుండెను. అట్టి సంస్థ అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసే. మరేసంస్థయు కాదు.

అంతర్జాతీయసభా ప్రాముఖ్యము

అమెరికాసభ చాల ముఖ్యమైనది. ఆ సభలో ప్రెసిడెంటు రూజువెల్టు ఉపన్యసించెను. అట్లాంటిక్ ఛార్టరునందలి ఆర్థిక మరమతులు సభలో నాలోచింపబడెను. డెప్యుటీ ప్రధాని ఆట్లీగారు బ్రిటనుపక్షమున ప్రతినిధిగా వెళ్లియుండుటచేత సభయొక్క ప్రాముఖ్యము హింపవచ్చును. ఇంతముఖ్యసభలో భారతకార్మికులకు ప్రాతినిధ్యము లేకుండపోవుట అత్యంతము శోచనీయము. కార్మికుల ప్రతినిధి ప్రభుత్వమువారికి వ్యతిరేకముగా అమెరికాలో ప్రచారము చేయునని ప్రభుత్వమువారు భయపడి ఈవిధముగా చేసిరి. ఈ భయమునకు ఆధారమేమియులేదు. నేను నాజీనికాను, ఫాసిస్టుగాను. ప్రపంచమునందలి సామ్రాజ్యతత్వములలోని కెల్ల అధ్వాన్నమైన సామ్రాజ్యతత్వమును ధైర్యముతో ప్రతిఘటించువారిని నేను మెచ్చుకొందును. బ్రిటను నిజముగా ప్రజాప్రతినిధి ప్రభుత్వమునకు, అన్ని దేశముల స్వాతంత్ర్యమునకు పోరాడుచున్న యెడల భారతదేశవిషయమునగూడ ప్రజాప్రతినిధి ప్రభుత్వ సూత్రములను వర్తింపజేయవలెనుగాని అంతర్జాతీయసభలో భారతదేశమునకు ప్రాతినిధ్యము లేకుండ చేయరాదు. మీరు ప్రజాప్రతినిధి ప్రభుత్వపద్ధతికై పోరాడుచున్నచో మీప్రచారముగూడ ప్రజాప్రతినిధి ప్రభుత్వ పద్ధతులమీదనే యుండవలెను. ఇతర దేశములలో భారతప్రచారమును నాజీపద్ధతులననుసరించి మీరు అణచివేయగూడదు.

ఇకముందైనను ఈసభకు యజమానుల యొక్కయు, కార్మికులయొక్కయు ప్రతినిధిని పంపునట్లు మీరు వాగ్దానము చేయవలెను.

కలికర్, సర్ ఏ. పి. పాత్రోగారలు తీర్మానమును సమర్థించుచు, ప్రభుత్వమువారు చేసినపనిని ఖండించిరి. ఈ యుద్ధసమయమున కార్మికుల సానుభూతి బ్రిటెను అవసరమైయుండ ప్రభుత్వమువారు కార్మికుల మనస్సుకు కష్టము కలిగించుపనులు చేయుట తప్పని కలికరుగారు చెప్పిరి. విభేదము లన్ని దేశములలో నుండును. అందువలన ప్రతినిధులనుపంపుట మానరాదని పాత్రోగారనిరి.

సర్ ఫిరోజ్ ప్రత్యుత్తరము

చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ ఫిరోజ్ ఖానునూనుగారిట్లు చెప్పిరి:—

తీర్మానముయొక్క రెండవభాగము నాకు పూర్తిగా యిష్టమే. ఇకముందు అంతర్జాతీయ సభకు ప్రభుత్వమువారు కార్మిక ప్రతినిధులను తప్పక పంపెదరు. కాని తీర్మానము నందలి మొదటిభాగము నాకు సమ్మతము కాదు. అ. భా. ట్రేడ్‌యూనియను కాంగ్రెసువారిని ప్రతినిధి నెన్నుకొనవలసినదని మేము కోరినమాట వాస్తవమే. కాని కార్మికులలో చీలికయేర్పడెను. ఒకపార్టీకి మిస్రాగారు, మరియొక పార్టీకి జమ్నాదాసు మెహతాగారు నాయకులైయుండిరి. ట్రేడ్ యూనియను కాంగ్రెసువారెన్నుకొన్న ప్రతినిధికి ఎదిరిపార్టి యెంతమాత్రము యిష్టపడకపోయెను. కార్మికుల నిజమైన ప్రతినిధి యెవరో తెలియకపోవుటచేత అసలెవ్వరిని పంపకుండుటకు ప్రభుత్వమువారు నిశ్చయించిరి. కాలప్పను పంపుచో అతడు అమెరికాలో బ్రిటెనుకు ప్రతికూలముగా ప్రచారము చేయునన భయము ప్రభుత్వమువారికి లేదు. ఇదివరకే బ్రిటెనుకు ప్రతికూలమగు ప్రచారము ఎక్కువగా నుండెను. కాలప్పగారి ప్రచారమునకు ప్రభుత్వమువారు భయపడవలసిన అవసరము లేదు. యుద్ధము ప్రారంభిమునుండుకూర్యాను కమ్యూనిస్టును నింబ్కరుగారు జనీవా అంతర్జాతీయసభకు పంపబడిరి. రష్యావెళ్లుటకు గూడ నేను అనుమతించితిని. సప్రూగారన్నట్లు కార్మికనాయకులకు నాజీతత్వము, ఫాసిజముపై నిజముగా అభిమానములేనిచో నింబ్కరువంటివారు జెయిళ్ళలోగాక, వెలుపల ప్రభుత్వమువారి పక్షమున నుండవలసినది. నింబ్కరుగారు త్వరలో వెళ్లవలసియుండివచ్చి మనతోకలసి పనిచేయుగాక!

సప్రూగారు తీర్మానము నందలి మొదటి భాగమును ఉపసంహరించుకొనుచో రెండవ భాగమును నేను అంగీకరింతును.

సప్రూగారు తీర్మానము నందలి మొదటి భాగమును ఉపసంహరించుకొనగా రెండవ భాగము సభవారిచే నామోదింపబడెను.

సభ గురువారము వరకు ఆపుచేయబడెను.

వ్యవసాయఋణముల తగ్గింపు

మదరాసు, నవంబరు 11:—

మదరాసు వ్యవసాయదారుల పరాయి చట్టం (ఋణములు తగ్గించునది) ప్రకారం 1941 సెప్టెంబరుతో అంతమయ్యే మూడు నెలలోను, మొత్తం 43 నెలలోను రయితుల ఋణములు ఎంతవరకు తగ్గింపబడినవి ప్రకటించబడెను.

నాల్గు నెలలలో:—రూ 31,89,188-6-0 ఋణ మొత్తములగూర్చి దరఖాస్తులు రాగా ఆ మొత్తము రూ 17,80,177-4 2 వరకు తగ్గించబడెను. అంటే రూ 14,09,01-1-10 ఋణం తొలగింపబడినది. ఇది నూటికి 44-18 చొప్పున తగ్గించబడినట్లు లెక్కకు వచ్చును. కేసులు 6224. పరిష్కరింపబడినవి 4499 కేసులు మిగిలియున్నవి.

సెప్టెంబరుతో గడచిన 43 నెలలలో (అంటే చట్టం అమలునకు వచ్చిన పుట్టినండి, అక్టోబరు 1 వరకు వచ్చిన దరఖాస్తులోని ఋణం విలువ రూ 6, 52, 34 929-10-4 అది రూ 3, 46, 00, 959-12-1 వరకు తగ్గించబడింది. అనగా రూ 3 06,33 969-14-1 తగ్గించబడెను. నూటికి 46. 96 చొ॥న 16 8111 కేసులు పరిష్కరించబడినవి. 4499 మిగిలియున్నవి. కోర్టులకు రాకుండా పార్టీలు వారంతవారే పరిష్కరించుకొన్నవి యిందులో చేర్చబడలేదు.

Ladies
స్త్రీలు
మీరు రూపములను బట్టే నిర్ణయించుకొనెదరా? గడియారమును తీసికొనునప్పుడు పదిమందిలో తొమ్మిదిమంది స్త్రీలు అట్లే చేయుదురు. మీ త్రొత్త చేతిగడియారము. ఫేవర్-లూబా మాడెల్ అని మేము చెప్పగలుగుచున్నామంటే, మే మొసగు అనేక నాణ్యమైన రకముల గడియారములే దానికి కారణము. మీరు స్వయముగ వచ్చి "జెనిత్" "శాండో" "జాన్ బారెల్" రకములగడియారములను చూడుడు.
FAVRE-LEUBA
AND COMPANY LTD
హారర్‌బీ రోడ్, బొంబాయి.
నార్టన్ బిల్డింగ్సు, డల్‌హౌసీ స్క్వేర్, కలకత్తా.
123, సూల్‌పగోడా రోడ్, రంగూన్.

కొక్కొరోకో
కొక్కొరోకో
REGD
KOLA
TRADE MARK
నాడు - నేడు
అనాదిని
కొండల కరిగి
కోనలు తిరిగి
ఆమూలిక
కనుగొనబడెను.
నేడు
అవని అంతా
అలముకొన్నది
అదియే 'కోలా.'
మానవలోకానికి
ఇదే మేలుకొలుపు
మానవదేహానికి
ఇదే తొలి తలపు.
తొలిసే బుట్టెన్
ఇలఫేల్పై
విలసిల్లెడు "కోషి" మార్కై
'కోలా యూక్లిప్టస్'
కోలా యూక్లిప్టస్ వాడుకతో
ఎటువంటి బాధలూ
తప్పక పోవును.
ఏవ్యాధి కైననూ
వైకి పూయుట
లోనికి సేవించుట.
అంతే!
సుగుణం.
●నకిలీలకుపోయిన నష్టము తథ్యం●
కోలా యూక్లిప్టస్ ఆయిల్
అసలైన - సిసలైన అనాదైన అద్భుత ఔషధం
తరతరాలుగా భూలోకాన్ని ఉద్ధరిస్తున్న అమూల్యరత్నం.
హక్కుదారులు:—
తటవర్తి నారాయణమూర్తి & సన్సు, ఏమనరం. (ప॥గో॥)

నెలకు రూ 700/- లు సంపాదించుకొనుడు
మీరు నెలకు రూ 700 లు సంపాదించవలెనినచో అమెరికన్ న్యూగోల్డు ఏజన్సీని సంపాదించుడు. ఈ బంగారం గీటురాతిపై బంగారంవలెనుండి, పట్టీలుగాను, తీగలుగాను పొగగొట్టవచ్చును. ఈ బంగారంతో చేయబడిన అన్నిరకముల ఆభరణములు మూడ్డ రోరకము. ఏజన్సీకి వెంటనే వ్రాయుడు. ఆభరణముల పూర్తి శ్యాంపులును, 6 తులములు అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫాన్సీగాజులు, ఒకజత గుండీలు, రెండు బొంబాయిఫ్యాషన్ ఉంగరములు, ఒకజత చెవిపోగులు, కాంపిల్సుగా పంపబడును.
పల్కుంగిడి, ఉత్సాహముగల యేజంట్లకు అన్నివిధముల సౌకర్యము చూపబడును.
ఏజన్సీవరులకు వెంటనే వ్రాయుడు. (2-146)
MANAGER,
AMERICAN CORPORATION (M. S.) (A.Pt.M.) Amritsar.

ది నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్, బెజవాడ.
స్టాల్సు హోల్డర్ల సౌకర్యముకొరకు తేదీ మార్చబడినది.
1941 నవంబరు 24 తేదీనుండి ప్రారంభము
1942 జనవరి 2-వ తేదీతో ముగింపు
స్టాల్సు వెంటనే రిజర్వు చేసికొనుడు.
S. NOURUDDEEN,
Organiser.
బెజవాడ.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras.